గోవింద రామాయణము

ధార్మికరాముడు

రచన

కళాప్రపూర్ణ

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు

వెల రు 10_00

గోవింద రామాయణము – అభిప్రాయములు.

శతావధాని - శ్రీ వేలూరి శివరామ శాస్త్రి

ఈ గోవింద రామాయణం చదివిన తరువాత వేరు వేరు రామాయణాలు చదువనక్కరలేదు. అలాగే వేరు వేరు వ్యాఖ్యలు పరికించే పనిలేదు.

శ్రీ బూర్గుల రామకృష్ణ రావు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులవారు భారత స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రశ్రేణికి చెందినవారు. త్యాగమయ జీవితమును గడిపిన మానధనులు. అనాసక్తియోగము నవలంబించిన కర్మయోగులు.

కవి సమ్రాట్ - శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఆచార్యులవారి శైలి ప్రసన్నమై మధురమై సర్వజన సుబోధకముగా నున్నది

కళాప్రపూర్ణ శ్రీ నిడుదవోలు వేంకటరావు

"అందరూ ఒక యెత్తు! అగస్త్యు డొక్కడు ఒకయెత్తు"–అన్నట్లుగా తెలుగు భాషలో నింతవరకు వెలువడిన రామాయణము లొక యెత్తు - గోవింద రామాయణమొక యెత్తు-అని ఘంటాపథముగా చెప్పవచ్చును.

శ్రీ అయ్యదేవర కాశేశ్వర రావు

శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యుల వారు సుప్రసిద్ధ ఆంధ్రనాయకులు. అనన్య ప్రతిభాశాలి. అఖండ త్యాగధనుడు. ప్రాణము కోల్పోవుట కైనను సిద్ధపడి స్వాతంత్ర్యపోరాటములో పెక్కుసార్లు కారాగృహమునకు చని వచ్చినవారు. ఇప్పుడు గోవింద రామాయణము వ్రాసి ఆంధ్రభాషకు అఖండ సేవ చేసినారు.

మాడపాటి హనుమంత రావు

పద్యములు సులభశైలిలో రసపరిప్లుతములు

శ్రీ కాటూరి వేంకటేశ్వర రావు

సరళ సుందరమైన వాల్మీకి రచనమందలి సౌలభ్యాన్ని పుణికి పుచ్చుకున్నది గోవింద రామాయణం.

గోవింద రామాయణము- ధార్మిక రాముడు

Govinda Ramayanamu – Dharmika Ramudu

(కిష్కింధ కాండము)

(kishkindha Kandamu).

A translation of Valmiki Ramayana, an epic story.

రచయిత -కళాప్రపూర్ణ ఆత్మకూరి గోవిందాచార్య

Written by Atmakuri Govindacharya.

ప్రథమ ముద్రణ : 1973 (1000 ప్రతులు)

పర్య వేక్షణ (for Digital Copy) : నండూరి గోవింద రాజు .

వెబ్ సైటు : nanduri.co.in

ప్రతులకు : 1. నండూరి గోవింద రాజు,

ప్లాట్ నం .:423,

రాజరాజేశ్వరి నగరు,

కొండాపూర్, హైదరాబాద్ -500084.

Cell -9440495887 & 9866115177.

విషయసూచిక

		పేజి
ఇష్టదేవతా ప్రార్థనము	...	1
కృత్యాది మంగళము	...	2

కాష్కిణ్యాశ్వాసము

రాఘవ పరితాపము	...	3
లక్ష్మణుడు ధైర్యము చెప్పుట	...	9
సుగ్రీవుఁడు రామలక్ష్మణులను జూచి భయమొందుట	...	10
ఆంజనేయుని పంపుట	...	12
హనుమ రామలక్ష్మణులఁ గలియుట	...	13
హనుమంతుఁడు తన కథఁ దెల్పుట	...	15
రాముఁడు – హనుమ – గుణగణములు వివరించుట	...	16
లక్ష్మణుఁడు – ఆంజనేయుఁడు	...	17
లక్ష్మణుఁడు – వనవాసకథఁ దెల్పుట	...	18
హనుమంతుఁడు – సుగ్రీవుగాథఁ దెల్పుట	...	20
ఆశ్వాసాంత పద్యములు	...	21

ప్రతిజ్ఞాశ్వాసము

రామ సుగ్రీవ సమావేశము	...	23
రామ సుగ్రీవుల మైత్రి	....	24
సుగ్రీవుఁడు వాలిని జంపఁగోరుట	...	25
సుగ్రీవుఁడు సీత నగలను జూపుట	...	27
సుగ్రీవుని ప్రతిజ్ఞ	...	28
రాముని ప్రతిజ్ఞ	...	29
సుగ్రీవుని సంతోషము	...	30
సుగ్రీవుఁడు వాలిబలంబుఁ జెప్పుట	...	36
రాముని బలనిరూపణము	...	40
సుగ్రీవుని సంతృప్తి	...	43
ఆశ్వాసాంత పద్యములు	...	44

సత్యపరాక్రమాశ్వాసము

		పేజీ
వాలి సుగ్రీవుల యుద్ధము	...	46
సుగ్రీవుఁడు మరల యుద్ధమున కేగుట	...	47
వాలి వధ	...	49
తార హితోపదేశము	...	49
వాలి నిరసించుట	...	51
వాలి విహతుఁడగుట	...	52
వాలి సంవాదము	....	53
వాలి రాముని నిందించుట	...	53
వాలికి రాముని ధర్మోపదేశము	...	56
వాలి పశ్చాత్తాపము	...	59
వాలి కోరిక	....	59
రాముని శాంతివాక్కు లు	...	60
తార రాక	...	61
తార విచారము	...	62
హనుమంతుని ఆశ్వాసనము	...	62
వాలి సుగ్రీవునకు హితోపదేశము	...	63
తార విలాపము	...	65
సుగ్రీవుని విలాపము	...	66
రాముని వాత్సల్యము	....	67
తార కోరిక	...	68
రాముని తత్వబోధ	...	69
వాలి దహనసంస్కారము	...	71
హనుమంతుఁడు రాముని కిష్కింధకు రాగోరుట	...	71
రాముఁడు సుగ్రీవు నాశీర్వదించుట	....	72
సుగ్రీవ పట్టాభిషేకము	...	73
ఆశ్వాసాంత పద్యములు	...	74

సఖ్యశ్వాసము

		పేజి
రామ సంతాపము - లక్ష్మణుని యూరడింపు	...	76
సౌమిత్రి హితవాక్యములు	....	78
వర్షకాలము - రాముని యశాంతి	...	78
సుగ్రీవుని విస్మృతి	...	81
ఆంజనేయుని హితము	...	82
లక్ష్మణుఁడు - కిష్కింధకు జనుట	...	83
లక్ష్మణుఁడు - కిష్కింధకుఁ దేరుట	...	88
హనుమంతుని హితోపదేశము	...	91
కిష్కింధ నాగరికత	....	93
తార లక్ష్మణుని కడ కేగుట	...	96
సుగ్రీవునకు లక్ష్మణుని హితోపదేశము	...	99
సుగ్రీవుని పశ్చాత్తాపము	...	102
లక్ష్మణు సహనము	...	103
వానరుల రాక	...	104
ఆశ్వాసాంత పద్యములు	...	106

అన్వేషణాశ్వాసము

సుగ్రీవుని వినయము	...	107
రాముని హితోపదేశము	...	107
సుగ్రీవుని హృదయార్పణము	...	108
అన్వేషణార్థము కపుల నాజ్ఞాపించుట	...	113
వినతుని దూర్పుదెస కంపుట	...	113
పడమరకు సుషేణుని పంపుట	...	114
ఉత్తరదిశకు శతబలిని పంపుట	...	115
దక్షిణదిశకు హనుమదాదుల బంపుట	...	116
హనుమంతునకు రాముఁడు ఉంగరము నిచ్చుట	...	120
హనుమ - రామతారకము	...	121
మూడు దిక్కులనుండి తిరిగివచ్చుట	....	122
ఆశ్వాసాంత పద్యములు	....	123

ప్రతాపాశ్వాసము

		పేజి
వింధ్యను వెదకుట	...	125
ఋషిబిలము చేరుట	...	126
స్వయంప్రభ కథ	...	128
హనుమ స్వకార్యము దెలుపుట	...	130
వానరులు – ప్రాయోపవేశము	...	131
అంగదుఁడు – ప్రాయోపవేశము	...	132
వారుని మాట	...	133
అంగదునకు – హనుమ వాక్యము	...	134
అంగదుఁడు – హనుమకు సమాధానముఁ జెప్పుట	...	136
సంపాతి – గృధ్రరాజు	...	137
సంపాతి – సీతను రావణుఁడు లంకకు దీసికొనిపోయెనని చెప్పుట		141
సంపాతికి పక్షములు వచ్చుట	...	143
నిశాకరమౌని నుడీ	....	144
వానరుల భీతి	...	147
అంగదుని మాట – వానరవీరుల ప్రతాపము	...	148
జాంబవంతుఁడు – ఆంజనేయులు	...	150
హనుమంతుని జన్మము	...	151
బ్రహ్మ వరప్రసాదము	...	154
ముని శాపము – విమోచనము	...	154
విద్యాభ్యాసము	...	155
హనుమ నిజబల మెఱుంగుట	...	155
హనుమంతుని ప్రతాపము	....	156
పెద్దల ఆశీస్సులు	...	158
హనుమంతుని ప్రయాణము	...	158
ఫల శ్రుతి	...	159
ఆశ్వాసాంత పద్యములు	...	159

సమాప్తము

తొలిపలుకు

ఆచార్య

డాక్టరు దివాకర్ల వేంకటావధానిగారు

ఎమ్.ఏ., పి.హెచ్.డి.

ఆంధ్రశాఖాధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

పూజ్యులైన శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులవారు భక్తి సంభరితమైన దివ్య విశేషముతో శ్రీమద్రామాయణము నుత్తరకాండముతో నారంభించి, బాలాయోధ్యారణ్య కాండములు రచించి, యిప్పుడు కిష్కింధా కాండమును గూడ పూర్తిగావించిరి. ఈ కిష్కింధా కాండమునకు వారు ధార్మికరాముఁడని పేరుపెట్టిరి. ధార్మికుఁడనఁగా కర్తవ్యాచరణ పరాయణుఁడు, పుణ్యాత్ముఁడు, ధానుష్కుఁడు అను నర్థములు కలవు. ఈ కాండమున వాలివధఘట్టమునందు శ్రీరాముని ధార్మికత్వము గోచరించుచున్నది. వాలి బలవంతుఁడై తమ్ముఁడైన సుగ్రీవునిభార్యను గ్రహించుటే కాక యాతని రాజ్యభ్రష్టునిఁ గూడఁ గావించెను. కిష్కింధా రాజ్యపరిపరములు సైత మయోధ్యా సామ్రాజ్యమునందలివే. అందు జరుగు నధర్మమును సైత మరికట్టుట అయోధ్యాధిపతుల ధర్మమైయున్నది. శ్రీరాముఁడు తండ్రియానతిపై రాజ్యమును విసర్జించి వచ్చినను ఆ రాజ్యమునకు ప్రతినిధియే. అదిగాక యధర్మము నరికట్టి ధర్మమును రక్షించుటకై జన్మించిన యవతార పురుషుఁడతఁడు. ఈ యిరు తెఱంగుల కిష్కింధలో జరుగుచున్న యధర్మమును రూపుమాపుట యతని కర్తవ్యమై యున్నది. కర్తవ్యమైన యా ధర్మము నతఁడు నిశ్శంకముగా నిర్వహించెను. ఈ నిర్వహణ కార్యమున నతఁడు ధర్మమును (వింటిని) గూడ వినియోగించి ధార్మికాగ్రగణ్యుఁడై వర్తింపవలసి వచ్చెను. ఈ విధముగా నీ కాండమునకు ధార్మిక రామనామధేయ మన్వర్థమై యలరారుచున్నది.

భార్యారక్షణము భర్తకు సర్వవిధముల కర్తవ్యమై యున్నది. అరణ్యమున నున్నతఱి రామునిభార్య సీత రావణునిచే నపహృత యగుట తటస్థించెను. రాముఁడు దుఃఖభారోద్విగ్నుఁడయ్యు సోదరునితో నామె నన్వేషించుటకై బయలుదేఱెను. హనుమంతుఁడు రామసుగ్రీవులకు మైత్రి

సంఘటించెను. రాముఁడు వాలినివధించి సుగ్రీవుని వానరరాజ్యమున కభిషిక్తునిఁ గావించెను. సుగ్రీవుఁడుకూడా సీతాన్వేషణమున యథాశక్తిగాఁ దోడ్పడెదనని వాగ్దానము చేసెను. వర్షాకాలానంతరము లక్ష్మణ హనుమత్ప్రబోధితుఁడై సుగ్రీవుఁడు సీతాన్వేషణార్థమై కపిసేనలను నలుదెసలకుఁ బంపెను. ఈ విధముగా రాముఁడు సుగ్రీవ సాహాయ్యమున భర్తగాఁ దన ధర్మమును నిర్వహించుట కిష్కాండమున దృఢమైన యత్నము చేయనారంభించెను. ఇందుచేఁ గూడ నీకాండమునకుఁగల ధార్మిక రామనామము సార్థక్యము ప్రాపించుచున్నది.

శ్రీరాముని విరహము, రామ సుగ్రీవసఖ్యము, రామబల నిరూపణము, వాలివధ, వాలిపశ్చాత్తాపము, తారాసుగ్రీవుల విలాపము, సుగ్రీవ పట్టాభిషేకము, సుగ్రీవుని విస్మృతి, లక్ష్మణప్రబోధము, కపిప్రేషణము, స్వయంప్రభావృత్తాంతము, సంపాతియుదంతము, హనుమజ్జనన వృత్తాంతము అనునవి యీ కాండమునందలి ప్రధాన విషయములు. వాలివధ లోకమునఁ జాలమంది విమర్శకుల విమర్శలకు గుఱియైనది. రాముఁడు చెట్టుచాటుననుండి వాలినివధించుట యధర్మమని కొందఱును అది సమర్థనీయమే యని కొందఱును భావించుచున్నారు. వాలికూడ మొదటఁ దన్ను చాటుననుండి చంపుట యధర్మమని రాముని నిందించెను. కాని రాముఁడు వాలి యధర్మాచరణములను దనకర్తవ్యాచరణావశ్యకమును వివరించిన పిమ్మట నతఁడు పశ్చాత్తప్తుఁడై రామునిచేత మరణించుట తనయదృష్టమని భావించి సంతృప్తిపహించెను. ఈ ఘట్టమున శ్రీమదాచార్యులవారు శ్రీరాముని యాచరణమును సమర్థించుటకై చేసినవాదము హేతువాదబద్ధమై పఠితల మానసముల వర్తించు సంశయములను దొలగించి వేయుచున్నది.

శ్రీరాముఁడు సాఙ్గానారాయణావతారము, కాని యాతని యవతార పురుషత్వము రామాయణమునఁ బెక్కుచోట్ల వ్యంగ్యముగనే యుండును గాని వాచ్యముగా నుండదు. సుగ్రీవుని యానతిచే హనుమంతుఁడు రామలక్ష్మణులనుగలసికొన నేగెను. అప్పు డతఁడు మానవరూపులైన రామలక్ష్మణులను గాక యాయుధధారియు శేషశాయియునైన మా పతిని

దర్శించెను. లక్ష్మణుఁడు తమ వనవాసకథ హనుమంతుని కెఱిఁగించుచు నతనికి శ్రీరాముని గుణగణములను వర్ణించి చెప్పెను. ఈ వర్ణనమందు శ్రీరాముని పరబ్రహ్మత్వము చక్కగా బ్రస్ఫుటము చేయఁబడినది. ఇట్లు పరబ్రహ్మరూపుఁడే యయ్యును శ్రీరాముఁడు సీతావియోగము భరింపలేక సామాన్య మానవునివలె దుఃఖాతిశయము ననుభవించెను. లక్ష్మణుఁడాతని యథోచితముగా నోదార్చెను. ఇట్టిసన్నివేశము లీకాండమున రెండున్నవి. ఈ రెండింట శ్రీమదాచార్యులవారు శ్రీరామునివిరహము నుదాత్తగంభీరముగా వర్ణించి యున్నారు.

వాలి వధానంతరము తార విలపించెను. ఆమె పతివ్రత. రామలక్ష్మణుల యతిలోక మాహాత్మ్యము నెఱిఁగిన విజ్ఞురాలు. ఆమె రెండవ మాఱు సుగ్రీవునితో యుద్ధమునకు వెడలవలదని భర్తను వారించెను. పరాక్రమాభిమాన ధనుఁడైన వాలి యామాట లాలింపక యుద్ధమునకు వెడలి హతుఁడయ్యెను. తార యిందు శ్రీరాముని దూషించి యుండలేదు. "మరణకారణులైన మువ్వురను గాంచి యీసుగనదామె భర్తదే దోషమగుట, విధిని దలపోసి" యే డ్చెను. హనుమంతుఁ డా సమయమున నామె నుచితవాక్యముల మాఱడించెను. ఈ యూఱడింపు నం"దళోచ్యానన్వశోచంస్త్వ" మాదిగాఁగల భగవద్గీతావాక్యములు స్ఫురణకు వచ్చుచున్నవి. లక్ష్మణుఁడు కుపితుఁడై సుగ్రీవునిఁ గానఁబోగినప్పుడుపానమదమత్తయై వికృతవేషముతో నామె లక్ష్మణునిఁ గలసికొని సుగ్రీవుని క్షమింపుమని వేడుకొనెను. ఆ సందర్భమున మద్యపాన పరవశుల మనస్తత్వము నామె వివరించిచెప్పెను. ఎట్టి యవస్థలోనైన నామె మిక్కిలి విజ్ఞురాలుగా గోచరించును. వాలి కామె విజ్ఞత బాగుగాఁ దెలియును. అందుచేతనే యతఁడు క్లిష్ట పరిస్థితులలో నామెహితము ననుసరింపుమని సుగ్రీవునికి బోధించెను.

వాలి మరణించినపిమ్మట సుగ్రీవుఁడు బిట్టువిలపించెను. నిజమునకు వాలివధకు నిమిత్తమాత్రుఁడే. వాలి యాతని ననేకవిధములఁ బరిభవించెను. అయ్యును సోదరప్రేమ యాతనిహృదయమున నిండారియుండెను. ఆతని కన్నయెడ భయము, భక్తి, ప్రేమ మున్నగు భావములన్నియుఁ గలవు. శ్రీమదాచార్యులవా రా భావములనన్నింటి నిందుఁ జక్కగాఁ జిత్రించినారు.

రాజ్యప్రాప్త్యనంతరము సుగ్రీవుని యలసతా విస్మృతులు ఉంతవ్యములు గాలేవు. అచ్చట నాతనికృతఘ్నత విస్పష్టమగుచున్నది. తార దానికేవో కారణములు చెప్పెను. ఆ కారణములను విని మహానుభావుఁడైన శ్రీరాముఁడు ఉమింపఁగలఁడు కాని యితరు లాతని ఉమింపఁజాలరు.

స్వయంప్రభావృత్తాంతమును, సంపాతి హనుమంతుల వృత్తాంతములను శ్రీమదాచార్యులవారి కథాకథన కౌశలమునకుఁ దార్కాణములుగా నున్నవి. అందు వా రాకథాలను అక్లిష్ట రమణీయములుగాఁ జెప్పి యున్నారు. ఈ కాండమున శ్రీరామ విరహవర్ణనమును, కిష్కింధానగర వర్ణనమును, వాలి సుగ్రీవుల యుద్ధవర్ణనమును ముఖ్యములైనవి. ఈ వర్ణనములందు, శ్రీమదాచార్యులవారి ప్రకృతి పరిశీలనమును, మానవ మనస్తత్వ పరిజ్ఞానమును, సంప్రదాయానుసరణ పరాయణతయు గోచరించుచున్నవి. హనుమంతుఁడు, అంగద జాంబవంతులు, తార, శ్రీరామ లక్ష్మణులు మున్నగు వారిశీలము లిందు చక్కగాఁ జిత్రింపఁబడినవి.

పూర్వకాండములందు శ్రీ మదాచార్యులవారు వాల్మీకి రామాయణ కథనేకాక యితర రామాయణములందలి కథనుగూడఁ జెక్కుచోట్ల ననుసరించి యున్నారు. ఈ కాండమున వారు పరాశర సంహితలు, అధ్యాత్మ రామాయణము మున్నగువానినుండి కొన్నిభావములను గ్రహించినను వాల్మీకమునే యెక్కువగా ననుసరించి యున్నారు. అందును విస్తరణమునఁగాక సంక్షేపీకరణముననే వారి దృష్టి లగ్నమైయున్నట్లు గోచరించును.

శ్రీమదాచార్యులవారి రచనాశైలులను గూర్చి యిచ్చట వేఱుగాఁ జెప్పవలసిన యవసరములేదు. పూర్వకాండముల సర్వత్రా ముఖముగా గోచరించు ప్రసాద మాధుర్యగుణములే యిందును ప్రత్యాశ్వాసమునందును ప్రత్యక్షములగుచుండును. వారెంత భావమునైన సహజ సిద్ధమైన సరళభాషలోఁ జెప్పివేయుదురు. వారి స్వభావమందువలెనే శైలియందును క్లిష్టతా పారుష్యములు మృగ్యములు. "పంపాసరోవర పద్మరాజిని గాంచి రాజీవముఖఁ దనరమణీఁదలఁచు" (పుట-1) "ఆహారమును దిన నభిలాషయే పోవు నీయశోకంబుల డాయుకతన" (పుట-8) "లక్ష్మణా రమ

ణీయమో ప్రకృతి గూడ శాంతి నొనగూర్చఁజాల దశాంతి మయుఁడ" (పుట-80) "ప్రీతియో గ నిద్ర విష్ణువుపొందును వాహినులును గలియు వన నిధులను" (పుట-79) మన్నగుపద్యములు వారి భావప్రౌఢికును శై సారళ్యమునకును దృష్టాంతములు. ఈ కాండమున సాధారణ వృత్తముల నడుమ ద్విపదలను దండకమును అందందుఁ జొప్పింపఁబడినవి. ఆ శ్వాసాంత పద్యము లాత్మీయతాశోభితములై శ్రీమదాచార్యుల వారి ప్రపత్తి భావమును వేయివిధముల వ్యక్తము చేయుచున్నవి. ఈ రామాయణ భాగములందలి యాశ్వాసాంత పద్యములన్నింటి నొక్కచోఁ గూర్చినచో శ్రీమదాచార్యులవారికిని శ్రీరామచంద్రునికిని గల సన్నిహితసంబంధము సువ్యక్తము కాఁజాలును. దైహికమైన బలములేకున్నను వారికి శ్రీ రామానుగ్రహమున నాత్మబలము పుష్కలముగా నున్నది. ఆ బలమే వారిచే సుందర యుద్ధకాండములను గూడ నచిరకాలమున రచింపఁజేసి యాంధ్రు లకు సరస సరళ సంపూర్ణ రామాయణమును బఠించు భాగ్యమును గలి గించుఁగాక యని యాశించుచున్నాను.

6-11-68 దివాకర్ల వేంకటావధాని

పీఠిక

ఆచార్య శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు ఎమ్. ఏ.
ఆంధ్రశాఖ మాజీ అధ్యక్షులు – మదరాసు విశ్వవిద్యాలయము

"రాశబ్దోచ్చారణే జాతే వక్త్రాత్ పాపం విగచ్ఛతి
మకారశ్రవణే జాతే భస్మభావం గమిష్యతి"

(ఉమాసంహిత)

"రా" యను నక్షరంబు ముఖరంగతటి న్నటియించినంతనే
పాయు నఘంబు, "మా" యన కవాటగతిం జొరనీ దభేద్యమై
ఆ యఘహారి తారకమహా త్తరమంత్రము సంస్మరించి రా
మాయ నమో యటంచుఁ గుసుమాంజలిఁ గూర్చి యుపక్రమించెదన్."

శ్రీమద్రామాయణ మహా కావ్యమును, గోవింద రామాయణము అను పేర రచించుటకు ప్రారంభించి, యనవద్యహృద్యరీతి నీవఱకే– శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులవారు– 1. ఉత్తరకాండము– 2 సీతారామము (బాలకాండము) 3. పాదుకాపట్టాభిషేకము (అయోధ్యాకాండము) 4. రఘుకరాముఁడు (అరణ్యకాండము) పూర్తిగావించిరి. ప్రస్తుతము "ధార్మికరాముఁడు" అను పేర కిష్కింధాకాండము ఆంధ్రలోకమున కందించి యున్నారు. దీనితో వారి ప్రణాళిక ననుసరించి యైదుకాండలైనవి – ఇక మిగిలినవి – సుందర యుద్ధకాండములు – గ్రంథకర్తలగు నాచార్యులవారు, వానిని వ్రాయుటకు సంసిద్ధులై యున్నారని యీ గ్రంథాంతమందలి యీ క్రింది పద్యమువలన తెలియుచున్నది.

"సుందర యుద్ధ కాండముల సొంపుగ వ్రాయఁగఁజేయు మింక నా
నందకరమ్ముగా బుధగణంబులు మెచ్చఁగ నీ కృపాకణం
బంది లయింప జన్మలిక భాసురదివ్యగుణప్రదీప్తమౌ
విం దొనగూడి భక్తితతి పెంపెసలారఁగ నీదు సంస్మృతిన్."

ఆత్మకూరి గోవిందాచార్యులవారు వారి యింటిపే రన్వర్థమగు వట్లు మహితమైన "ఆత్మవిశ్వాసము" గలవారు. వారు "ఆత్మకు+ఊరు"= అయినను విశేషించి భగవద్భక్తులు. బాలాత్రిపుర సుందరీ పాదపంకజ భ్రమరాయమాణులు: ఇంతకు వారు కోరినది పరమేశ్వరుని "కృపాకణము" మాత్రమే. అది చాలును – చిన్నికణమే దొనయై, చిలువలై

జాలై, తరంగములగును-ఆకృపావృష్టిచే-ఆత్మకూరి వారు, రామాయణమును సంపూర్ణముగా రచియించి, తమ్మును, తోడి యాంధ్రులను తరింపజేయుదురు కాక-

భక్తి ప్రపత్తులచేతనే గాక, గణనీయము, కమనీయమునైన కవితాశక్తిగల గోవిందాచార్యులవారు, పూర్వకాండలవలె నీ కిష్కింధాకాండమును పూర్తిచేసిరి. "ధార్మికరాముఁడు" అను నామాంతరముగల యీ కాండయం దీ క్రింది యాశ్వాసములు గలవు.

1.	దాక్షిణ్యాశ్వాసము	125 పద్యములు
2.	ప్రతిజ్ఞాశ్వాసము	153 ,,
3.	సత్యపరాక్రమాశ్వాసము	198 ,,
4.	సఖ్యాశ్వాసము	204 ,,
5.	అన్వేషణాశ్వాసము	119 ,,
6.	ప్రతాపాశ్వాసము	245 ,,
		1049 కథావిమర్శ

కిష్కింధాకాండము రామాయణమున నాల్గవ కాండము - ఇందు కథా గమనికకేగాని యితర వర్ణనాంశములకేమాత్ర మవకాశము లేదు- కాని రామాయణమునం దీ కాండమున కొక ప్రాధాన్య మున్నది- అది తరువాతి రామాయణకథ నడపించుటకు సూత్రధారుడై, సీతారామ లక్ష్మణులతో, రామాయణమున నవినాభావ సంబంధము గల ఆంజనేయుడిందు ప్రథమముగా ప్రవేశపెట్టబడి యున్నాడు- కేవలము రామాయణ కావ్యముతోనే కాదు- తాత్త్విక దృష్టితో చూచిన సీతారామాంజనేయులకు నవినాభావ సంబంధమని సీతారామాంజనేయ సంవాద మను గ్రంథము విశదీకరించుచున్నది- సుందరకాండమున నాయకుడు హనుమంతుడే.

హనుమంతుని పాత్ర ప్రవేశమే - ఆతనికి మన యందు పవిత్ర భావములను నంకురింపజేయును. తనప్రభువు కార్యము సాధింపవలయునని,

ఆతడు, రామలక్ష్మణులు క్రొత్తవారు గావున- తాను అవధ్యమగు వేష ముతో వారి వద్దకు వచ్చెను- మూలమున భాస్కర గోపీనాథాదుల రామాయణముల - భిన్నకుడని యున్నది. కట్ట వరదరాజు రామాయణ మున బ్రహ్మచారి యని కలదు - ఆచార్యులవారి ఘట్టమున

"మారువేషముం బూనుచు వారిఁ జేరె వటువోయన
బ్రాహ్మణ వేషధారియై" (దాశి. 67)

అని వ్రాసిరి. ఇది యుచితమే. అచ్చట అవధ్యత్వము ప్రధానము - "బ్రాహ్మణో న హంతవ్య" అని కలదు గదా :

శ్రీరాముడు హనుమంతుని గూర్చి ప్రశంసించునపుడు

"ఈతఁ డాచార్యలక్షణోపేతు డరయ
ఋగ్యజుస్సామవేదంబు లెఱిగియుండు
నధకరించి యుండగనోపు వ్యాకరణము
సరసవచనంబులను బల్కు సంస్కృతంబు- దాశి 90.

ఇది మూలానుసరణమే"- నాన్యగ్వేద వినీతస్య నా యజుర్వేద ధారిణః" అని మూలము. భాస్కర రామాయణమున నీ విషయము లేదు - తక్కిన వాని యందు గలదు-

వాలి రాముని నిందించు పట్టున-

గీ. చావఁగొట్టితివే నను బావుకొన్న
దేమి? ఘనత యే మిపు డబ్బె నిటుగఁ జంప
ననుఁ బరాఙ్ముఖుని నితరునని వెదిర్చి
యున్న వానిని నీధర్మ మెన్న నిదియ- సత్య 54.

ఇచట నన్ను చావగొట్టి నీవు బావుకొన్నదేమి యన్న జాతీయము సరసమై యున్నది. వాలి వానరుడు కాబట్టి యట్లనుట సమంజసమే - తక్కిన రామాయణములలో నీ జాతీయము లేదు.

ఆ.వె ప్రీతియోగనిద్ర విష్ణువు పొందును
వాహనులను గలియు వననిధులను

కొక్కెర జలధిరమున జక్కగాఁ జేరెడి
యువతు లింకఁ బ్రియుల నొందువారు. సభ్యా. 25.

ఇందు మూలము కన్న పెంపకము గలదు.

అన్వేషణాశ్వాసమున - హనుమంతునికి రాము డుంగరము నిచ్చు సందర్భమున హనుమకు రామతారకమంత్ర ముపదేశించినట్లు. ఆ మంత్ర ప్రభావము వలననే యాతడు సముద్రమును దాఁటగలిగినట్లు. "హనుమ-రామతారకము" అను శీర్షిక యున్నది ఇందు తొమ్మిది పద్యములున్నవి. ఇది మూలమున గాని. యితరానువాదముల యందుగాని, లేదు- ఇది ఆనందరామాయణము. మనోహర కాండము నుండి గ్రహింపబడినది.

రామాయణమున కిష్కింధా సుందర కాండముల హనుమంతుడే ప్రధాన నాయకుడని తెలిపితిని - ఈ కాండాంతమునే హనుమంతుని జన్మ వృత్తాంతము గలదు-

ఇది మూలమున నున్న దే-అందు గల విషయములు-

1. హనుమంతుని జన్మ వృత్తాంతము జాంబవంతుడు చెప్పుట-ఒక్క భాస్కర రామాయణమున నెందువలననో, హనుమంతుఁడే తన జన్మ వృత్తాంతము తెలిపినట్లున్నది-
   తక్కి వానియందు మూలానుసరణమే కలదు.
2. హనుమంతుడను పేరు వచ్చుటకు కారణము నిరూపితము- ఇదియు భాస్కర రామాయణమున లేదు.
3. బ్రహ్మాదిదేవతలు వరముల నిచ్చుట - ఇదియు నందు లేదు-
4. హనుమంతుడు రెండవ వైనతేయుడు-

ఆచార్యులవా రీ హనుమదవతారమునే గాక - ఆతని జన్మ వృత్తాంతము. మహిమను. భక్తిభావన లంకురించునట్లు రచించి యున్నారు - పైని వివరించిన విషయములతోపాటు - ఎన్నో తెలియవలసినవి-

హనుమంతుని జనన తిథి. హనుమన్మంత్ర ప్రభావము - బ్రహ్మ వరప్రసాదము. ముని శాపమోచనము. విద్యాభ్యాసము మున్నగు వానితో

నీ పట్టము ముప్పది రెండు పద్యములతో సంగ్రహముగా, చక్కగా నున్నది - ఈ సందర్భమున గ్రంథకర్త లిందు చేర్చిన నూతనాంశములు- పరాశర సంహితనుండి గ్రహించినట్లు తెలిపి యున్నారు. (పుట 154) ఇది ప్రశంసనీయము-

కిష్కింధా కాండమున, హనుమంతుని ప్రశస్తియే గాక, రాజనీతి, మిత్రధర్మము లోకనీతి - వీనిని గూర్చి సందర్భానుసారముగా పొందుపడి యున్నవి. ఇవి రామాయణ పఠితలకు సుపరిచితములే - ఇంతేకాక సీతాన్వేషణ కొఱకు తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిశలకు సుగ్రీవుడు, వినతుని, సుషేణుని, శతబలిని, హనుమంతుని పంపునప్పుడు - మన దక్షిణ భారతదేశమున భూగోళశాస్త్ర రీతిగా తెలిసికొనవలసిన విషయములన్నియు వర్ణితములైనవి- ఇవి యన్నియు నీ కావ్యమున విశదముగా తెలుపబడినవి. హనుమంతుడు మారువేషముతో రాముని సంభాషించు సందర్భమున చూపిన సంస్కృత భాషా నైపుణ్యము, మూలమున కొంత విపులముగా గలదు. ఇందు సంగ్రహింపబడినది.

ఇట్లు వాల్మీకి మూలము ననుసరించుచు, విశేష విషయ విలసితమగు నీ కిష్కింధా కాండమునైవి చెప్పిన రీతిని పదివందల నలుబది తొమ్మిది పద్యములతో నాచార్యులవారు రచించి యున్నారు. భాస్కర రామాయణమున నీ కాండలో 824 గద్యపద్యములు గలవు. గోపినాథ రామాయణమున - 1406 గద్యపద్యము లున్నవి - ఈవఱకున్న ప్రసిద్ధ రామాయణములతో తులతూగుచున్నదని సారాంశము-

ఛందస్సు

ఇతర కాండముల వలె నిందును ప్రసిద్ధమును, ప్రచుర ప్రచారము గల వృత్తములను జాతులనే గ్రంథకర్తలు వాడి యున్నారు - ద్విపదలు వాడట వీరి రచనల కొక ప్రత్యేకత నాపాదించినది - సుగంధి వృత్తము ఒక్కటి మాత్రమే (పుట 46) యున్నది. ఇందు హనుమంతుడు సముద్రము దాటుటకు మొదలిడునపుడు తన నిశ్చయము "దండకము" మూలముగా దెలిపెను. దండకము సాధారణముగ స్తుతి రూపముగనే యుండును.

శృంగార పరముగను, క్వాచిత్కముగ నితర విషయపరములై యుండును ఆచార్యులవారు - ఇతర వృత్తములతో చెప్పవలసిన దానివి పాదనియతి లేని దండకముతో చెప్పినట్లున్నది - ఇంకను నీ దండకమును సుగ్రీవునకు లక్ష్మణుడు హితోపదేశముచేయు సందర్భమున - సంభాషణయందు వాడియున్నారు. (పుట 99) "కీశాధిపా ! యొక్క యశ్వార్థమై సఖ్యము నీవిడుచో నూఱు గుఱ్ఱాల హత్యా మహాపాపముం బొందుగా" - సంభాషణయందు - వాక్యములే యుండునుగదా - ఇందులకు గ్రంథకర్తలు - దండకము ఏకముగా కాక, వాక్యములుగా విభజించి వ్రాయుట మాతనమే కాక యాకర్షణీయమై యున్నది - ఇదివఱకు కవు లెవ్వరును త్రొక్కని పథకము-

పుట 3. సీసపద్యమున - 5 పాదము లున్నవి. వృత్తములకే పంచ పాదులు - జాతుల కుండవు అయిన నిట్టివి. ఇంకను హెచ్చు పాదములు గలవి పూర్వమున్నవి. అఖండ యతులు-ర-ల ఇవన్నియు పూర్వకవి సమ్మతములే-

ఆచార్యులవారి రచనా రీతి - సుగ్రాహ్యము - సులభసుందరము- సులలితము-సర్వే సర్వత్ర జనసామాన్య మా శాలగోపాలము చదువుకొని యానందింపదగినది-

ఇట్లే గ్రంథకర్తలు కేపించిన - సుందర యుద్ధకాండములను - రచించి, శ్రీమద్రామాయణమును సంపూర్ణముగ నాంధ్రలోకమున కందించెదరుగాత - గోవిందుడగు శ్రీరాముడు, తన కథను వ్రాయుచున్న నీ గోవిందునికి, ఆయురారోగ్య భాగ్యములు ప్రసాదించుగాత-

2-2-1137/5
న్యూనల్లకుంట
(సరస్వతీనగరు)
లక్ష్మీకాంతనిలయము
హైదరాబాదు-13
27-10-1968

ఇట్లు
నిడుదవోలు వెంకటరావు

మనవి

ఆ సీతారామచంద్రుని కృపచే ఆంధ్రప్రదేశ ప్రభుత్వమువా రొసంగిన, ఆర్థిక సహాయమున నేటికీ, ధార్మిక రామకావ్యమును ముద్రించగలిగితిని. ఇందలి యితివృత్తము శ్రీ వాల్మీకిరామాయణమందలి కిష్కింధాకాండకథ. కాని వాల్మీకమున కిది, అనువాదము మాత్రము కాదు. వాల్మీకమందలి వర్ణనము లిందు కుంచించితిని. ఇతర రామాయణముల నుండి వాల్మీకమునకు దోహద మొనరింపగల భావముల సంగ్రహించి కొన్నితావుల చేర్చితిని. ఎల్లరు చదివి అర్థముచేసికొని ఆనందింపగల రీతిని వ్రాయవలెననియే వా సంకల్పము.

ఇది వ్రాయుకాలమున రుగ్మతయందున్న నాకు వైద్యసహాయ మొనరించిన శ్రీ డాక్టరు కస్తూరి నారాయణమూర్తి M. D. గారికిని. డాక్టరు శ్రీరంగం సుబ్బారావు గారికిని కృతజ్ఞుడను. అచ్చువేయుట కనువగు ప్రతిని వ్రాసి తోడ్పడిన మా చిరంజీవి కుమారి. ఎన్. వి. సత్యవతి (M. A. తెలుగు)కి నా ఆశీస్సులు.

నా కోరికను మన్నించి, తొలిపలుకు వ్రాసిన డాక్టరు దివాకర్ల వేంకటావధానిగారికిని పీఠికనువ్రాసిన నిడుదవోలు వేంకట్రావు గారికిని కృతజ్ఞుడను. ఆదరముతో అచ్చువేసిన వేంకట్రామ్ పేపరు ప్రోడక్ట్స ముద్రణాలయము వారికి అభినందనములు.

భక్తులగు పాఠకులు, పండితులు-కవులు దీనిని చదివి రసాస్వాదన మొనరించి నన్నాశీర్వదించెదరు గాత. భక్త భక్తుడగు శ్రీ సీతారామ చంద్రుడు, మిగిలిన రెండు కాండములనుగూడ నాచే వ్రాయించి, గోవింద రామాయణము సంపూర్ణ మగునటుల అనుగ్రహించుగాత.

—o—

తు ది మా ట

మ. హరినామస్తుతిజేయు కావ్యము సువర్ణాంభోజ హంసావళీ
సుచి భ్రాజితమైన మానస సకస్ఫూర్తిన్ వెలుంగొందు, ఆ
హరినామ స్తుతిలేని కావ్యము విచిత్రార్థాన్వితంబయ్యు శ్రీ
కరమైయుండ దయోగ్యదుర్మలినవత్కాకోల గర్హాకృతిన్.

మ. అపశబ్దంబులఁ గూడియున్ హరిచరిత్రాలాపముల్ సర్వ పా
ప పరిత్యాగము సేయుగావున హరిన్ భావించుచున్
పాడుచున్
జపముల్ సేయుచు వీనులన్ వినుచు నశ్రాంతంబు గీర్తించు
చున్
దపసుల్ సాధులు ధన్యులౌదురు గదా తత్వజ్ఞ చింతింపుమా.

—పోతన

చిరునామా

6-1-911/4 శ్రీ సీతారామనిలయం
ఖయిరతాబాదు. C/o
హైదరాబాదు-4

ఇట్లు

ఆత్మకూరి గోవిందాచార్యులు

శుద్ధపత్రిక

పుట	పదసంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
2	5	4	రచియింపన్‌భక్తి	రచనన్ వేనాకు
			జేదోడుగా	చేదోడుగా
9	43	4	డొక్కలో	డొక్కను
10	47	4	మడమ్ము	మడియం
11	59	2	స్వేతేయ	స్వీయతే
12	65	2	యరిగి	నరిగి
12	65	3	గొప్పకులోద్భవు	గొప్పగువంశజు
			లైన	లైన
13	69	1	శంఖు	శంఖ
13	69	2	తృటిలో	తృటిని
14	77	4	సాదృశులహో	రూపములతో
15	80	2	అట్లే	అటులే
24	11	2	కరిగినవాడు	అరుదెంచినాడు
37	103	2	హిమంతుడపు	హిమాద్రియపు
38	106	1	యాలించి	ఆలించి
40	122	2	యుంటి	నుంటి
48	149	1	యార్తి	నార్తి
48	150	4	యనె	ననె
50	30	1	యేపు	నేపు
52	46	2	పూవుల	పువ్వుల
52	48	3	తేజుపరాక్రమాసువుల్	తేజుఁబరాక్రమంబునున్
53	50	4	పుటుక	పుట్టు
57	83	2	పీడవలనుబడదు	వీడువాడగాను
61	107	4	బడసిదట్టివార	బట్టివార
66	139	4	యేల	నేల
71	173	2	యలరు	నలరు
79	21	1	యెండి	నెండి
18	101	4	పుబ్బెడిన్	పుబ్బెడిన్
26	24	1	వలెతీక్షమైన	జంపనెగయునట్టి

పుట	పదసంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
27	86	1	నెనెటు	నేనెటు
32	65	2	గాంచు	గాచు
42	141	2	లేట్టి	లేనట్టి
43	150	4	తమ్ముడి నెఱింగి	తమ్ముమది నెఱింగి
55	63	2	నౌ నె	నే నె
57	80	3	అటగ	అటుగ
61	102	2	వాని	వాలి
61	107	4	బడసినట్టివార	బట్టివార
63	137	1	పీవు	నన్నీవు
66	137	3	యెంతొ	యెంతే
73	188	3	శుభో	సుధా
88	78	1	నవ్వన	నన్వన
97	139	3	మహిమూర్తి	మహితమూర్తి
101	170	3	మా, ముల	మానముల
116	49	1	లక్ష్మణుడను	లక్ష్మణుడును
120	31	2	రదేమి	యదేమి
82	41	1	యండగ	నండగ
83	67	4	నటించను	నటించని
87	75	4	బలుకాడ	బలుకాడు
93	111	2	వానర	కోతుల
99	155	3	బొంకాడఁగో	బొంకాడఁగా
103	185	2	ఆర్జనంబులన్	వ్యర్థనంబునన్
119	90	4	యుండదియ	నయ్యదియె
				హద్దుగభూమిజ
122	111	4	జూచుచున్	సూచుచున్
128	29	2	యామె	నామె
128	29	3	గాపాడ	గాపాడు
132	58	3	మాంసంబు	మాసంబు
143	132	2	దొలఁగ	దొలఁగు
152	200	1	యతని	నతని
159	244	3	వాటిని	గ్రంథము

—o—

శ్రీ రామాయ నమః

శ్రీ గోవింద రామాయణము

శ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత
శ్రీ రామచంద్రదేవతాయై నమః

అంకితము - కృతి సమర్పణము

1

శా. శ్రీరామా ? మధుమాసశుద్ధనవమిం జేపట్టుమీ, కీలకన్
శ్రీరామామణికై వనీచరపతి స్నేహంబు సంధించు నీ
ధీరోదాత్తకథాసుధాకృతిని భక్తిన్ నీకె యర్పింతు, సం
సారాబ్ధిం దరియింప భద్రగిరివాసా భక్తసంరక్షకా.

2

మ. వర మొండేదియుఁ గోర నిన్ను వరదా ? ప్రారబ్ధమెట్లైన, నీ
చరణాబ్జద్వయి బంభరంబువలెనే సంచారముం జేయుచున్
స్థిరభక్తిం గృతి నిత్తు నీదుపదముల్ సేవించి భద్రాద్రిలో
గరుణం జూపి త్వదీయ దాసునిపయిం గైకొమ్ము నీకావ్యమున్.

3

మ. ధర జీవించెడికాల మంతయును భద్రాద్రీశ ? నీ నామసం
స్మరణంబున్ విడనాడకుండమనలో సంకల్ప మిడేర్పుమీ
నిరతంబున్ భవదీయపాదయుగళిన్ నే నర్చనం జేయుచుం
దిరువారాధన మానకుండ బ్రతుకన్ దీవింపుమో రాఘవా !

★

శ్రీరామాయ నమః

శ్రీ గోవింద రామాయణము

ధార్మిక రాముఁడు

దాక్షిణ్యాశ్వాసము

ఇష్టదేవతా ప్రార్థనము

ఉ. శ్రీనిధియై యనాదిచిదచిన్మయ దివ్యశుభంకరాంబయై
భానుసహస్రమండల విభాప్రతిభాసితమూర్తి గల్గియున్
జానగు మోమునన్ మధురశాంతమృదూక్తుల బల్కుబాల నా
మానసమందు నిల్చి యభిమానముతో సుకవిత్వ మిచ్చుతన్. 1

ఉ. అమ్మ ? త్వదీయపాదములనంటి చరించుచుమంటి నీవకా
వమ్మ ; మదీయవాక్పటిమ అందునసే రచియించుచుంటిఁ గా
వ్యమ్ములరాఘవేంద్రుకథనంతయు, నింక వనీచరాశ్రయం
బిమ్ముగ త్రాయఁజేయు; పరమేశ్వరి! బాల! త్రిలోకసుందరీ ! 2

ఉ. త్రాసి వనీనివాసకథ భక్తిరసప్రథితంబుగా, భర
న్యాసగతిం బ్రపత్తిని మనంబిడి, త్రాసెద వానరావళిన్
దాసులుగాగఁ జేసికొని ధాత్రిజజాడ నెఱుంగనున్న, ఆ
భాసురరాజనీతి, రఘువర్యుని సత్యపరాక్రమంబునున్. 3

ఆ.వె. సొంపు నింపుఁ గూర్చు సూటియౌ పలుకుల
మధురభావరస సమన్వితముగ
కీళమైత్రిగాథ కిష్కింధచరితమ్ము
త్రాయజేయుమమ్మ ప్రణతి సేతు. 4

శా. రారా రాఘవ! రాజరాజ! పృథివీరాజ్యంబునం దెల్లెడన్
ఘోరారణ్యమునందుఁగూడ సుగతిన్ గ్రూరాత్ములం జెండుచున్
ధీరోదాత్తుడవౌచు ధర్మమె సదా దీపింపఁగాఁజేయు, నీ
వీరాచారవిచారగాథ రచియింపన్ భక్తిఁ జేదోడుగా. 5

క. ప్రణమిల్లుచుఁ గవివరులకు
గణియింతును రామకథను గైకొని కవితా
గుణసార్థక్యతఁ గని కవి
మణులై చిరజీవులయిన మాన్యులఁ నెపుడున్. 6

కృత్యాదిమంగళము

ద్వి. మంగళమో రామ మహనీయగుణుఁడ
మంగళమో రామ మహితోన్నతుండ. 7

వరదుండ సద్భక్తపరమహితుండ
నిరతంబు విజయంబు నీకె యౌగాత. 8

మంగళమో రామ మహిధర్మకర్మ
మంగళమో రామ మహిజాప్రియుండ. 9

శ్రీరామాయ నమః

కథాప్రారంభము

కం. శ్రీకర ? భక్తత్రాణ ? వ
నౌకసమిత్రా ? దురితవన దవానల ? పెన్
సోకులగొంగా లోకా
నీకమహేశ్వర ? రఘువర ? నీరజనేత్రా. 1

రాఘవపరితాపము

ఉ. చల్లనిపిల్లతెమ్మెరల సాకెడి వృక్షలతానికుంజ సం
పుల్లసుమాభిరామమగు పుష్కరిణీతటిరమ్యదృశ్యముల్
కొల్లలుగాగఁ జూచుచును గూరిమి తమ్మునిఁగూడి యుండియున్
సల్లలితస్వరూపరఘుచంద్రుఁడు మోదపరాత్మఁ డార్తుఁడౌ. 2

తే.గీ. సహజసౌందర్యమానందజనకమె యగుఁ
గాని, యదె యింద్రియచలనకారణమగు
ఇంపుసొంపుల వెదజల్లు పంపతటిని
రాఘవుఁడుగూడఁ గడు వికలాత్మఁ డాయె. 3

సీ. పంపాసరోవరపద్మరాజిని గాంచి
రాజీవముఖిఁ దనరమణిఁ దలఁచు
ఇందీవరంబుల యందచందముఁ గాంచి
కలువకన్నులసీత కులుకుఁ దలచు
పానీయజలముల మీనావళినిఁ గాంచి
భూపుత్రిలోలాక్షిచూపుఁ దలఁచు
లలితలతాసుమలాలిత్యమును గాంచి
జనకజాసుకుమారతనువుఁ దలఁచు

ఆ.వె. నవవసంతవేళ నాట్యంబు సల్పెడి
ప్రకృతిశోభఁ గాంచి పత్ని సీత
సహజవిమలదివ్యసౌందర్య మెంచుచు
రామచంద్రుఁ డతివిలాప మూనె.

తే.గీ. [1]అల వసంతమ్ముఁ బుష్పచయమ్ము, విమల
మలయవాయువుఁ బండువెన్నెలయుఁ బక్వ
చందనమ్ముఁ దుమ్మెదయును సకలదేహ
ధారులకును, గామోద్వేగకారణములు. 5

తే.గీ. సకలగుణధాముఁ డారామచక్రవర్తి
ప్రకృతిమాయకు లోనగు రాఘవుండు
కామవశుఁడౌచుఁ బంపలోఁ గ్రాలుశోభ
లక్ష్మణుం జీరి చూపు విలాపగతిని. 6

తే. గీ. జలము పద్మోత్పలంబుల ఛన్నమయ్యు
సర్పసంవృతమై క్రూరజంతుసఖి
సంకులంబయ్యుఁ జూడుమీ సరసుసొంపు
జ్ఞానియెడ దోషమున్నను జ్ఞాని చెడఁడు. 7

తే.గీ జ్ఞానవంతులదోషంబు జ్ఞానమునఁ
వారియాత్మల కంటదు భౌతికంబె ;
తేజగలవారిదోషంబు తేజి యుడుపు
వారి బాధింప దెపుడు రవ్వంత యేని. 8

ద్వి. సౌమిత్రి గాంచుమీ చక్కందనమ్ము
ఏమని వర్ణింతు నీ పంపసొంపు. 9

నిర్మలోదక మిద్ది నీరజాశ్రయము
మర్మం బెఱుంగని మానసగతిని. 10

---

1. (ఉమాసంహితో క్తి)

వైడూర్యమణివలె స్వచ్ఛమౌ జలము
గోడుగాఁ బెట్టఁగిన కొమరారు చెట్లు. 11

ఫుల్లపద్మోత్పలమ్ముల సౌరభయుతి
చల్లఁగావీచెడి పిల్లతెమ్మెరలు. 12

వివిధపుష్పచయమ్ము విరిసిన పూలఁ
గవఁగూడి చెలరేగు గంధవాహనుఁడు. 13

ఎత్తగు కొండలు వృక్షశాఖలును
గుత్తఁగొన్న వవా వైకుంఠధామంబు. 14

శైలముల్ దెల్పెడి శాశ్వతభూతి
లీలావిభూతి వృక్షాలు దెల్పెడిని. 15

పరమసౌఖ్యం బిటఁ బడయఁగానయ్యు
భరమాయె నిదె శాంతి వాపుచు వాకు. 16

చం. భరతుఁడు రాజ్యమున్ విడి ప్రవాసిగ నుంట విదేహకన్య నా,
సురుఁడు హరించుటన్ మిగుల శోకముతోఁ దపియించుచుంటి ని
త్తరుణమునన్ వసంతుఁడును దాల్మి మఱింత నశింపుఁ జేయఁగా
బరుగున వచ్చియుండెఁ బరివారముతోఁ గనుమోయి లక్ష్మణా.

చం. పరిసర పుష్పసంభరిత భాసురపల్వలతానికుంజ, భూ
ధరధరణీజ శాఖల సదా విహరించు ద్విజాళి, పల్కునా
స్వరములు, మందభాగ్యు లగు వారల నేఁప, సుమాస్త్రిమన్మథుం
బురికొలుపంగ బూనినవి పుష్కరిణీతటి నెల్ల వేళలన్. 18

తే.గీ. రకరకంబుల పూవులు రాలియుంట
నీలపీత వర్ణంబులఁ నెగడు శాద్వ
లమ్ము రత్నకంబళివలె లక్ష్మణ ? యిది
అందచందాలఁ గనువిందు నలముచుండె. 19

తే.గీ. చూడుమీ! పుష్పలత లవె యీడుజోడుఁ
గాఁగఁ బుష్పిత వృక్షాలఁ గౌఁగిలించె
మమత నుప్పొంగి యాపాదమస్తకంబు
భూమితాంగన, ఆత్మేశుఁ బొందునటుగ. 20

తే.గీ. గాలితాఁకునఁ గొమ్మల కదలికయును
గొమ్మలందున్న కోకిల కుహుకుహులును
భూజములె యాడి పాడెడి పొలుపుఁ దెలుపు
కనుము కనువిందు, చెవి విందుఁ గాఁగఁ జెట్ల. 21

తే.గీ. ద్వారపాలకురీతి సీతమ్మ దరిని
గూర్మి మున్నుండెఁగా! యీ శకుంతలమ్మ
అదియ నను వెంటఁగొను మిశాలాక్షి కడకు
మధురగీత మయ్యదియె, రమ్మనినరీతి. 22

తే.గీ. ఈ యశోకపుష్పములె వహ్ని, యదె తుమ్మె
దల రొదయె యగ్గిచిటపట ధ్వనులు గాగ
ఎట్టని చిగుళ్లె కీలలై యెగయుచుండి
నన్ను దహియింపనుండె. మన్మథ బలంబు. 23

ద్వి. సీతావియోగార్తిఁ జీవింపఁ జాలఁ
బూతాత్మ జానకిఁ బొందుట యెపుడో! 24

ద్వి. పెనిమిటిదరిలేని ప్రియురాలు గూడఁ
గనుఁ గదా యీవసంతునిపీడ నిటుగ. 25

ఉ. సీత లభించి, యామెజతఁ జేరి, యిటన్ సుఖియింపఁగల్గి నం
బ్రీతినినా,యయోధ్య మఱపించెడి, నీ, రమణీయ శాద్వల
వ్రాతము, సంస్మరింప నితరంబులు, వంతల చింతపోవు, వి
ఖ్యాత సురేశ్వరాలయ సుఖంబును దీనికి సాటిగాదుగా. 26

చం. విమల భగీరథీనది పవిత్రత సర్వజగత్ప్రపూత, మా
యమ లత కీడుజోడగుచు నందము నామె, వహించియున్న చో
సమమగు నేది జూహ్నావికి? జక్కగ నింపుగ నున్న పంప, కి
ట్లమరులు వచ్చుచుండిరి విహారము సల్పఁగ నంద మెంచుచున్.27

కం. సీతాహృది సతతము నా
చేతంబందునఁ జరించుఁ జెదరక, దానన్
భూతాత్మను విడగలనా?
సీతాకాముకుఁడనై తి స్థిరముగ నేనున్. 28

చం. హితమతిఁ గుల్కుఁ బిల్కుచు నహీనముదంబున మంచిమాటనే
సతము వచించు నా సుగుణసాధ్వి మృదూక్తుల, శ్రోత్రపర్వమౌ
గతి మఱి విందునా? కనులు గాయలుగానెడి, నింకఁ జూతునా
యతులితసుందరిన్ మరల నక్కునఁ జేర్చెడి భాగ్య మబ్బునా?29

ద్వి. విడియుండఁ దడవై నఁ బ్రేమించువారి
విడనాడఁగలనె? నే ప్రేమాస్పదుండ. 30

ద్వి. కనువిచ్చినను మూసినను గూడ సీత
కనిపించుచుండె నిక్కాన నెల్లెడల. 31

ద్వి. అమరియున్నాము మే మద్వైతులముగ
సమముగా సుఖదుఃఖసరణిఁ బొందుచును. 32

ద్వి. ఏనాఁడు సీతతో నేకీభవింతు
ఆనాఁడె నే శాంతి నందఁగాఁగలను. 33

తే.గీ. [1]పంచబాణుఁడు తన యైదుబాణములను
బంపియున్నాఁడు నే క్రుంగి వశమగుటకు

---

1. (అరవిందమశోకంచ చూతంచ నవమల్లికా
నీలోత్పలంచ పంచైతే పంచబాణస్యసాయకాః
కమలము, అశోకము, మామిడి, నవమల్లిక, నల్లకలువ, ఇవి మన్మథ బాణములు.)

ఇన్ని యేల! న న్నెడఁదలో వెలుఁగువారి
సతతభృత్యుండ, వారి వశంవదుండ. 34

సీ. ఆహారమును దిన నభిలాషయే పోవు
నీయళోకంబుల డాయుకతన
తనువెల్లయును వాడి చనుగాదె పస యెల్ల
మల్లెపూమొగ్గల మమత గనుట
మైదీవవన్నెయే మారిపోవును గదా
చూతాంకురంబుల చూడ్కివలన
తలఁపు శైన్నెన్ని యో స్తంభింవఁగానగు
కమలంబులను జూచు కారణమున
ప్రాణభయంబె యుద్భవ మగుచుండుగా !
కలువలకలిమిని గనుచు మనుట

గీ. తాపనోన్మాదళోషణ స్తంభనములు
గలిగి సమ్మోహన మొవర్చు కాముపంచ
బాణములు ననుగూడ నిబ్భంగి సేయఁ
బూనుకొనినవి తాళగానొనె వీని. 35

తే.గీ. జాతిగుణరూపములఁ గాకజాతి యొకటె
కాని వేర్వేరు జీవులై క్రాలవొక్కొ-
మున్ను పంచవటిని, గాకి మిన్నుపైన
కూసి సీతావియోగశకునముఁ దెలిపె. 36

గీ. నేఁడో! కూసెడిచెట్టుపై నిలిచి యదియ
కాకి కనుమోయి! యిట్టి యీకాకికూత
ఆమె కవగూడు శుభశకునార్థమేమొ!
మేలు రానుండెనేమొ! ధీశాలి! చెపుమ! 37

చం. జనకుఁడు ధర్మమూర్తి, తన జానకి యేదని ప్రశ్నఁ జేయుచో
నినకులవంశదీపకు, నరేశ్వరుకోడలు, రాముభార్య, కా
ననగతుఁడైన భర్త విడనాడక వెంటఁ జరించు సాధ్వి, న
న్ననుసరణంబు సేయుసతి ఆపురుచేతికిఁ జిక్కె నందునా? 38

ఉ. నాయన రామచంద్ర ? రఘునందన ? నా స్నుష యేది ?
నిన్నుఁదా
జాయక దుర్గమాటవికి వచ్చేఁగదా వెనువెంట, సీత నీ
ప్రేయసి, యేడ సుండె సని ప్రేముడిఁ బల్కు మదీయమాతకున్
గాయము వీడెనందున? వనంబునఁ జిక్కెను దైత్యు కందునా? 39

తే.గీ. ఏమొగము వెట్టుకొని పురి కేగువాఁడ,
బదియు నాల్గేండ్లు చనునంత; బ్రతుకఁగలనె
వరపతివ్రత నెడబాసి, భక్తురాలిఁ
గనక ? కాలమేకగతినిఁ గడచునొక్కొ! 40

చం. చను మిక నీ వయోధ్య, కనుజా ? భరతుంగను మోయి, జానకీ
వనితను గానకుండ నిల వర్ధిలఁజాల! మనంగజాల! ఆ,
మన భరతుండు, తమ్ముఁ డసమానుడు, సంతతభ్రాతృవత్సలుం
డును,వని విడఁగాఁదగుఁ గడుంగడు నాతనిఁ గొల్వ లక్ష్మణా? 41

ద్వి. అని విలపించెడి యా యన్న రాముఁ
గని లక్ష్మణుఁడు పల్కు కర్తవ్య మపుడు. 42

లక్ష్మణుఁడు ధైర్యము చెప్పుట

ఉ. ఓపురుషోత్తమా? యిటుగ నొప్పునె శోకపరుండవౌట! నీ
యేపును బెంపు, నీవెఱుఁగ వేల! యనాథవు గావు సుమ్మి, నీ
ప్రాపున నున్న నేనె, తగు రావణుఁ జంపఁగఁజాలకుండ వా
డోపునె! చేరుఁగాక దితిడొక్కలొ, సీతనుగూడి రఘుకై. 43

ఉ. దేవ ? త్యజింపు, దీనమతి, ధీరుఁడవీవ, వహింపు ధైర్యమున్
భూవలయంబునం దెవరు బొందఁగలారలు కార్యసిద్ధి, మో
దావహయత్నమున్ విడి, మహోత్ముఁడ వీవ! అనంగుబారికిన్
దావల మౌదువే రఘువతంస? త్యజింపుము శోకదుఃఖముల్. 44

తే.గీ. వినవో! యుత్సాహవంతుఁడే విజయ మూను
వాని కెద్ది దుర్లభమగు; బడయఁగలము
మనము సీతమ్మనుత్సాహమునె వహింప
యత్నమును వీడి దుఃఖింపనగునె రామ ! 45

తే.గీ. ప్రియజనులయెడ స్నేహంబు పెచ్చుపెఱుగ
వారితో వియోగంబు సంభవముగాఁగ
నధికదుఃఖాప్తమై యగు, [1] స్నేహ మమితముగఁ
దడిసియుండిన పత్తియు దగ్ధమగును. 46

శా. పాతాళంబున కేగి డాఁగినను నాపాపిష్ఠుఁ డౌ రావణుం
డే తా వందున నుండుఁగాక, మరణంబే నిశ్చయం బౌనుగా
ఆతం డుండినచోటునే యెఱుఁగఁగా నౌ నింక, నంతంతలో,
సీతాదేవి నొసంగు లేక మడయుం జింతింపకో రాఘవా? 47

ద్వి. అని తమ్ముఁ డాడిన ఆ మాటల విని
కని రామభద్రుండు కడు ధైర్య మంత. 48

ద్వి. వనమంత దిరుగుచుఁ గననెంచి సీత
చనెఁ బంపఁ దాటి తమ్మునిగూడి యంత. 49

సుగ్రీవుఁడు రామలక్ష్మణులను జూచి భయమొందుట

ద్వి. దిద్ది తీర్చినరీతి తీరగువారు
అద్దిర! వీరెవ్వ రనఁ జెల్లువారు. 50

(స్నేహము=చమురు)

వీరాధివీరులు వీ రనువారు
ధీరవృత్తినిఁ జూపు తేజంబువారు. 51

బాణ తూణీరాల వగలెడివారు
కాణాచు, లని, ననఁ గనిపించువారు. 52

సన్న్యాసు లనఁజెల్లు జటలున్న వారు
విన్యాసమగు దృష్టి వెదజల్లువారు. 53

చిరకాలముగఁ బంపఁ దిరుగాడువారు
పరపుర విజయులై భాసిల్లువారు. 54

వనచర రాజగు వాలిసోదరుని
కనుగవఁ బడినారు కానున్న దేమొ! 55

తే.గీ. అమితకాంతిని, బలమున నలరువారిఁ
గాంచినంతనె సుగ్రీవకపివరుండు
పరమభీతిని మిక్కిలి వ్యసనమొందె
వాలిపంపున వచ్చినవార లనుచు. 56

తే.గీ. ఋష్యమూకాద్రిదరిని వారిభములవలె
నడుగు లిడుచుండి తిరుగాడ నద్రినుండి
వనచర విభుండు గనునంత వారి భీతిఁ
గొండకొన కేగె సచివులుఁగూడ రాగ. 57

చం. కనుటను రామలక్ష్మణులఁ గార్ముకధారుల వీరమూర్తులన్
వనచరముల్ తదీయవనవాసము సేయుచు నున్నవన్ని వే
చనినవి, పర్వతాగ్రముల చాటు వసింపఁగ దండుదండుగాఁ
బనిచె, బలాఢ్యు లిద్దరను వాలి యటంచని భీతిఁ జెందుచున్. 58

ఉ. చావు సమీప మాయెనని చంచలచిత్తుఁడుగాగ నప్డు, సు
గ్రీవుఁడు నిల్వనోపఁడు గిరీంద్రమునం దెటఁగాని స్వీతేయ

బోవిభవప్రసక్తి విడుచున్ హృదినుండి, భయాంతరంగుఁడై
తా వివరించెఁ గన్నది ప్రధానులకుం, గన భావికార్యమున్. 59

తే.గీ. వాక్యకోవిదుండు హనుమ వాలి దలఁచి
భయము నెందు సుగ్రీవుని భ్రాంతి వాపఁ
బలుకు, ఋష్యమూకాద్రి కవ్వాఁడు వాలి
రాఁ గలండె వాఁ డిట లేఁడు రాజ! వినుము. 60

తే.గీ. చాపలం బేల? వానర సహజ గుణము!
బుద్ధి విజ్ఞానములఁ గల్గి పుడమిఁజేఁడు
సర్వకార్యము లొనరించు జయము నొంద
నితరుల నెఱుంగఁగాఁనగు నింగితమున. 61

ద్వి. అని ధైర్యముం జెప్పు హనుమంతునుడుల
వినుచు సుగ్రీవుండు వివరించి పలుకు. 62

ఉ. వాలి యిటం గలండనెడి భ్రాంతిఁ జరించినవాఁడఁగాను, భూ
పాలున కెప్డు మిత్రజనవారము పెక్కుగ నుండుఁగాదె! నన్
గూలుపఁజాలు వారిఁ గని కొండకుఁ బంపెనటంచు నెంతు న
వ్వాలివిధాన మిద్ది, ధరపాలుర నమ్మగనౌనె యెప్పుడేన్. 63

ఆంజనేయుని పంపుట

ఉ. వారలఁ గాంచుమోయి మన ప్రాంతమునం దిరుగాడువారి, న
వ్వారు విశాలనేత్రములవారు, శరాసిధరుల్ గడుంగడున్
దీరగు మేనులన్ వరలు దీర్ఘకరంబులవారు, హస్తికుం
భోరుభుజ ప్రదీప్తిహరిఁ బోలెడివారలు వార లెవ్వరో! 64

ఉ. వారలఁ జేరఁగాఁ దగినవాఁడవు వాక్యవిశారదుండ వీ
వారయ, నెమ్మిమై యరిగి యారసి వారల హావభావముల్
కూగిమి సేయఁగావలయు గొప్పకులోద్భవులైన, వార లే
కారణమో యిటుల్ దిరుగఁ గాఁబడవిం గనుగొమ్ము వాయుజా!

చం. మనుజుఁ డెఱుంగఁగావలయు మానవులం గల వైరికోటి, వా
రినిఁ గనిపెట్టియుండఁదగు లేనియెడన్ హితులై నరీతిగా
ననునయమొప్పగా నభినయం బొనరించుచు, వైరివర్గముం
దునుమగలారు సుమ్ము యదనున్ గ్రహియించుచు నమ్మకంబునన్.

ఆంజనేయుఁడు శేషశాయిని జూచుట

ఉ. వానరరాజునాజ్ఞ మెయి వాయుసుతుం డట కేగనెంచి, లో
లోనఁ దలంపసాగె, నెటు లొప్పిదమౌనని వారిఁ జేర, వా
రౌననురీతిఁ బల్కదగు నంచని యెంచుచు, మారువేషముం
బూనుచు వారిఁ జేరె వటువోయన, బ్రాహ్మణవేషధారియై. 67

ఉ. మూయుచు యోజనంబెఱుచి మూయుచుఁ గన్నుల విప్పునంతలో
వాయుసుతుం డటం గనఁడు వారల, మానవరూపవేషముల్
మాయముగా, నపూర్వగతి మాపతినిం గనె శేషశాయియౌ
సాయుధధారినిన్ విపులసారసనేత్రుని సత్కృపాపరున్. 68

ఆ.వె శంఖుచక్రధారి శౌరి ముకుందుని
వనచరోత్తముండు గనుచుఁ దృటిలో
విస్మయంబుఁ గాంచి వినతుఁడై, ఆత్మలో
ధన్యజీవిగాగఁ దలఁచునంత. 69

ద్వి. హనుమంతు డచ్చోటఁ గననాయె నరుల
మును గన్న వీరుల ముగ్ధులౌ వారి. 70

ద్వి. ఇది యేమి యద్భుత మిది యెట్టిదొక్కొ
విదితంబు గాదని మదినెంచి యంత. 71

హనుమ రామలక్ష్మణులఁ గలియుట

ఉ. వారల పాదసన్నిధి నవారితభక్తి నమస్కరించి, న
వ్వారలఁ బూజసేసి మృదువాక్యములం బలుకాడఁబూని, ఎ

వ్వారలు మీర లారయ, దివౌకసులోయన నున్న వార లే
కారణ మిందు కాఱడవి గాలిడి వచ్చిరి సుందరాకృతుల్. 72

తే.గీ. మీరు రాజర్షు లనఁదగు వారు, తాప
సోత్తములన నొప్పెడి రూపు లున్న వారు
దేవదేవు లనంబడు దివ్యమూర్తు
లిటకు వచ్చినవిధమేమి ? యెఱుఁగనెంతు. 73

మ. కమనీయాంగములుం గృపాపరములౌ కంజాతులున్ బాహువి
క్రమసూచ్యార్థక చాపధారులగుచుం గర్తవ్య మేమిట్లు రా?
శ్రమవో పంపనదంబుచెంత నిట విశ్రామంబుఁ గైకొందురా
అమలుల్ మీరలు, సౌఖ్య మొందనగు మీరా? వన్యసంచారులా?

తే.గీ. హస్తిహస్తోపమకరంబు లందుఁ దనరు
శక్రచాపనిభంబగు చాపము లవి
శత్రుసూదనులగు ధైర్యశౌర్యయుతులు
మీరలంచని తెల్పు నెవ్వారు మీరు ? 75

ఉ. మీ, మెయి, నీలకాంతుల, సమీకరణంబున ఋష్యమూక మీ
భూమిధరంబు నూత్నరుచిఁ బొంది వినీలముగాఁగనయ్యె, నా
వ్యోమతలంబునుండి దిగి భూమికి వచ్చిన నీలశోభపెం
పే, మహిఁ బంపనీరముల నింపెడి మీ రిట నుంటచే నహో ! 76

మ. సరపుల్, గొండలు నబ్ధులుం గల యిలన్ సర్వంబు రక్షించువా
రరయన్ మీరలు గాగఁ దోచెడిని, దివ్యాస్త్రుల్ మహాస్త్రుల్ వనిన్
దిరుగాడన్ గత మేమి? మిమ్ముఁ గనఁ గీర్తింపం దలంపుట్టె, ఎ
వ్వరివారల్ గజసింహసాదృశు లహో వన్యప్రదేశార్హులే ! 77

ఉ. లీలగ మానుషాకృతి వరించి చరించుచు, భక్తకోటులం
బాలనసేసి భూభరము వాపఁగ వచ్చిన లోకకర్తలా ?

ఏలఁ జరించువా రటవి నీగతి ఋక్షతియవేష మూని, ఏ
కాలమునన్ సమస్తజనకాండహృదంతరసీమ నుండరే. 78

ఉ. అందము చిందులాడెడి మహామణిభూషణముల్ ధరింపనో
కందునిబోలు నాకృతుల కాయములా యిటు, తూణబాణముల్
బొందుట ? జీవసంతతులు మోదముబీడి భయంబుసెంద నో
సుందరులార ? మీజటలు చూడఁగ వింతయె కొల్పుచుండెగా.

హనుమంతుడు తన కథఁ దెలుపుట

కం. అనుచున్ వినుతించెడి, ఆ
హనుమంతునితోడ మాటలాడక నల్లే
వినుచుండినవారలఁ గని
యనసాఁగెను స్వీయవిషయమంతయు, నంతన్. 80

ద్వి. మారాడరే యొక్కమాఱైనఁగాని
ధీరాత్ములౌవారి తీరొక్కో యిద్ది ! 81

ద్వి. కని మిమ్ము వచ్చితిఁ గాంక్షించి మిమ్ము
చనువుగానేమేమొ యనియుంటి నేను. 82

ద్వి. అన్నయే రాజ్యంబు నపహరింపంగ
చెన్నుఱి యీయద్రి నున్నట్టివాఁడు. 83

ద్వి. కీశేశుఁ డతఁడు సుగ్రీవుఁడనువాఁడు
లేశ మధర్మంబు లేనట్టివాఁడు. 84

ద్వి. వానికి సచివుండ వాయుపుత్రుండ
కానలో దిరిగెడి కామరూపుండ. 85

ద్వి. హనుమంతుఁ డనువాడఁ ననుఁ బంపె రాజు
వని మిమ్ము మా జోడు గాంచునంతటనె. 86

ద్వి. మీతోడ సఖ్య మిమ్మెయి నెఱుపంగ
ప్రీతిఁ బంపఁగ వటురీతి వచ్చితిని. 87

ఆ.వె. వాక్యకుశలుఁడైన వానరశ్రేష్ఠుండు
వాయుపుత్రుఁ డిటుగ పల్కఁ యూర
కుండె, నంత రాముఁ డొప్పిదముగ ననుఁ
లక్ష్మణుని గనుచు విలక్షణముగ. 88

రాముఁడు హనుమ గుణగణములు వివరించుట

కం. ఏరినిఁ గనవచ్చితిమో
వారే యిచ్చటకురాగ వారలహితం
బారయనో లక్ష్మణ, యీ
మారుతసుతుతోడ మారుమాటాడఁదగున్. 89

తే.గీ. ఈతఁ డాచార్యలక్షణోపేతుఁ డరయ
ఋగ్యజుస్సామవేదంబు లెఱిఁగియుండు
నధికరించియుండఁగనోపు వ్యాకరణము
సరసవచనంబులను బల్కఁ సంస్కృతంబు. 90

ఆ.వె. హావభావసరణి యంతయు స్వచ్ఛమై
చెలఁగుచుండె వికృతచేష్ట లేక
హృదయ మపహరించువిధమునఁ గల్యాణ
గుణకరంబునైనఫణితిఁ బలికె. 91

ఉ. ఈతఁడు పండితోత్తముఁ, డహీనబలుండును వాక్యకోవిదుం
డీతఁడు మూఁడువేదముల నెంతయు నేర్చినవాఁడు, గాఁగ నా
కీతఁడు దోచుచుండె, వినఁ నింపుగ, దోష మొకింతలేని, యీ
రీతిగ మాటలాడగలఁ డీ కడు వ్యాకరణంబు నేర్వకే. 92

కం మిక్కిలిసామర్థ్యముతో
నెక్కువతక్కువయు లేక, యీతఁడు పల్కున్
జక్కనిదూత, యిటుండఁగఁ
జక్కబడని కార్య మున్నె సరవిగ నెందున్. 93

తే.గీ. కీశ,పతి మహా,త్ముండు సుగ్రీవుఁ డతనిఁ
జూడఁ గాంక్షించుచుంటిని వాఁడె వచ్చె
ఈతఁ డాంజనేయుండు విహితగుణుండు
శాస్త్రవిదుఁడు, నేర్పరి, రాజసచివుఁ డరయ. 94

చం. పలికినమాటల న్నిట రవంతయు దోషము దొర్లలేదు, హ
ద్దుల జవదాటకుండగ మృదూక్తులఁ బల్కుచునున్న వాఁడు, కో
తుల యెకిమీనిమంత్రి మనతోఁ దలపోయుచునుండె మైత్రినీ
యలఘుగుణాఢ్యుతోడఁ బలుకాడఁగనౌగద లక్ష్మణా యికన్.

లక్ష్మణుఁడు - ఆంజనేయుఁడు

ద్వి. అన్నమాటల విని యా లక్ష్మణుండు
మన్ననతో హనుమంతుని గాంచి. 96

తే.గీ. ఆ మహాత్ముఁ బ్లవగపతి నతులగుణుని
వెదకుచున్నాము, మేము నీవిపినమందు
కపికులేశ్వరుఁ జూడ నా కాంక్ష గలదు
నీ వనిసరితి సఖ్యంబు నెఱపుమయ్య. 97

ద్వి. అని లక్ష్మణుండన హనుమంతుఁ డంతఁ
గనె మోదమును బని కాఁగల దంచు. 98

చం. తన పని దీరునం చని ముదావహుఁడౌచు, వినంగ లక్ష్మణున్
హనుమ నలంచె వీరిరువు రారయఁ గొండొక కార్యభారముం
గని మనువారు కీశపతి కార్యము దీర్చెడివారు, సఖ్యతం
బనివడుటన్ బరస్పరము భావ్యము సఖ్యము వీరి కిత్తఱిన్. 99

కం. వీరలు నేదియొ పని గల
వారలు సుగ్రీవుమైత్రి వాంఛించుచు ను
న్నారు పరస్పరసఖ్యము
వీరికిఁ దగు నిప్పు డొప్పు వీరల నెఱుఁగన్. 100

చం. అని తలపోయుచున్ మది ముదావహుఁడై హనుమంతుఁ
డంతఁ బ
లెక్కను రఘురాముఁ జూచి, కనలే దిటువంటి భయంకరస్థలిన్
బనివడు మిమ్ముబోటులనవారిత దివ్యపరాక్రమోన్నతిం
గననగు మిరలేరు వినఁగానగునం చని కోర్కె పుట్టెడిన్. 101

తే.గీ. హనుమవాక్యంబు రాఘవుం డాలకించి
సోదరుని ప్రేరణముసేయ సాదరమున
లక్ష్మణుం డాడఁదొడఁగె విలక్షణముగ
దండక వసించు రాఘవధర్మగాథ. 102

లక్ష్మణుఁడు వనవాసకథఁ దెల్పుట

చం. దశరథు జ్యేష్ఠసూనుఁడు సదా మహితాత్ముఁడు రామచంద్రుడన్
యశము గడించియుండె శరణాగతరక్షణదక్షుఁ డీతఁడే
విశదపరాక్రమాన్వితుఁడు వీరుఁడు, ధీరుఁడు, తండ్రియానకున్
వశుఁడు గుణోత్తముండు పరిపాలన మూనఁగ నున్న వాఁడిలన్

తే.గీ. దశరథనృపుండు రారా జుదారగుణుఁడు
రాజరాజయ్య యజ్ఞకర్మల నొనర్చి
వితరణంబునఁ బేర్కొన్న విమలయశుఁడు
ప్రజలహిత మెంచి పాలించు రా జతండు. 104

తే.గీ. శరణుఁగొను, సర్వభూతరక్షకు డితండు
రాజలక్షణసంపద్విరాజితుండు
నయ్య వనవాస మొనరింప ననుజుఁ గూడి
రాజ్యము త్యజించి వనిఁ జొచ్చె రామతోడ. 105

తే.గీ. రాముఁ డను సర్వలోకాభిరాముఁ డితఁడు
జానకీదేవి యాతని సతియు, వనికి
భర్తవెనువెంట వచ్చి యపహరణంబు
సేయఁబడె నొక రాక్షసుఁ జేత నడవి. 106

తే.గీ. సర్వలక్షణసద్గుణసంక్రయుండు
సకలభూతహితాత్ముండు సతము మేలు
మఱువలేని లోకత్రయీమాన్యుఁ డీతఁ
డగుట, దాసుండ నైతినే నతని కిచట
రామదాసుండ నాపేరు లక్ష్మణుండు. 107

తే గీ. మేము లేనట్టితఱిఁ జూచి రాముసతిని
అపహరించిన, రక్కసుఁ డతఁ డెవండొ
తెలిసికొనఁ గోరువారము, తెలియఁజెప్పు
వాఁడు సుగ్రీవుఁ డని విని వచ్చితి మిటు. 108

తే.గీ. శాపవశుఁడు కబంధుండు శాప ముడిగి
స్వర్గ మారోహణము సేయు సమయమందు
రాముసతిజాడఁ దెల్పగలండు వాన
రాధిపుండగు సుగ్రీవుఁ డనుచుఁ బలికె. 109

తే.గీ. రామదర్శనమాత్ర స్వర్గంబుఁ గనిన
రక్కసునిమాటచే వానరపతిఁ గాంచఁ
బనిఁ గలిగియుంటి, మీ. కార్యభారము గన
నీవ తగువాఁడవో. అంజనేయ? మంత్రి? 110

తే.గీ. ఇది యథార్థంబు సెప్పితి, నెల్లగాథ
లక్ష్మణుండను దమ్ముండ రాఘవునకు
నిరువురము మేము సుగ్రీవుశరణుఁజొచ్చి
వచ్చితిమి, నీవ యడుగుటఁ బల్కియుంటి. 111

తే.గీ. దానవీరుఁడన, ధనము దాన మిచ్చి
అసదృశయశంబు నార్జించినట్టివాఁడు
లోకనాథుండు తా నయ్యు మీకపివరు
నాధునిగ నుండఁగోరుచున్నాఁ డితండు. 112

తే.గీ. దశరథుఁడు శరణాగతత్రాణపరుఁడు
ధర్మవత్సలుఁ డాతని తనయుఁడయ్యుఁ

దానె శరణార్థి రక్షణతత్పరుండు
నయ్య, సుగ్రీవుశరణమం చనెడి నేఁడు. 113

తే.గీ. సర్వలోకశరణ్యుఁడై సర్వజగతి
రక్షకుండగు నాయన్న రాఘవుండె
కపికులేశ్వరు సుగ్రీవుకడకు వచ్చె
శరణమం చని యాతనిశరణముఁ గన. 114

చం. ఎవని యనుగ్రహంబునకు నెల్లప్రజల్ గడు వేచియుందురో ?
ఎవని ప్రసాద మబ్బుఁగ, నభీప్సితముల్ ఫలియించుచుండునో?
ఎవఁ డినవంశజాతుఁడు మహీశుఁ డపూర్వమహత్మ్ఁ డట్టి, రా
ఘవుఁ డిటు వచ్చి కీశతతికాంతుని గోరు ప్రసాద మర్థియై. 115

తే.గీ. ఆర్తిలోఁ బడి సుగ్రీవు నాశ్రయించు
రాఘవుఁడు ప్రసాదార్థి, మీరాజు వల్లె
యనుచె యన నశ్రుధార రామానుజుండు
హనుమ యాతని కనియె నయంబు మీర. 116

హనుమంతుఁడు సుగ్రీవుగాథ దెలుపుట

ఉ. మీరలు బుద్ధిమంతులరు మీరలు క్రోధములేనివారు మి
మ్మారయ వానరేంద్రుఁ డిట కాగమనం బొనరింపనెంచెగా
మీరె లభించియుండుట నమేయపురాకృతపుణ్య మబ్బె నీ
తీరున మిమ్ముఁ జూచెడి యదృష్టము పట్టెను గ్రోతిఱేనికిన్. 117

తే.గీ. అన్నయగు వాలి తనసతి నపహరించి
రాజ్యమునసుండి తఱుమ మారాజుగూడ
వననివాసిగ నుండె నీ ప్రక్కకొండ
నినసు,తుఁడు నేను మీవారమే, నిజంబు. 118

ద్వి. కీశులతోఁ గూడి కీశాధిపుండు
ఆశాంతపర్యంత మా సీత వెదకు. 119

కం. క్రోతుల బలగముతోడన్
మీతో సహకరించు కీశ మేదినిపతియున్
నాతో రాఁదగు, నేఁ, మి
మ్మా తపనునిసూ,నుఁ జేర్తు నతిరయ మొప్పన్. 120

ఉ. మూపున నెక్కిరండు రఘుపుంగవులారా? ఋణంబులోన, నే
నోపుదు మిమ్ము కీశపతియొద్దకుఁ జేర్చ, సమీపమందె, మా
భూపతి యీగిరిం గలఁడు మోదముతో మిముఁ గొల్చు
వాఁడు, మీ
మీపనియెల్లఁ దీరు నిక మిత్రులుగా నగుచుంట నిర్వురున్. 121

రామలక్ష్మణులు ప్రసన్నులగుట

చం. అని పవనాత్మజుండన, ముదావహుఁడౌచు సుమిత్రసూతి ఆ
హనుమకు దూతకున్ సలుపునట్టి సపర్యల సల్పి, భాను పు
త్రునకును గార్యముండె మనతోఁ గృతకృత్యుల మింక,
వాయునం
దనుఁడు ప్రసన్నుఁ డీతఁడు, ఋతంబె వచించెడివా డటం చనెన్.

కం. హనుమంతుని వాక్యము ముద
మున విని లక్ష్మణుఁడు రాము మోముం గని, యీ
తని నమ్మగదగు మన మిక
నని, సుగ్రీవుకడ కేగనగునం చనియెన్. 123

సమాప్తము.

ఆశ్వాసాంతపద్యములు

మ. పదజాలంబుల కీర్తిసేయుచును నిన్ భాషింపఁగా నాభాష చా
లదు, వేదంబు,లవాచ్యుఁ డంచనఁగ నేలా నిన్వచింపంగనౌ
యిదికాదంచు సదా సుభక్తిమెయి నిన్నే యుంతు నానెమ్మదిన్
సదయా? నీదుపదాశ్రితుండ,యిక నన్ సాకంగ రా రాఘవా?

చం. అదను గ్రహించి పిల్వవలెనందువ? నీస్మరణంబె యెప్పుడున్
ముద మొసగూర్చు, నాకితరముం దలపెట్టెడి మాట లేదె, కా
దది యని పల్క నేరవుగదా కృపఁ జూపుటయందు; భక్తు లా
పద నిను బిల్వ, వారల, విపత్తులఁ బాపవె నీవు రాఘవా? 125

ఇది శ్రీ గోవిందరామాయణమున

ధార్మికరాముఁడను కావ్యంబునఁ

దాక్షిణ్యాశ్వాసము

సమాప్తము.

శ్రీరామాయ నమః

శ్రీ గోవింద రామాయణము

ప్రతిజ్ఞాశ్వాసము

కం. మాయానటకుఁడవగు నీ
మాయాంతముఁ గాంచనౌనె మౌనికి దక్కన్
గాయంబూనిన నిన్గను,
నా యోగీశ్వరుఁ డొకండె యంబుజనయనా, 1

రామసుగ్రీవ సమావేశము

ఉ. ఆ పవనాత్మజుం డపుడె యారఘువర్యుల, రాములక్ష్మణున్
వీపున దాల్చి వీడి వటువేషము, డించి గిరీంద్రమందునం
బాపవినాశనప్రథిత పాదరజంబు ధరించియుండుటన్
మూపున, ధన్యజీవిగ, నపూర్వముదంబును గాంచె నెమ్మదిన్ 2

ఆ.వె. శేషు, గూడియున్న శేషశాయికి నేడు
వాహనంబ యగుట పరమసుకృతి
పూర్వజన్మల కృతపుణ్యఫలం బని
హనుమ దలఁచి కాంచె నర్కసుతుని. 3

ద్వి. ఆచార్యుఁ డుపదేశ మందించురీతిఁ
దోచంగ సుగ్రీవుతోఁ జెప్పె హనుమ. 4

ద్వి. పరమాత్మ విడి దుఃఖపరమైన జీవిఁ
దరిఁ జేర్పఁ బరమాత్మతత్వంబుఁ దెలుప. 5

ద్వి. జరిగినదియు రాముఁ డరుగుదెంచుటయు
గిరియందుఁ గలవాని దరిఁజేరునటుగ. 6

ద్వి. ఇక్ష్వాకుకులజాతుఁ డీ రామవిభుఁడు
రక్షింపదగుఁ డీ రామవిభుండు. 7

ద్వి. సత్యవిక్రముఁడు దశరథసుతుండు
నిత్యధర్మరతుఁడు నియమవిదుండు. 8

ద్వి. గురునాజ్ఞఁ జాలించి ఘోరమౌ వనిని
దిరుగాడు సోదరుఁ డరుగంగ, వెంట. 9

ద్వి. తనవెంట వచ్చిన వని నున్నసతినిఁ
గొనిపోవ రావణుఁ డను రక్కసుండు. 10

ద్వి. వెతకుచు సతి. నిను వేడఁగా శరణు
అతులవీరుం డిట కరిగినవాఁడు. 11

ద్వి. శ్రీరామచంద్రుండు సేరి నిన్నిపుడు
గోరు నీసఖ్యతఁ గోమలి వెదుక. 12

తే.గీ. హనుమ నుడి వించు సుగ్రీవు డంత భయము
విడిచి సుందరమానుషవేష మూని
రాఘవుని గాంచి పలుకాడు రాజు వీవ
వానరస్నేహమును గోరువాఁడ వొక్కొ ! 13

మ. వినినాడన్ హనుమంతునోటను భవద్వృత్తాంతమున్ సర్వమున్
గనియుంటిన్ నిను సర్వవత్సలుని లోకారాధ్యునిన్ రాఘవున్
మనియుందున్ మిముఁగూడి; సఖ్యమొనరింపంజూతువే కోతితో?
నినవంశోద్భవరాజనందనుఁడవై యీ సఖ్య మర్థింతువే ? 14

రామసుగ్రీవుల మైత్రి

చం. కర మిదె చాపుచుంటి నిక గష్టము సౌఖ్యమొ యేది వచ్చినన్
స్థిరమగు మైత్రి వీడనని చెప్పుము, నా కరమూను మింక, దా
శరథి ? త్వదీయదర్శనము సర్వసుఖప్రదమంచు నెంతు, నీ
కరము గ్రహింపుమీ పరమకారుణికాగ్రణి ! రాజనందనా! 15

తే.గీ. అనుచుఁ జేయిఁ జాపంగ, రవ్యాత్మజుండు
రాముఁ డా యినసూనకరంబుఁ బట్టి
కరము ప్రీతిని నాతనిఁ గౌఁగిలించి
తనివె, స్థిరసఖ్యమును విశదంబుసేయ. 16

తే.గీ. అంత నిజరూపుఁ బూనిన హనుమ యచట
నరణుల మథించి పావకుం డంటుకొనఁగ
దాని రామసుగ్రీవులదఱికిఁ దెచ్చి
వారినడుమ నిడుటయు నవ్వార లగ్ని. 17

తే గీ. కంతటఁ బ్రదక్షిణముఁజేసి యగ్నిసాక్షి
గాఁగ సఖ్యంబు సలిపి ముఖంబు లలరఁ
బరమసంతోషమును బొంది వానరపతి
పలికె రాఘవుతోడుతఁ బరమమైత్రి. 18

కం. ఇరువుర సుఖదుఃఖంబు లొ
కరి వింకొకరివిగ నుండఁగలవార మికన్
స్థిరమగు స్నేహంబుకతనఁ
వరలెడి మనమే, జయింప వైరుల సులువౌ. 19

తే.గీ. అనుచు, బత్రపుష్పంబుల నలరుచున్న
పెద్దదగు మద్దికొమ్మను విరిచితెచ్చి
రాఘవున కాసనంబిడి రాముచెంతఁ
దాను నాసీనుఁడై యుండె వానరపతి. 20

తే.గీ. అంతఁ జందనతరుశాఖ హనుమ దెచ్చి
పీఠముగ, లక్ష్మణున కిచ్చె ప్రియ మెలర్ప
సూర్యతనయుండు, రాముని జూచి యంత
మధురగతి స్వీయచరితము మాటలాడె. 21

సుగ్రీవుఁడు వాలినిఁ జంపఁగోరుట

ఉ. ఆలిని రాజ్యముం గొని భయాస్పదుఁడౌట సహోదరుండు, నే
కాలముఁబుచ్చుచుంటి నిటు కాఱడవిన్ వసియించుచుండి, ఆ
వాలిభయంబు నాకుడుపవా? యభయం బిడి యోమహాత్మ, నే
జాలఁ గృతజ్ఞతన్ మనఁగఁజాలుదు నీయెడ నమ్ముమీ సఖా?

ఉ. ఏ వచియించుచుంటి నిదె యింకఁ ద్వదీయసహోదరుండు, సు
గ్రీవ ? లయించు, వాఁడెటు సుఖంపఁగనోచు నధర్మశీలియై

నే వధియింతు వాని, సఖునిన్ విడ మిత్రునికార్యమూనఁగా
నావిధి, ధర్మతత్పరత నా కగు సంతతరాజధర్మమే. 23

తే.గీ. కృష్ణసర్పమువలె నతితీక్ష్ణమైన
నా విశిఖములు వాలిప్రాణములఁ గొనవె
ఇంద్రుపజ్ఞాయుధంబున నిలనుఁ గూలు
పర్వతమురీతిఁ బడఁడె యవ్వాలి నేల. 24

ద్వి. ఇనకులదీపకుం డిటు లనునంత
వినుచు సుగ్రీవుండు వినయానఁ బలుకు. 25

ఉ. ఈ వొనరింపలేని పని యేది ? మహాత్మ ! నృసింహ ? రాఘవా
భూవలయంబురక్షణముఁ బూనినవాఁడవు నీవెకా సదా !
నీ వభయం బొసంగుటను నే సతిఁ బొందఁగలాఁడ, రాజ్యమున్
నా వశ మౌట, తథ్యము వినాశన మొందఁడె వాలియున్ వెసన్.

ఉ. ఓ నరదేవ ? యీ హనుమ యుత్తముఁడై న మదీయమంత్రి, నా
తో, నసె, నీ వరణ్యమునఁ దోడును గూడి చరించుహేతువున్
జానకి నొంటిగాఁ గని, నిశాచరుఁ డంత హరించె నామె, నీ
కాననమందు నంచు, విడఁగాఁదగు సీతనిమిత్త మార్తినిన్.

ఉ. ముచ్చిలి వేదముల్ వనధి మున్గి చరించెడి దైత్యు మత్స్యమై
చొచ్చి సముద్రమున్ వెదకి స్రుక్కఁగఁజేసి, గ్రహించె వేదమున్
లచ్చిమగండు, మున్నటుగ రాఘవ ? నీదు సతీలలామ, నే
దెచ్చెద, నిచ్చెదన్ రఘుపతీ విడు సీతనిమిత్త మార్తినిన్. 28

తే.గీ. తెత్తు నిచ్చెద సీత నెందేని వెదకి
ఆ రసాస్థలి, లేక నభోంతరంబు
నం దెచట వర్తిలెఁగాక నామెఁ దెత్తు
దథ్య మీమాట, నే మాటఁ దప్ప నెపుడు. 29

తే.గీ. సీత విషకృతభక్ష్యమే చెనఁటికైన
ఇంద్రుఁ డాది సురాసురు లెవరుగాని
తినఁగఁజాలరు జీర్ణించుకొనఁగలేరు
సీత, వారల మృత్యువై చెలఁగఁ దొక్కొ ? 30

సుగ్రీవుఁడు సీతనగలనుఁ జూపుట

మ. కనియుంటిన్ వసుధాత్మజన్ గగనమార్గంబందునం బోవుదా
నిని రాత్రించరు సంకసీమ గలదానిన్, "రామ,హా,రామ"యం
చును,హాలత్కృణయంచు వెక్కివిలపించున్ దాని,దైత్యుండు వెం
టను గొంపోయెడిదాని, నావనిత, రూఢమ్మయ్యె సీతమ్మగాన్.

తే.గీ. విపినమార్గాన గగనాన వెడలునామె
యుత్తరీయంబు దీసి యందుంచి నగల
మూటఁ గట్టి విసరె యిట భూమిఁ బడఁగ
శోక మాలించి మే మామెఁ జూచునంత. 32

తే.గీ. కొండపై నుండి విసరిన గుడ్డమూట
కొండకొన నేను మంత్రులఁ గూడియుండఁ
బడియె నాముందు, నద్దానిఁ బదిలపఱచి
యించితి నది గుర్తింతువా యుర్వినాథ! 33

మ. అనునంతం దడిఁబెట్టుచుం గనుల దుఃఖాక్రాంతుఁడై తెమ్మనెన్
గన; సుగ్రీవుఁడు దెచ్చియిచ్చె నగలన్ గాంచున్ ధరాజాత దే
యని గుర్తించుచు, నుత్తరీయము,ప్రియా! హాయంచు నేడ్చున్ బిలం
బున రోషించి వసించు సర్పముగతిన్ భూలోకనాథుం డహో!

తే.గీ. ఉత్తరీయంబు హృదయాన నుంచికొనుచు
నాభరణములఁ గాంచుచు నార్తిఁబడును
లక్ష్మణా! చూడు మనుచుండ లక్ష్మణుండు
మాఱుమాటాడనేరక మాఱుఁబలుకు. 35

ఉ. నె నెటు గుర్తుపట్టగల నీసతి యాభరణమ్ములన్ సదా
జానకిపాదపద్మముల సన్నిధినే కనియుంటిఁగాని, నే
నానన మెన్నడుం గనమి యా మణికుండలనూపురాదులం
గానను, నందె లాయమవె కాళ్ళకు మ్రొక్కుట గుర్తుపట్టితిన్.

ఉ. దీనజనావనుండు, కడు ధీరుఁడు రాఘవు డంత పల్కఁ, నా
భానుకుమారకుం బ్లవగపాలకుఁ గాంచుచు నాసతిం బ్రియన్

జానకినిన్ హరించిన నిశాచరుఁ డేడకుఁ బోయె, సీతతోన్
వాని, నివాస మేది తెలుప న్నినుఁ గోరెద వానరాధిపా? 37

తే.గీ. ఎవని యపకృతి నెంచి నే నెల్లయసుర
తతి వినాశన మొందింపఁదలఁచినానొ!
ఆతఁ డెవ్వాఁడొ! యెచ్చట నతఁడు గలఁడొ!
చెప్పు మాతని నిప్పుడే చేర్తు యముని. 38

సుగ్రీవుని ప్రతిజ్ఞ

తే.గీ. ప్లవగపతి హస్తముల, మోడ్చి పరమభక్తి
నమ్రుఁడై తడబడు నిస్వనంబు గదుర
రావణుని వాసభూమిబలంబు లెఱుఁగ
నంచు విన్నప మొనరించు నక్రుధార. 39

ఉ. నమ్ముము నాప్రతిజ్ఞ భువనత్రయి నెచ్చట సీత యున్న, నా
యమ్మను దెచ్చి యిత్తు రిపు నాహవమందు జయించి, నీకు, దీ
నమ్మును లాఘవంబుదగునా? నినుబోలినవార లిట్లు దుఃఖమ్మును జెందరాదు సుముఖంబున, దేజముబాయకుండుమీ. 40

ఉ. చేసెద నెల్లయత్నములఁ జెచ్చెర జానకి నీవు గూడఁగా,
గాసిలఁ జెల్ల దిట్లు! బలగంబులఁజేనిగ నేకరించి నే
నాసురుఁ జంపెదన్, నిను సుఖావహుఁ జేసెద, నీవు ధైర్యమున్
వాసియు పన్నెయున్, మఱతువయ్య! భవాదృశరీతిగా దిటుల్.

ఉ. ఏను మదీయభార్య హరియింపఁబడన్ వ్యసనంబుఁ బొందితిన్
గాని త్యజింప ధైర్యమును గాసిలలే దిటు. ప్రాకృతుండ, నే
వానరుఁడన్ భవాదృశులు పండితులై బహుశాస్త్రవేత్తలై
పూనుదురే యిటుల్ వ్యసనమున్ విడి దుఃఖము, పొందుమీ
ధృతిన్.

తే.గీ. నే హితోపదేశము సేయనేర నీకు
హితునివలెఁ జెప్పుచుంటి స్నేహితము నెంచి
దేశకాలాల గుర్తించి తేజు విడక
వీడ రెప్పుడు ధైర్యంబు వీరవరులు. 43

తే.గీ. ఎక్కుడగు ధైర్య మేవేళ దిక్కుగాగ
రాజవర ? దుఃఖమున మున్గరా దెవండుఁ
బ్రాణసంకట మగునద్ది; పౌరుషంబుఁ
బూని కృతకృత్యుఁడౌను సత్పురుషుఁ డెపుడు. 44

తే.గీ. వినుచు సుగ్రీవుఁ డాడిన విమలహితము
నశ్రుధారలఁ దడిసిన యాననంబుఁ
దుడిచికొనుచు నాతనిని సంతుష్టితోడఁ
గౌఁగిలించెను రాఘవశ్లాఘ్యవిభుండు. 45

తే.గీ. ఆపదలు వచ్చినపు డిట్టి యాప్తుఁ డొకఁడు
లభ్య మౌటయుఁ, జాల దుర్లభముకాదె
నీదు శాంతివచనముల, నే, మదీయ
సహజభావంబులం బొంది శాంతిఁ గంటి. 46

రాముని ప్రతిజ్ఞ

ఉ. నేనును నీవు నిర్వురము నెయ్యమునన్ మనువార మేగదా?
నే నిక వాలినిం, దునిమి నెయ్యునికార్యముఁ దీర్తు నీవికన్
గానగ, యత్నమున్ సలుపఁగాఁ దగు, మిత్రునికార్యసిద్ధికై
జానకి యున్న తావును నిశాచరు, కార్యకలాపవాసమున్. 47

తే.గీ. సఖునిపని నిర్వహించుట సఖుని. ధర్మ
మాడితప్పుట నెఱిఁగిన వాఁడఁగాను
వాలి వధియించి, తీర్తు నీపని, సఖుండ
యిదియ శపథంబు, నీకొఱ కే వహింతు. 48

తే.గీ. రాముశపథంబు వినుచు నా ప్లవఁగతతియు
నతని సచివులు విని మోద మంది రెల్ల
మిత్రులకు మధ్యసాఁకి సౌమిత్రిగాగ
వాన రేశుండు రాముండు వలికి రపుడు. 49

తే.గీ. వా రిరువు రిట్లు సఖ్యభావంబుతోడ
సంతసంబునఁ గూడి రేకాంతమందు

కష్టసుఖములఁ బలుకాడఁ గడగిరంత
లక్ష్మణుఁడు తోడునీడయై రాజిలంగ. 50

తే.గీ. రాముని యనుగ్రహం బబ్బ రానిదబ్బి
తనదు పని తీరినటుగనే తలఁపసాగి
ప్రమద మొప్పంగఁ బలుకు నా ప్లవఁగవిభుఁడు
లక్ష్మణుఁడు వినుచుండ సలక్షణముగ. 51

సుగ్రీవుని సంతోషము

ఉ. పూజ్యుఁడనైతి రాఘవుని పొందు కతంబునఁ బొందనౌను, నా
రాజ్యముగూడ, సర్వగుణ రామ? మహాత్మ? మహానుభావ, నా
రాజ్యము మాటయేల? యది రాఁగల దింకఁ, ద్వదీయశక్తిమై
వ్యాజ్యము దీరు నీప్రతిన బాంధవులున్ హితకోటి మెచ్చఁగా. 52

ఉ. నీవ యనుగ్రహించి యిటు నేస్త మొసంగినవాఁడవైతి, న
న్నీవు గ్రహింతు వింక నెటు నెయ్యమునన్ మనఁజాలువాడనో
ఏ వచియింపఁ బాడియగునే, యెటు లాత్మవిధంబుఁ దెల్పనౌ
భావనఁ జేతు నీసుగుణసంతతి సంతత మేను రాఘవా? 53

తే.గీ ధనికుఁడైన లేక నిరుపేదయునుగైన
దుఃఖితుఁడె యైన సుఖియైన దోషియైన
మిత్రునకుసాటి లే డెందు మైత్రికంటెఁ
బరమగతి లేదు విజ్ఞుల కరసిచూడ. 54

ఆ.వె. ధనము, సుఖము, తనువుఁ ద్యాగంబు సేయరే
మహితు లెపుడు మైత్రి మహిమవలన
ప్రేమ సుస్థిరంబు విజ్ఞుల కరయంగఁ
దఱుగులేని ధీరు ధైర్యముగతి. 55

తే.గీ. రామచంద్రుండు వానరరాజునుడుల
వినుచు, సంతుష్టి, "నీమాటలు నిజమ యగు"
ననుచుఁ బలుకాడె సుగ్రీవుఁ గనుచుఁ గూర్మి
విరిఁజాపల సౌమిత్రి ప్రీతి వినెను. 56

ఉ. ఆకులు, బూవులుం గల సుఖాసనమం దుపవిష్టుఁడై నిజ
వ్యాకులముం ద్యజించి రఘువర్యుఁడు సుందరమూర్తి
యుండఁగా
నా కపిరాజు స్వీయకథ నంతయు, రాముఁనిఁ జేరునంతకున్
వాకొనఁబూనె, దాఁ బడెడి బాముల రాఘవుఁ డాలకింపఁగన్.

సుగ్రీవుఁడు రామునకు నిజవృత్తాంతము దెల్పుట

తే.గీ. నేను శోకాభిభూతుండ నీవ వినుము
మిత్రమా ? రాఘవా ? మనమైత్రికతన
విన్నపముసేతు నా బాములన్ని నీకు
ఆర్తులకు గతి నీవయే యగుటవలన. 58

తే.గీ. అగ్ని సాక్షిగ సఖులమై యలరుచుంటఁ
బ్రాణములకన్న మిన్నయై పఱఁగు దీవ
యనుచు శపథంబుసేతు సత్యంబుమీద
నమ్ముమీమాట నెప్పుడు వమ్ముసేయ. 59

తే.గీ. హృదయగతదుఃఖ మాప్తుల కెఱుకసేయ
గొంత శాంతించుఁగాన నా కోతిఱేడు
కడవపోతగఁ గారెడి కంటినీటి
నదుముకొనుచుఁ దుడుచుచు మాటాడలేఁడు. 60

తే.గీ. రామునన్నిధినుండిన ప్లవఁగవిభుఁడు
దుఃఖ మాపుకొనుచు రాముతోడఁ బలుకు
విడిచి నిట్టూర్పులను నా ర్తి వీడి, తుదకు
ధైర్యము వహించి కష్టసంతతుల నన్ని. 61

ఉ. వాలి బలాన్వితుండు ననుఁ బాములపా లొనరించినాడు, నా
యాలి హరించి, రాజ్యరమనంత గ్రహించి స్వరాజ్యసీమలోఁ
గాలిడకుండ నన్దఱుమఁ గాననభూమి, నగాగ్రమందు నే
కాలము వుచ్చుచుంటి నిటఁ గావుము న న్నిక వీరరాఘవా ? 62

తే.గీ. భార్య హరించి హితకోటి బందినుంచి
నన్నుఁ జంపింప యత్నించుచున్న వాఁడు

వాఁడు ననుఁ జంపఁ బంపినవారి నెల్లఁ
నేనె వధియించి బ్రతికితి నిన్నినాళ్లు. 63

తే.గీ. వీరులను మిమ్ము బాణతూణీరధరులఁ
గాంచి వాలి పంపినవారి గాఁగఁ దలఁచి
నేనె స్వయముగ నినుఁ గనఁ బూనలేదు
భీతిలుచుఁ గంపితుఁడనౌచు వెఱపుకతన. 64

తే.గీ. హనుమ మొదలగు నీ మంత్రు లనుదినంబుఁ
గాంచుచుండుటఁ బ్రతుకఁగాఁ గలిగినాఁడ
వాలి జ్యేష్ఠుండు నాకు నవ్వానిచావు
వినినఁగాని శాంతినిఁ బొంద వీరరామ ! 65

తే.గీ. వాలి విఖ్యాతపౌరుషవంతుఁ డరయ
నతఁడె శత్రువుఁ డౌట భయంబు గలిగె
నాతఁడు వధింపఁబడుదాక, నాత్మ, శాంతిఁ
గనదు దుఃఖోపశమనంబుఁ గనదు రామ. 66

తే.గీ. మిత్రుఁడవు నీవ యగుటచే మైత్రి నెంచి
హృదయమును విప్పిచెప్పితి నింతదనుక,
సఖుఁడు దుఃఖితుఁడేగాని సుఖుఁడుగాని
నిత్యమును హితుఁడె గతియ, న్నేహితునకు. 67

చం. అన విని రాఘవుండు ప్లవగాధిపుఁ దెల్పఁగ గోరె నంతఁ ద
మ్మునియెడ నన్న యింత పగఁబూనుకతంబు యథార్థ
మెల్ల యున్
విని, కని, మంచిచెడ్డల, వివేచన మూని, బలాబలాల, వా
లిని వధియించి సౌఖ్యరమ లీలఁగ నిచ్చెదనంచుఁ బల్కుచున్.

తే.గీ. రామబాణా బమోఘంబు ప్లవఁగరాజ !
ఎత్త నొకపట్టు వింటి, నే నెత్తుపట్ల
బలినిఁ గొనకుండ విడువదు బాణ మెపుడు
నిశ్చితార్థంబుఁ జెప్పితి నేను నీకు. 69

తే.గీ. రక్తముడికె నీ కష్టపరంపర విన
వర్షకాలంపు నదుల ప్రవాహముపలె
పొంగిపొరలెడి కోపంబుఁ బొందియుంటి
ధర్మమూనుట తడవు శాత్రవుఁడు చచ్చు. 70

ద్వి. అన విని, వినిపించె నర్కసుతుండు
తన గాథ నెల్ల యథార్థంబుగాగ. 71

తే.గీ. అతఁడు జ్యేష్ఠుఁ డగుటను రాజ్యార్హుఁడాయె
తాతతండ్రుల రాజ్యంబు దా వహించి
పాలనము సేయు వాలికి పరమభృత్యు
రీతి, నెల్లవేళలఁ బ్రవర్తించుచుంటి. 72

తే.గీ. దుందుభిసుతుండు మాయావి దోర్బలుఁడును
వాలియును, స్త్రీనిమిత్తమై వైరు లగుటఁ
బెద్దపెట్టున, బురమెల్ల, దద్దరిలఁగ
నఱచె దైత్యుండు నడిరేయి నాల మూన. 73

తే.గీ. అంత వాలియు బాహుబలాఢ్యుఁ డగుట
రక్కసుని జంప వెడలెఁ దా నొక్కరుండె
యెంత వారించినను విన కింతయేని
శాత్రవుని దాకి సమరంబు సలిపె నంత. 74

తే.గీ. ఓడి పరుగిడుదైత్యుని వీడకుండఁ
దఱిమి, దఱుముచు వెంబడి నరుగు నన్న
యెంటరిగఁ బోవనొల్లక జంటగాఁగ
నరిగియుంటిని తోడ్పడ నతని కపుడు. 75

చం. పరువిడిపోయి, పోయి యొకపట్టు తృణావృతమౌ బిలంబునం
జొరబడ రాక్షసుం డతని ప్రుక్కఁగఁజేయఁగ వెంటనంటి, తా
నరి వధియించివచ్చువఱ కచ్చట నుండ విధించె నాకు, నా
సురుఁ, దనుమాడు నగ్రజుని జూడఁగనుంటి బిలంబు
గాయుచున్. 76

తే.గీ. అన్న తోడుత వివరంబునందుఁ జొరఁగ
నుండ వారించి నను, నొకరుండె చనియె
నాజ్ఞ నిడి, కాయఁగ బిలంబు, నల్లె యుంటి
వత్సరం బొండు, నాతఁడు వచ్చునంచు. 77

కం. ఒక యే డటులుండఁగఁ గొం
డొకనాడు బిలంబునుండి యుర్వికిఁ జాఁపెన్
దుకతుకమను ఫేనంబున
నకటా ! రక్తప్రవాహ మరుణముగాఁగన్. 78

తే.గీ. అన్న యేమయ్యెనో యను నార్తిఁ దగిలి
యుడుకునెత్తురుఁ గాంచుచు నున్న యంత
అసురగర్జన అపజయ మందినట్టి
వాలియఱుపుగ విని భయావహుఁడనైతి. 79

తే.గీ. అన్న మరణంబు నిశ్చయ మంచు నెంచి
దుఃఖితుఁడ నౌచుఁ బెనుబండతోడ బిలము
మూసి, జలతర్పణముఁ జేసి పురము సేర
సచివు లీ కథ విని వాలి చచ్చెననుచు. 80

ఆ.వె నిశ్చయించి నన్ను నియమింప రాజుగ
రాజ్య మేలుచుండ రామ ? వాలి
వైరిఁ జంపి పురముఁ జేరె మరల
వానిదాసుండ,గా, మన బూనినాఁడ. 81

ఉ. వచ్చినయంత వాలిపదపద్మములం బ్రణమిల్లినాఁడ, నే
పొచ్చెములేని నిండుమనముంగొని, కాని, గ్రహింప,డాయె,నా
అచ్చపుప్రేమమీర వినయంబున నేను కిరీటధారినై
సచ్చరితా యటంచు పద సన్నిధినుంచి శిరంబు మ్రొక్కితిన్.

తే.గీ వత్సరం బొండు గడిచె వివరముఖంబు
రక్తవాహిని గని నీవు రామిఁజేసి
హతుఁడవైతివి యని యెంచి యార్తిఁ దగిలి
బిలముఖంబున నుంచితి బెద్దరాయి. 83

శా. అన్నా? యెగ్గు దలంప; నీయదియె రాజ్యం బీవు కొమ్మ్మి యిదే
తెన్నుం దప్పవి కింకరుండనె, సుమా దీవింపు, మన్నాథుగా
ని న్నెంతుంగద ! సంతతం బిపుడు లేనిపోని, హేత్వర్థమై
నన్నేలా పరుషంబు లాడెదవు సంతాపంబుఁ గల్గించుచున్. 84

తే.గీ. రాజ్య మేలుట బుద్ధిపూర్వకము గాదు
రాజ్యవైభవ మొందు తలంపు గాదు
రాజు లేమి, యరాజక రాజ్య మగుట
నేను మంత్రులకోర్కె మన్నించియుంటి. 85

తే.గీ. ఇదియ తప్పిదమంచు నీ వెంతువేని
నాథుఁడవు నాకు, ఱమియింపు నాదొసంగు
విసరి వింజామరల్ నీకు ప్రేమమీర
పట్టువాఁడను శ్వేతాతపత్ర మెపుడు. 86

కం. అని యెన్నోవిధములుగా
మనవి యొనర్చితిని నాదుమాట రవంతేన్
వినకొల్లక ద్రోహుఁడ వం
చనుచున్ దూషించె మిత్రు లందఱు విసఁగన్. 87

శా. అన్నా ? నీయదె రాజ్యమంటి, నిదె రాజ్యంబీవె కొమ్మంటి, నే
నెన్నండున్ దొస గొండు లోఁ దలఁప, నీవే నాకు నాథుండవం
చెన్నోరీతుల నంటి, కింకరుఁడ సుమ్మీ యంటి, నీతమ్ముఁనిన్
మన్నింపం దగుదంటిఁ జేసితి ప్రణామంబున్, సభా రాఘవా!

ఉ. తాను బిలంబుఁ జొచ్చినతదాది హితాళికిఁ జెప్పి రక్కసున్
లోన వధింప, ర క్త మటు లోపలనుండి ప్రవాహమౌట, న
ద్దానినెపంబునన్ బిలముద్వారము మూయుట, తన్నుఁ జంపు, నా
భూనిక యంచు, దుష్టమతిఁ బొంది యొనర్చితి నంచు బల్కుచున్. 89

ఉ. ఆలి హరించి న న్దటిమెగా,! యువరాజుగ నున్న నన్ను, నా
వాలి, సహోదరుం డనెడి భ క్తి మెలంగుటచేత, పోరఁగాఁ

జాలినవాఁడనయ్య నగచాట్లను బొందుచునున్న వాఁడ, నే
కాలవిధిం దఁలంచి రఘుకాంతుఁడ ! నీవ యనుగ్రహింపవే? 90

చం. తిరిగి నదీనదంబులను దీర్థములం దిరుగాడి యాతఁ డీ
గిరి దరి రామి, వచ్చునెడఁ గీడగు కారణ ముంటఁజేసి, నే
స్థిరమతి ముష్యమూకమునఁ జేరితి మంత్రిసమన్వితుండ, నీ
నరణిని నిన్నుఁ గాంచితి విశాంపతి నీవ యనుగ్రహింపవే. 91

తే.గీ. పర్వలోకభయంకర ? జగతినాథ !
వీర ? నాయార్తిఁ బోగొట్ట వేడుచుంటి
అర్హమగురీతిఁ గావించి యభయమిమ్ము
నీ. కసాధ్యమ్ము లేదుగా ? నీరజాక్ష ? 92

ద్వి. నా యార్తియే సుమ్ము నీ యార్తి గూడ
జేయంగలట్టిది చేసి చూపింతు. 93

ద్వి. పరదార హరియించి పాపుఁ డావాలి
చిరకాల మెటు లింక జీవింపఁగలఁడు ? 94

ద్వి. వాడు నన్నెదిరింప వచ్చునంతటనె
వీడెడి ప్రాణాల వినుము సుగ్రీవ. 95

ద్వి. దురపిల్లగానేల దుఃఖాబ్ధినుండి
తరియింపఁజేసెద దథ్యంబు నిన్ను. 96

ద్వి. అని బదులాడు రాముని ధర్మపరునిఁ
గనుచుఁ బూజించి యాకపిరాజు బలుకు. 97

ఉ. నీవ యనుగ్రహింపఁగల వేతవు సర్వజగంబునున్, సదా,
నీవె దహింపఁగాఁ గలుగు నేర్పరి వీ జగతిన్ సమస్తమున్
దేవర, శాతసాయకము దివ్య మమోఘము కాని వాలి యా
ధీవరు శక్తియుక్తులను దెల్పెద నెందులకైన మంచిదా. 98

సుగ్రీవుఁడు వాలిబలంబుఁ జెప్పుట

తే.గీ. పశ్చిమోత్తర దక్షిణప్రాగ్దలధుల
కరిగి బ్రహ్మముహూర్తమునందె సంధ్య

వార్చు ననుదినంబున విధిఁ జాయకుండ
నాతఁడు మహాబలాన్వితుఁ డౌటఁ జేసి. 99

ఆ.వె. కొండకొనల కెక్కి కొనగోళ్ల శిఖరాల
విసరి పైకి, పట్టి విఱ్ఱవీఁగు
తనదు బలము చూడ ధాత్రిజనులఁ బీకి
ఒక్కచేత; గర్వ మొందువాఁడు. 100

తే.గీ. దుందుభి మహిషాకారదైత్యుఁడు సహస్ర
నాగబలయుతుండు జలధినాథుఁ జేరి
కలచి రత్నాకరంబును గాలుద్రువ్వి
యుద్ధ మొనరింపఁగోరె బలోద్ధతుండు. 101

చం. జలనిధినాథు డంతట నిశాచరుఁ గాంచచునే దగన్ హిమా
చలుఁ డను బర్వతేంద్రుఁ డల శంకరుమామ యొకండె,
ఆలమున్
సలుపఁగలండు మౌనితతి సంతతవాసులు వానిచెంత, నే
బలుఁడను గాను బోరు సలుపంగ నటంచనె వాడు
వోవగన్ 102

ఉ. రక్కసు డంత వేగ నగరాజము నేరుచు దిక్కులెల్లయుం
బిక్కటిలంగ ఘోష సలిపెన్, విని మానుషరూపధారియై
యక్కసుతో హిమంతుఁ డపు డాలము నూనఁగఁజాల నేను, నీ
వెక్కడ? నేన యెక్కడ? వహింప దురంబు, సహింపఁ
బొమ్మనెన్ 103

తే.గీ. ఆల మొనరింపజాలనం చనుట నీవు
పో రొసంగఁ దలంప, నే ఖీరువులకు
కాని నాతోడ దుర మూనఁగాఁగలట్టి
వీరు వొక్కని దెల్పిన వెడలువాడ. 104

కం. అను నాసురుఁ గని కిష్కిం
ధను గలఁ డొకండు వాలి ధైర్యముతోడన్.

నినుఁ బోరంగలవాఁ డా
తని నెనికిం బిలువఁదగును దైత్యా! నీకున్ 105

ద్వి. అను హిమవంతుని యాలించి యతఁడు
చనియె కిష్కింధకుఁ గననెంచి వాలి. 106

సుగంధి

గుమ్మమందు నిల్చి వాఁడు ఘోషసేసి పిల్చెడిన్
రమ్మురమ్మ వేగ యుద్ధరంగమందు నిల్వఁగన్
వమ్ము సేతు నిప్డె నీదు బాహుళ శక్తినంత నా
కిమ్ము ద్వంద్వయుద్ధ మంచు నెంచి పిల్చె వానినిన్. 107

కం. అని గర్జించుచు దుందుభి
కొనగోళ్లను ద్వారమెల్లఁ గూల్చఁగ బూనెన్
విని యా ధ్వని వానరపతి
వనితాయుక్తుండు వచ్చి వానిని గాంచెన్. 108

మ. వనితల్ రా, వెనువెంట వచ్చితివె! నీ బాహాబలం బెంతయో
కనరా; స్త్రీలను గూడియుండు నిను వీకందాకఁగారాదు, రే
యిని; యీరాత్రి సుఖింపనౌ, తుదిగ, నంతే సాంతమం చెంచి ని
న్ననిఁ బోకార్చెద రేపు ప్రొద్దుపొడువన్ న్యాయం బదే
ధర్మమౌ. 109

తే.గీ. మత్తుఁడగువాని, గాని ప్రమత్తుఁ గాని
నిన్నుఁ బోలిన కాముకు, నిదుర నున్న
వానిఁగాని, నిరాయుధుఁ గాని చంప
భ్రూణహత్యపాపము ననుఁ బొందుకతన. 110

తే.గీ. గడు వొసంగెద నీరాత్రికాల మెల్ల
పోయి, స్వేచ్ఛానుసారంబు పొందు సుఖము
ఉదయమున రమ్ము మరణమ్ము నొందుకతనఁ
జేయఁదగు నన్నిపనులను జేసికొమ్ము. 111

చ. అనవిని వాలి, దుందుభిమహాకాయుఁడన్ హసియించి, స్త్రీ
లను మరలించి పంపి రణరంగమునన్ దుమికెన్ హుటాహుటిన్

జనకుఁడు దేవతాపతి యొసంగిన కాంచనమాలఁ బూని, దై
త్యుని గిరిసన్నిభున్ దురిత దుందుభి కొమ్ములఁ బట్టి
ద్రిప్పుచున్. 112

తే.గీ. కర్ణములు రక్తధారలఁ గార్చునటుగ
నేలఁ బడవైచె నవలీల వాలి వాని
రాక్షసుం డంత భీకరరణ మొనర్చి
యెట్టకేలకు వాలిచేఁ బట్టువడియె. 113

తే.గీ. నింగి కెగురవేయుచుఁ బడ నేలమీద
నామహాకాయు దుందుభి నసువులఁగొని
వాలి యా శవము విసిరిపారవైవ
నద్ది యామడదూరాన నవనిఁ బడియె. 114

తే.గీ. రక్తసిక్తదుందుభిశరీర మటుఁగఁ జని
వాయువేగాన, భూమిపైఁ బడె మతంగు
నాశ్రమముచెంత,రుధిర మా యాశ్రమమునఁ
బడఁగ, మునిమతంగుండు, కోపంబు నొందె. 115

ఆ.వె. ఆశ్రమంబుచెంత నాశవమును గని
యోగదృష్టి వాలియుద్ధ మరసి
ఆశ్రమంబుదరికి నరుగునంతట వాలి
చచ్చునంచు మౌని శాపమిచ్చె. 116

తే.గీ. ఆ కళేబరము పడుట నాశ్రమమున
వృక్షశాఖలు భువిఁ గూలె విఱిగివిఱిగి
రక్త మటఁ జిందుట నపవిత్రంబు నయ్యె
మౌని యయ్యును శపియింప మాను నొక్కొ. 117

ద్వి. తన యాశ్రమంబునఁ దనబిడ్డలవలెఁ
గనుచున్న కోతులఁ గదలిపొమ్మనుట. 118

ద్వి. అవి యెల్ల వే చని యా వాలిఁ జేరి
సవినయంబున మౌని శాపంబుఁ జెప్ప. 119

ద్వి. భయపడి శాపనివారణ మ్మడుగ
రయమున మౌనియాశ్రమమున కేగె. 120

ద్వి. కాని మతంగుండు కరుణించలేదు
వానరాధిపుఁడు శాపభయంబువలన. 121

ద్వి. ఈ తావునకు రామి నే నిట నుంటి
భీతిని వీడుచు స్వేచ్ఛమై యుంటి. 122

ద్వి. చూడుమీ దుందుభి పాడుదేహంబు
వీఁడు కొండకు నీడుజో డగువాఁడు. 123

ద్వి. విసరెగా నొకచేత వీనిని వాలి
అసువు శాసినతోడ నామడ మేర. 124

ద్వి. కను మివే సాలవృక్షమ్ము లేడింటిఁ
దన బాహుబలమున వనచరరాజు. 125

ద్వి. గురిఁజూచి నొకదానిఁ గొట్ట తూ పొకట
చరచర నది దూరి సాలంబులోన. 126

ద్వి. ధరఁ బడె భుజబలదర్పంబు కలిమి
నరయ వా డెంతటి అమితబలుండొ! 127

తే.గీ. వాలి బలమంతఁ జెప్పితి వాని నీవు
యుద్ధమున వధియింపగా నోపవలయు
రామ? యని పల్క, సుగ్రీవరాజు నుడిని
వినుచు సౌమిత్రి చిఱునవ్వు వెడలఁబలుకు. 128

రాముని బలనిరూపణము

ద్వి. ఏపనిఁ జేసి భూమీశ్వరుశక్తిఁ
జూపింపగాఁ గోరుచున్నావు నీవు. 129

తే.గీ. వాలిగొట్టినగతి సప్తసాలవరులఁ
గొట్టఁగలిగిన నీతఁడు దిట్టయె యగు

దుందుభికళేబరం బొక్క- తూపుతోడ
నామడకుమేర విసరిన యంతఁ జాలు. 180

ఆ.వె. అనుచు మాఱుబలికి యదియేమొ చింతించి
పలుకు నిలిపి ప్లవఁగవరుఁడు, గాంచి
రాము, పద్మపదను రక్తవిలోచను
మఱలఁ బలుకదొడఁగె మహితగతిని. 181

ఉ. ఆతని శక్తియుక్తుల ననంతముగాఁ గనియున్న వాఁడనై
చేతము దద్దరిల్ల నిటఁ జేరితిఁ గొండకు, వాఁ డజేయుఁడన్
ఖ్యాతిఁ గలంచుచుండె ననుఁ వీరవరేణ్య ! త్వదీయశక్తి, ము
న్నేతఱిఁగాని చూడమి నొకించుక యేని; భయంబు గొల్పెడిన్.

చం. దొరికితి నీవు మిత్రుఁడవు దోర్బలవంతుఁడ వీ వటంచు, నే
మురియుచునుంటి, నీకు భయముం, గలిగింపఁ దలంపుగాదు, నే
నరమర వీడి, వాలి యరి యద్భుతశక్తులఁ జెప్పియుంటి, నీ
వరయఁగ, నీవు లొజ్జనుచు నాత్మఁ దలంపను మిత్రవత్సలా ?

ఉ. నీ జపమున్ భుజాబలము నీ యపురూపము, నగ్నివోలు, నీ
తేజముఁ దెల్పుచుండె, భవదీయమహోద్భుతశక్తి, వైరి, నీ
వాజి, జయింపఁగాఁ గలుగువాఁడ వటంచని ధైర్యవి
భ్రాజితమూర్తి ? శంకఁ గన లాఘవ మూనఁగలేదు నీయెడన్.

కం. అని సుగ్రీవుఁడు వలుకఁగ
వినియుండుట మున్నె యతని విపులచరిత్రం
బును ధర్మ మరసి రాముం
డనుమానింపఁడు స్వధర్మ మాత్మఁ దలంపన్. 184

సీ. రాజ్యార్హుఁడౌ యువరాజునే యిలు వీడఁ
దఱుముట తొలిదొల్త తప్పిదమ్ము
కట్టినగుడ్డతో గదలి పోపొమ్మని
తఱుముట రెండవ తప్పిదమ్ము.

భార్య నపహరించి పరదేశవాసిగాఁ
దఱుముట మూఁడవ తప్పిదమ్ము
బయటకు నెట్టియుఁ బ్రాణకంటకుఁ డౌట
తగనట్టి నాల్గవ తప్పిదమ్ము

తే.గీ. వాలి వధియింపఁదగినట్టివాడె యనుచు
ధర్మ మారసియుండిన ధాత్రివిభుఁడు
రాఘవుఁడు మందహాసంబు రాజిలంగ
పలుకు సుగ్రీవుఁ గని యంత లలితరీతి. 136

ద్వి. చూడుమీ నాశక్తిఁ జూపింతు నిపుడె
వీడక దుందుభి విసిరివై చెదను. 137

ద్వి. అనుచు పాదాంగుష్ఠమున నెత్తి శవము
చనఁ బదియామడ చయ్యన విసరె. 138

ద్వి. అది గని సుగ్రీవుఁ డంతతోఁ దుష్టి
మదిఁ గనలేదని విదితంబుసేసె. 139

ద్వి. చచ్చినతోడనే చాలదూరంబు
వచ్చిపడ, విసరె నా వాలి నద్దాని. 140

ద్వి. ఎండిన దుందుభి యీ మేను విసర
కండలు లేనట్టి కాయంబు విసర. 141

ద్వి. ఘనమేమి? సాలవృక్షం బొండుఁ గొట్టఁ
దనివియౌనని పల్కె వనచరేశుండు. 142

తే.గీ. ధనువు సంధించి జ్యానినాదంబు సలిపి
కర్ణ పర్యంతమున్ లాగి కార్ముకంబు
విడువుమీ రామ! అయ్యది విగిపోక
సాలవృక్షంబు భేదించుసరణిఁ గాంతు. 143

తే గీ. చూచి యానంద మే నొందఁ జూచువాఁడ
నినుఁ బరీక్షింపఁగాదు, నే నెంతవాఁడ

దినకరజ్యోతిఁ బోలెడి తేజువాఁడ
ఆ హిమాద్రికి నుద్ధియౌనట్టివాఁడ. 144

తే.గీ. ఒట్టు బెట్టెద నిది నమ్ము మోయి రామ
ఓమహాపరాక్రమ, పురుషో త్తముండ
అనుచు సుగ్రీవుఁ డడుగుట వినినయంత
భక్తభక్తుండు సంధించె బాణ మొండు. 145

సుగ్రీవుని సంతృప్తి

తే.గీ. కాంచనాలంకృతంబగు కార్ముకంబు
వీడ నా సాలవృక్షంబు లేడు గూల్చి
కొండ భేదించి భూమిని గ్రుచ్చి శరము
రాఘవుని యంబుపొదిఁ బొంచె రయముతోడ. 146

తే.గీ. దానిఁ గని హస్తముల మోడ్చి వానరాధి
పుండు మూర్ధంబుతోడ రామునకు మ్రొక్కి
కంఠహారంబు, తత్పాదకమలసీమ
వ్రాల సాష్టాంగముగ, భక్తి రాజిలంగ. 147

చం. సమరమునన్ సమర్థుఁడవు సాయుధులై సురలెల్ల వచ్చి యా
లము నొనరింపఁబూనినఁ బరాజితులౌదు రసంశయంబుగా
యమపురిఁ జేరు నేరయిన నాజిని నిన్నెదిరించువారు, గ
ర్వమునఁ జెలంగుచుండు నల వాలియు గిలియు నేలగూలరే 148

తే.గీ. సంతసించితి రాఘవ సమసె యార్తి
ఇంద్రవరుణులఁ బోల్పనౌనేమొ నిన్ను
నీకె సఖుఁడనౌ భాగ్యంబు నాకె యబ్బె
వేగిరము వాలిఁ జంపఁగా వేడువాఁడ. 149

తే.గీ. భక్తవత్సలుఁ డా రామపార్థివుండు
వ్రణతి సల్పుచు శరణన్న ప్లవగపతినిఁ
గౌఁగిటను గ్రుచ్చి కిష్కింధ కేగఁదగును
మనము నే డింకయనె, తమ్ము దినెఱింగి. 150

ద్వి. చేరి కిష్కింధకుఁ జీకు మీవాలి
పోరాడ కాల్దువ్వ బొమ్మ ముందుగనె. 151

ద్వి. అని రాముఁ డనునంత వనచరేశుండు
విని కృతకృత్యుఁడై విధి నెంచి వెడలె. 152

సమాప్తము.

ఆశ్వాసాంత పద్యములు.

కం. దేవా ? సంచితమె ట్లిల
పోవంగలదయ్య నీవు బూనకయున్నన్
దావులఁ దప్పినజీవుల
స్థావరములఁ జేర్పఁగలవు సత్కృపచేతన్ 153

ఆ.వె. వరమపదము జీవి బడయంగఁ జాలక
పుట్టి గిట్టుచుండు బుడమియందు
నట్టివారిగూడ నాదరింతువు గృపఁ
బూర్వకర్మసన న ! పూర్వగతిని 154

ఉ. ని న్నొకమారు గాంచఁగల నిర్మలుఁ డొందును సంచితార్థ, ని
ష్పన్నము; నీసహాయుఁడయి సఖ్యతఁ బొందినవాని సౌఖ్యసం
పన్నత నుగ్గడింపఁగలమా? చలియింపక నిన్నె నమ్ముచో
సన్నుత ? సాధువత్సల ? నిశాచరశిక్షక ? భక్తరక్షకా ? 155

శా. నిన్నున్ నమ్ముచు, నమ్మకుండి పిదపన్ నెమ్మిన్ విసర్జించినం
దెన్నుం జూపెద వట్టివారలకునున్ దేవేశ! నీప్రేముడిం
గన్నంజా లొకయింతయేని,విడువంగాఁజూడ వవ్వారలన్
వెన్నుం దట్టుచు వారియుద్ధరణకై వెంటాడవే రాఘవా? 156

ద్వి. నీ విధ మెట్టిదో నీకెగా, ఎఱుక
జీవు లెఱుంగని చెయిదిగా నీది ! 157

ద్వి. వాక్కుల కందక భక్తుల కెపుడు
దిక్కయి నిల్చెడి దీనబాంధవుఁడ. 158

ఇది శ్రీ గోవిందరామాయణమున
ధార్మిక రాముఁడను గావ్యంబునఁ
ప్రతిజ్ఞాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ గోవింద రామాయణము

ధార్మికరాముఁడు

సత్యపరాక్రమాశ్వాసము

కం. ధర్మాధర్మవిచక్షణ
ధర్మానుష్ఠానపరుఁడ ధార్మికవీరా
కర్మల, తెఱఁ గెఱిఁగిన ఓ
వర్మా ? నిజవంశకీర్తి పర్దిలు రామా ? 1

వాలిసుగ్రీవుల యుద్ధము

ఉ. రాముఁడు లక్ష్మణుండును బురంబు సమీపవనంబునం దరు
స్తోమముమాటునన్ నిలువ సూర్యతనూజుఁడు, పెద్దగొంతుతో
వ్యోమతలంబునిండఁ బెనుబొబ్బలు, వెట్టుచుఁ బిల్వ, వాలి, యు
ద్దామబలుండు వాని విని ద్వంద్వరణమ్మొనరించె నుగ్రుఁ డై. 2

సుగంధి

బిట్టుగాగ నాలమూని వేగ వార లిర్వురున్
దిట్టలాట నొండునొండు దీర్చి తీర్చి ముష్టులన్
గొట్టుకొంచు రొమ్ములందు ఘోష సల్పి, పోరునం
బట్టి మోదుచుండె వాలి బల్మితోడ తమ్మునిన్. 3

మ. సముఁ డై పోరెడివారిఁ గాంచి రఘురాజన్యుండు వారిర్వురం
దమసుగ్రీవుఁ డెవండొ పోల్చుటకు సుంతై నన్ విభేదంబుఁ గా
నమి వాలిం దునుమంగ, బాణమును సంధానింపఁగా లేఁడు, రూ
పమునన్ రేఖల నన్నిటన్ సములుగా వారిద్దఱిం దోచుటన్. 4

ఆ.వె. పోరి పోరి పాగిపోయెను రవిసుతుం
డన్నచేత దెబ్బ లధికమగుట
వెన్నుఁ జూపి వెడలి వేగ, మాతంగుని
వనముఁ జొచ్చె నటకు వాలి రామి. 5

సుగ్రీవుఁడు మరల యుద్ధమున కేగుట

ఆ.వె. రవిసుతుండు పాఱ రాముండు, లక్ష్మణు
హనుమఁగూడి వెడలి యతనిఁ గలిసె
చూచునంత వీరి సుగ్రీవుఁడు తలను
వాల్చి దీనుఁడగుచుఁ బలుకసాగె. 6

ఉ. ఇమ్ముగ నీదుశక్తి నిట నేర్పడఁజూపియు, వమ్ముసేసి, తో
బొమ్మని, యన్నఁ బిల్చి రణ మూనఁగఁ జేసియు, నిట్లొనర్చితో
ఇమ్మెయిఁ జావమోదబడియే మరణించెడిరీతిఁ జేయ లా
భ మ్మదియేమి, నీకొదవె? పార్థివ! యే మిటు నేయఁగా వలెన్.

తే.గీ. సత్యము వచింపవైతివే చంపలేను
వాలినం చని ముందుగఁ బలికియున్నఁ
గయ్యమున కేగియే యుండ నయ్య నేను
వాడు బలవంతుఁడని మున్నె పలికియుంటి. 8

కం. అని నిష్ఠురముల, దీనా
ననుఁడై పల్కెడి ప్లవంగనాథునిఁ గని, జా
లిని గనుచున్ రాఘవుఁ డా
తని కను, వెనువెంట సత్యతత్పరుఁ డగుచున్. 9

చం. ఇరువురు నొక్కపోలికగ నేపున రూపున రేఖలందునం
బరగుట, నేనిఁ గొట్టినగు బాణమునన్ గురిఁజేసి, కొట్టుచో
నరమర వీడి నీకె యది యాపదఁ గూర్చినఁ గూర్పవచ్చు·ని
న్నరయఁగ, నాదువంకఁ గన వాలమునం బడి యొక్కసారియే న్

తే.గీ. అభయ మొసఁగినవానినే హత్యసేయఁ
బాతకమె ప్రాప్తమౌఁగాదె వానరేశ ?
మిత్రుఁ జంపినదోష మిమ్మెయి ఘటించు
ననెడి భయమున విడువ సాయకము నేను. 11

తే.గీ. లక్ష్మణుం డిడు, గుఱు తొండు ప్లవఁగనాథ
దానిఁ గొని వాలిఁ బిల్చి యుద్ధంబుఁ బూన

నిన్ను గు_ర్తింపఁగలిగిన నీ యన్నఁ జంపఁ
గలుగువాఁడ సంశయ మింక వలదు నీకు. 12

ద్వి. అని రాఘవుం డనునంత సౌమి్రతి
దినకరసుతుని గు_ర్తింపనౌరీతి. 13

ద్వి. వికసితపుష్పాల వెలసెడి మాల
నొకదాని కంఠాన నునిచె నాతనికి. 14

ద్వి. గజపుష్పములమాల కంఠమం దుండి
విజయసూచకముగ వెలయుచునుండ. 15

ద్వి. రాముండు సౌమి్రతి రా వెంబడించి
సోమార్కనిభుఁడౌచు సుగ్రీవుఁ డరిగె. 16

ద్వి. తనమం_త్రులంగూడి హనుమంతుతోడ
వనమార్గగామియై_ గనెను కిష్కింధ. 17

కం. మునుపటియట్టుల కిష్కిం
ధను,నెల్లరు వనమునందు దాగిరి తోడన్
వనచరనాథుఁడు, రామునిఁ
గని వాలివధ నెంచి పలెక్కఁ గాగలదానిన్. 18

ఆ.వె. నీవు బోయి పిలువ నీయన్న, అనిఁ బూన
వచ్చి నాదుకంట బడినయంతఁ
జచ్చు, నమ్ము నిజము సత్యంబు నమ్ముమీ
ఆడిదప్పి యెఱుఁగ ననృత మెల్ల. 19

ద్వి. నీవెఱుంగు దపుడు నిర్దోషినంచు
నా వాలిఁ గూల్చిన యంత సుగ్రీవ. 20

ద్వి. నీ కేక వినినంత నిన్నెదిరింప
రాకమానఁడు వాడు రణ మొనరింప. 21

ద్వి. వీరుఁడౌవా డెప్డు పారిపోవండు
పో రిడునంతనె పోకార్తు వాని. 22

ద్వి. అను రాముమాటల విని యర్కసూనుఁ
డనిఁ బూన గర్జించె నన్న వినంగ. 23

వాలివధ

తే.గీ. ఒక్కపెట్టున గర్జించె దిక్కులెల్ల
పిక్కటిల్లంగ సుగ్రీవుఁ డొక్కమారు
దాని, విని వాలి, యుద్ధంబుఁ బూనఁనెంచి
యంతిపురమును వీడ నున్నంతలోన. 24

తార, హితోపదేశము

తే.గీ. కోపము వహించి యుద్రేక మాపుకొనక
వీఁడు మరల, వచ్చెనె వీనిగో డడంతు
నంచుఁ బదఘట్టనంబుల నవల కేగు
వాలి కడ్డుబడుచుఁ దార బలుకసాగె. 25

ఉ. ఇప్పుడె పోవఁగాదలఁతువే, యిఁక, గోపము నాపుకొంటయే
యొప్పిదమౌ, సహోదరుఁడు యుద్ధముఁ బూనినవాఁడు, వాఁడు నీ
కెప్పుడు లొజ్జ నీ వహ జయించితి వాతని నింతదాక, నీ
కిప్పుడె తొందరేల? జను మీ యుదయంబున వేచి రేపటన్. 26

ఆ.వె. పోరి, యోడి పారిపోయినవాఁ డిప్డు
తిరిగి వచ్చుకతము దెలిసికొనుము
ముందుకంకె బలముఁ బొందినవాఁ డౌట
వచ్చియుండువాఁడు వానశేష! 27

తే.గీ. ముందువెనుకల యోజించి పోవఁదగదె
అండదండగ నెవ్వారొ యుండవలయు
లేక వాఁ డొక్కడే రాఁడు నీపోక దగదు
వాని గర్జనయే క్రొత్తబలము దెలుపు. 28

తే.గీ. నీదు తమ్ముండె! యొక్కుడు నేర్పువాఁడు
బాహుబలవీర్యదర్పవిభాసితుండు

స్వీయబలముకంటెను బ్రభస్తిఁ దనరారు
వారినే యండగాఁ గొనువాఁడు సుమ్ము. 29

తే.గీ. నీ పరాక్రమముకంటె యేపుకంటె
పెచ్చుగాఁ గలవారినే తెచ్చియుండుఁ
గన్నులారను గని వారి కండబలము
సంశయించుటగా దిది సత్యమె సుమ. 30

చం. మును వనికిన్ విహారముగఁ బోయి, నిజాప్తుల, గూఢచారులం
గొని, వినె నంగదుం డట, నకుంఠితతేజులు, వీరవర్యు లా
యినకులజాతులౌ దశరథేశునిపుత్రులు రామలక్ష్మణుల్
మన యినసూతితోఁ బరమమైత్రి, గడించినరీతి నెల్లయున్. 31

చం. వినవొకొ! రామలక్ష్మణులు వీరులు, కోసలరాజపుత్రు లీ
వనిఁ దిరుగాడుచుండిరని వారలుగా, ఖరదూషణాదులం
దునిమినవారు, నీ యనుజుతో గడు మైత్రినిఁ బొందినారు వా
రని మొనగాండ్రటంచు మనయంగదుఁడే వివరించి చెప్పెగా. 32

ఉ. వారలె నీసహోదరునిపట్టు వహించినవారలేమొ! న
వ్వారల నండఁగా గొనుచు వచ్చినవాఁడొ రణంబు సల్పగా
వారె జయంబుఁ గాంతు రసమానుఁడు, రాఘవుఁ డెప్పు డాపదో
ద్ధారకుఁ డాశితాశిపరతంత్రుఁడు కయ్య మదేల వానితో. 33

కం. నీ కొక మాటనుఁ జెప్పెద
నాకర్ణింపుము యుక్తంబ అయ్యదియ సుమా
నీ కలహము విడి, తమ్ముం
డే కరణిన్ మిత్రుఁ డగునొ యెంచుము దానిన్. 34

తే.గీ. తమ్ముఁ డాతఁ డజేయులౌ దాశరథుల
యండఁగొని నే డతులుఁడు బలుండు వాఁడు
కాక నీవె జయింపఁగాఁ గలిగియున్న
వినయవంతుని సోదరు వీడదగునె? 35

తే.గీ. ప్రేమ మీరంగ సుగ్రీవు బిలిచి యిమ్ము
యౌవరాజ్యంబు, వైరంబు వోవునపుడు

రాఘవుఁడు మిత్రుఁడై దటి రాగలండు
ఐహికాముష్మికసుఖంబు లందఁగలవు. 36

తే.గీ. సోదరునివంటి బాంధవుఁ జూడ మెందు
నీకు రెండవవానిగా నెగడఁ జేయు
మతని ధనగౌరవాదుల నతని కిచ్చి
పార్శ్వగతుఁ డౌచు వరలఁగా నతఁడు సతము. 37

తే.గీ. ఇదియ నాకోర్కె మన్నింపు మీ హితంబు
హితమె చెప్పెడిదానసం చెంతువేని
కోపమును వీడి స్నేహంబె కోరు మింక
కోసలేశుని సుతులను గూడఁదగును. 38

తే.గీ. హితము గఱుపంగ నెటు నె త్తి కెక్కునొక్కొ !
మృత్యువశమున నున్నట్టి మూర్ఖమతికి
కలుగు విపరీతబుద్ధియే కాఁగతిని
ఆవినాశనకాలంబు నందె యెపుడు. 39

ద్వి. అను తారహిత మెంచఁ డా వాలి, యపుడె
యనిఁ బూనఁ దోడ్తోడ నరుగంగ నెంచె. 40

వాలి నిరసించుట

ఉ. వీరుఁడనయ్య శాత్రవుఁడు పిల్వ రణం బొనరింప నింటిలోఁ
జేరుట ధీరలక్షణమె? చెచ్చెర, భ్రేమ వహించు టొప్ప, దె
వ్వారలు వాని కండయయి వత్తురు? నే నజయుండఁ బోరిలో
నారులలక్ష్యలక్షణము నా కుపదేశముసేసి తీవుపో. 41

ఉ. రామునిమాట వింటి, జనరాముఁడు ధర్మపరాయణుండు, నే
నేమియు దుష్కృతిన్ సలుప నే రఘురాముని కెప్డుగాని, న
న్నేమని చంపువాఁ డతఁ డహీనపరాక్రముఁడై నగాని, నీ
ప్రేముడిఁ జేసి చెప్పితి సరే యిక నంతిపురంబుఁ జేరుమీ. 42

ఉ. తమ్మునితోడ బోరియు నతండు మనంగనె కొట్టివిడెదన్
సుమ్మ! మరొక్కమా టిటుగ వూరుఁడ నంచుఁదలంపకుండ, నే

వమ్మొనరింతు గర్వమును వానియశక్తత వా డెఱుంగగాన్
బొ మ్మిక వెంటనంటకుము పోయి జయంబునె కాంచి వచ్చెదన్

చం. తన నుడిఁ ద్రోసి యేగు పతిఁ దార ప్రదక్షిణ మాచరించి ప్రమో
క్కెను నిలుసేరి మంత్రములఁ గీశవరేణ్యుఁడు నెగ్గునట్లు, ప్రా
ర్థన సలిపెన్ సతీమణులు రా వెనువెంబడి తార వెళ్ళిఁ బ
త్తనమును వీడి వాలి నలుతావుల గ్రుమ్మరు తమ్ముఁ గన్గొనన్.

వాలి నిహతుఁడగుట

చం. నడుము బిగించి గట్టిగ రణం బొనరింపఁగనున్న తమ్ము నొ
క్కెఁడఁ గని, తోకఁ ద్రొక్కిన ఫణీంద్రుఁడు నా నడుమున్
బిగించి, పైఁ
బడె. నిననందనుండును గుభాలున వాలిని చాకె. నిర్వురున్
వడివడి ముష్టులన్ బిగియబట్టిరి పూనిరి ద్వంద్వయుద్ధమున్. 45

ఉ. వాలి సురేశ్వరుం డిడిన బంగరుమాల ధరించి వెల్గెడిన్
లీలగ నర్కజుండును వెలింగెడి పూవులమాలధారియై
ఆలము సేయుచుం, బిడుగు లంచన, ముష్టుల గ్రుద్ది గ్రుద్దగాఁ
జాలి రొకండునొండును, దిశాంతరమంతయుమాఱుమ్రోగగన్.

కం. కొండల బండల మోదుచు
నొండొరు యుద్ధంబుసల్పి రుద్వేగముతోన్
గొండొక వేళకు సుగ్రీ
వుం డోడుచు దిక్కులఁ గను నోర్మి నళింపన్. 47

చం. కని యది రాఘవుండు నిజకర్ణపుటాంతము నారి లాగి, జ్యా
ధ్వని దిశ లెల్లఁ బ్రాక, నిశితంబు, న మోఘమునై న దూపు వీ
డెను గుటిఁజూచి, యద్ది త్రుటి డీకొని వాలియురంబుఁ జొచ్చె బృ
థ్విని స్పృహదప్పి వాలి బడె వీడడు, తేజు పరాక్రమాసువుల్.

ఆ.వె. సహజదేహదీప్తి శక్రుఁ డిచ్చిన మాల
రామబాణకాంతి రాజిలంగ

త్రివిధరశ్మితోడ దేహంబు దీపింప
వాలి చాపచుట్టవోలె గూలె. 49

ఆ.వె. రామసాయకంబు రణమునఁ జచ్చిన
వాలి కంత నిచ్చె పరమగతిని
పాపరహితుఁజేసి వాలికి రాముండు
పుటుక చావు లేని మోక్ష మిచ్చె. 50

వాలిసంవాదము

ఆ.వె. ప్రళయకాలమందుఁ బడినట్టి రవివోలె
నొప్పు వాలి, కన్ను విప్పిచూచు
నాల్గుదెసలఁ దన్ను నీల్గఁజేసిన రాముఁ
గనఁగ, రాఘవుండు గనుచు వాలి. 51

ఆ.వె. తన్నుఁ గోరువానిఁ దడయకఁ గనలెంచి
తానె వెడలి కలిసెఁ దమ్ముతోడ
తన సమీపమందె తనరెడి వానలఁ
గనుచు వాలి పలికె వినయమొప్ప 52

వాలి రాముని నిందించుట

తే.గీ. రాఘవ ? నరాధిపునిపుత్ర ? ప్రథితగుణుఁడ
సత్కులీనుఁడ సకలశాస్త్రార్థవిదుఁడ
వీర ? చరిత్రతుండ ? సుధీవరుండ
సత్వసంపన్న ? విమలతేజంబువాఁడ ? 53

తే గీ. చావఁగొట్టితివే నను బావుకొన్న
దేమి ? ఘనత యే మిపు డబ్బె నిటుగఁ జంప
ననుఁ బరాఙ్ముఖుని, నితరు, నని నెదిర్చి
యున్న వానిని, నీధర్మ మెన్న నిదియ ! 54

తే.గీ. నీవు కరుణవేది వనుచు నేను వింటి
జనహితరతుండ వీ వని వినినవాఁడ
ఉచిత మనుచిత మెఱిగియే యుండువాఁడ
వనుచుఁ బేరొందియుంటి వీ యవని నెల్ల. 55

తే.గీ. దమము, శమమును, క్షమయును ధర్మధృతులు
సత్యము పరాక్రమంబు శిక్షాధికార
మవనిపతుల సద్గుణచయమండ్రు విబుధు
లిట్టివాఁడవె, నీవని యెంచినాఁడ. 56

తే.గీ. తార వెడలఁదగదని హితంబు సెప్పఁ
ద్రోసిపుచ్చివచ్చితి ధర్మరాసి రాముఁ
డేల నను జంపునంచని యెంచియుంటిఁ
జూడకయె నిన్ను వార్తల చొప్పువలన. 57

ఉ. ఇంతటి మోసగాఁడవని యెంచను జూచెడిదాక నిన్నుఁ, ర
వ్వంతయు ధర్మ మూనవుగదా? కపటంబగు వేషధారి వం
చంతయు వెల్లడింపఁబడె, సత్యము ధర్మము లేనివాఁడ, ని
న్నింతగ, గీర్తిసేయు జగ మేలకొ! పాపి, నధర్మచిత్తునిన్!

తే.గీ. సత్పురుషవేషధారివి సత్యదూర!
తృణపరివృతకూపంబ? తెల్ల మైతి
విపుడు, ప్రచ్ఛన్నపావకుం డీవ యనుచు
రాఘవుఁడ వీవ? యి ట్లధర్మంబు తగునె? 59

శా. నా నీ దేశము లెంచ వేఱుగద, నే నాకీళజన్ముండ, నౌ
రా? నే నీ కపరాధిఁ గాను, మఱి, పోరా యన్యుతోఁ బూనితిన్
కానన్, నే ఫలమూలభక్షకుఁడనౌ కాంతారవాసుండ, నే
లా న న్నీవు వధించినావు? రణధీరా? హత్యఁ గావించితే. 60

తే.గీ. భూమి, స్వర్ణంబు, వెండియు మూఁడు వైర
కారణంబులు మన కిట్టి కారణములు
లేవె? నన్ను వధించుట లేశమైన
ఫల మొసంగునె! ననుఁ జంప దలఁపనేల? 61

తే.గీ. నీవు కామప్రధానుండ, వీవు కోప
వశుఁడవు, ధనువుఁ గొని యిచ్చవచ్చురీతిఁ
బరుల హింసింపఁ దలకొనువాఁడ, వీవు,
రాచమర్యాద లేనట్టి రాజు వీవు. 62

తే.గీ. వేటఁ జంపితి ననుటకు వీలులేదు
పంచసఖములు గల మృగవర్గమందు
భక్ష్యార్హుండఁ గానట్టివాఁడ నాదు
చర్మ మస్థులు ముట్టరు సాధుజనులు. 63

తే.గీ. వ్యర్థముగ నేల హత్య కై పాల్పడితివి ?
తార చెప్పిన హితమునే మీరి, మృత్యు
వశుఁడనై తి నీవంటి భూవరునివలన
సుపరిపాలన లేదు వసుంధరకును. 64

తే.గీ. చెట్టుచాటున మాటుండి కొట్టితీవు
దృశ్యుఁడవుగాక; పోరిన, దృశ్యుఁడ వయి
రాగలవె నాదు దరికైన రాచబిడ్డ !
చచ్చి చనియుందు వా యమునసదనమునకు. 65

తే.గీ. మైమఱచి పానవశమున మత్తుగొన్న
వానిఁ గఱచి చంపిన పాముపగిదిగాదె.
దృశ్యుఁడవుగాక జంపితి వీవు నన్ను
కంటఁబడి పోరవై తి దుష్కర్మరతుఁడ. 66

తే.గీ. ఒక్క దినమున వెదకి నే నొక్కరుండ
సీతఁ గొనితెచ్చి యీయనే చెప్పియున్న,
నన్నె ముందుగఁ, దోడ్పడుమన్న, నేనె
సహకరించెడివాఁడనే చంపనేల ? 67

తే.గీ. హితము సుగ్రీవునకు సల్ప హింసఁజేసి
తీవు, హత్య కిటు గడంగనేల ? నాఁ నె
రావణు వధించి జానకీరామతోడ
వానిఁ గొనితెచ్చి యిచ్చెడివాఁడఁ గానె ! 68

తే.గీ. వేదహరు, హయగ్రీవుఁడు వెదకి పట్టి
వేదములఁ దెచ్చినవిధాన విధిగ, దైత్యుఁ
డేడ దాగినఁ బట్టెడివాఁడఁ జంపి
వాని, సీతమ్మ నీ కిడువాఁడఁగానె ! 69

తే.గీ. సత్పురుషు లేరొ వాలినిఁ జంపుకతము
జెప్పుమనఁగ నేమని చెప్పగలవు ?
కానిపనిని, సమర్థింపఁ గలుగుచెట్లు
వార లపహసింపరె ? ధర్మవీరుఁడ నిను ! 70

తే.గీ. నిరపరాధుల దండింప నెగడు శక్తి
సాపరాధులయెడ వినాశనము గనెనొ ?
రావణుని నీవ పరిమార్చలేవ ? కాక
అన్యహింసకుఁ బాల్పడనగునె రాము ? 71

తే.గీ. పుట్టి గిట్టుట సహజమే యెట్టులైనఁ
జచ్చువాఁడనె, నే నింకఁ జచ్చువాఁడ
గాని. నీ వధర్మంబునే కనినవాడ
వనుచుఁ దెలియగానయ్యె నా కదియ చాలు. 72

తే.గీ. అనుచు నలయుచు, నోరెండి యంత మానె
మరణబాధను బొందు వానరనృపుండు
వానిఁ గని రాఘవుం డిట్లు పలుకఁగడఁగెఁ
దనదు ధర్మంబుఁ దెల్పెడి తరుణమగుట. 73

వాలికి రాముని ధర్మోపదేశము

తే.గి. కోపము వహించి నిందింపగూడ దెపుడు
ధర్మసూక్ష్మంబు నెఱుగుచుఁ దప్పుఁ బట్ట
వలయు, నీ వధర్మపరుఁడవు వాలి, దాన
నిట్టి శిక్ష విధించితి నేను నీకు. 74

తే.గీ. పుత్రికనుఁ దమ్ముసతిఁ దోడఁబుట్టుదానిఁ
గామకుండౌచుఁ గూడు దుష్కర్మయుతుఁడు
మరణశిక్షకుఁ బాత్రుఁడు మహితధర్మ
విధియు నినుఁ జంపఁబూనితి నిందువలన. 75

తే.గీ. తండ్రిరాజ్యాన సగపాలు తమ్మునిదను
ధర్మమును వీడి సుగ్రీవుఁ దఱుమనేల

కట్టుగుడ్డతో వని కిటు కట్టడివయి?
యీ యధర్మంబు నీ వెంచ వేల వాలి? 76

తే గీ. అనుజుఁడు సజీవియై యుండ నతనిభార్య
నపహరించితి. విది• ధర్మమైన పనియె!
ఇవియ మూ డధర్మంబుల నెంచి నిన్నుఁ
జంపి ధర్మంబు నిలబెట్టఁ జాలినాడ. 77

తే.గీ. ఇల సమస్తంబు నిక్ష్వాకుఁ నేలునదియె,
కానన, నదీనదంబులఁ గానవైన
నే యధర్మంబునేని, లయింపఁజేయు
ధర్మమే నాది నినుఁ జంప ధర్మమె కద! 78

తే.గీ. భరతుఁ డిప్పుడు రాజు సన్ బంపియుండె
వనికి, రాజ్యంబుసేయఁ దద్వచన మఱసి
తిరుగుచున్నాఁడ వనమున మఱుగులేక
ధర్మసంస్థాపనార్థమై ధర్మమూని. 79

తే.గీ. వన్యమృగములఁ బట్టఁ దే వలలఁ బన్ని
మాటుగా నుండి రాజు లా మాట వినవొ!
అటగ నినుఁ బట్టి కొట్టితి నదియ ధర్మ
కర్మ నీ వొక వన్యమృగంబు వౌట. 80

తే.గీ. అరయ సౌమిత్రితోడి సఖ్యంబువంటి
దర్కజునిమైత్రి, విడలేని దదియ సుమ్ము
దారనును రాజ్యమును గోరు ధర్మగతికిఁ
జలన ముండదు నాయెడఁ జంచలాత్మ. 81

తే.గి. సఖుల మగువేళ సుగ్రీవసఖునిఁ గాంచి
వాలి వధియింతు నే నని వానరతతి
వినఁగఁ బ్రతినఁ జేసితి నది వీడఁదగునె
కాన నినుఁ జంప ధర్మ మిక్కారణముల. 82

తే.గీ. సఖుఁడె యిట్టిదొ పాపంబు సలిపియున్న
వాని శిక్షింపకయె వీడ వలనుబడదు

శిక్షఁ బొందఁ చాపంబునశించి యంతఁ
బరమగతి ప్రాప్తమౌగాదె వానరేంద్ర? 83

తే.గీ. రాజదండనఁ బాపాత్ములకు విధింపఁ
బాపము నశించి స్వర్గమ్మె ప్రాప్తమంచు
మహితశాస్త్రార్థముండె ధర్మం బెఱుంగ
నరయ శిక్ష ప్రాయశ్చిత్త మగునుగాదె. 84

తే.గీ. నిన్నుఁబోలిన పాపాత్ము లెన్నఁగలరు
శ్రవణుఁ డనువాఁడు ము న్నిటు సలిపియుంట
రాజు, మాంధాత మా పూర్వరాజవరుఁడు
ప్రబలశిక్ష విధించె నా పాపి కపుడు. 85

తే గీ. ధర్మ మాతసి నీవింకఁ దప్తహృదిని
శాంతిఁ గనుము, నే ధర్మమే సలిపితినని
దండనార్హుండ వీవని తలఁపఁదగును
కోపమును వీడధర్మంబు గోచరించు. 86

ఆ.వె. దండనార్హు రాజు దండింపకయె వీడఁ
బంచుకొనును రాజు, పాపిపాప
మనుచుఁ జెప్పియుండె మును, శాస్త్రమందున
గానఁ జంపినాఁడ వానరేంద్ర. 87

ఉ. దోషివి నీవ యం చెఱిఁగి తోడ్పడఁగోరుట యెట్లు చాన ని
ర్దోషుని, గోరియుంటి సతి రోయఁగమాత్రమె రావణాసురున్
దూషకు నేనె చంపి యనిఁ దోడ్కొనివచ్చెద పత్ని లేనిచో
దూషణపాలు గానె నను దుర్బలు డంచని దూరరే జనుల్.

మ. జననం బందితి రాఘువాన్వయమునన్ జన్మాదివీరుండనై
మనుచుంటిన్, మహదాటవిం దిరిగి ధర్మస్థాపనార్థంబుగా
దనుమాడం బనిఁ బూనియున్ దురితులన్ దుష్టాత్ము నా
రావణున్
రణకేళిన్ బరిమార్చి, నే గొనుట నా రాణిం దగున్ వాలిరో,

తే.గీ. వంశ మపకీర్తి బాల్పడు వాలి, యపుడు
చెండి, జనకజ నా కిడఁ జేయిఁ జూప
నీపరాక్రమ మెటిగియు నిన్నుఁ గోరు
వాఁడె, రాఘవుఁ డిక్ష్వాకు వంశజుండు. 90

ఉ. నీవును రావణుండును గనీ వినగట్టి దురాత్ము లెంచ మీ
చావును మీరె కోరి యపచారము లెన్ని యొ సల్పినారు, మీ
లావు దలంచి మీకెదురు రాగలవారలు లేరటంచు, నీ
చేవ యిఁడే నశించె నిక చెచ్చెర రావణురూపు మాపెదన్. 91

వాలి పశ్చాత్తాపము

చం. వినివిని వానరేశ్వరుఁడు వీరుఁడు రామునిధర్మసూక్తులన్
గని తనతప్పు, భక్తి మెయి కై మొగిడించి, ప్రశాంతుఁడౌచుఁ బ
ల్కెను; పరితాప మొందితిఁ జరించినవాఁడ నధర్మవృత్తిలో
నినుఁ గడు నిందసేసితిని నే నపరాధిని, బ్రోవుమీ కృపన్. 92

ఉ. పుట్టుక చావునున్ సహజముల్ గద; నే నిది లోఁ దలంచియే
గిట్టఁగ వచ్చినాడ సతి కేల్ మొగిడించుచు నడ్డు వచ్చినన్
నెట్టుచు నీకరంబునఁ నే మరణించిన, నింక, నా
కిట్టి భవంబు లుండవని యెంచి, తరింప, ఱుమింపుమీ కృపన్ 93

వాలి కోరిక

ఉ. కోరెద నొక్క కోర్కె, సుతుఁ గోమలునిన్ సుకుమారు
నంగదున్
దారకుమారు; నర్కజునిఁ దమ్ముల నీ వెటుజూతువో యటుల్
గారవ మొప్పఁగా గనుము గానమి న న్నిక బెంగఁ బెందు, నే
కూరిమిఁ బెంచియుండుట, నకుంఠితవీరుఁ డతండు రాఘవా 94

తే.గీ. తప్పు; నేఁ జేయ, నాభార్య తారగూడ
దోష మొనరించె ననుచు నాతోడు దలఁచి
దాని కపకార మొనరింపఁ బూనినేమొ!
బ్రోవఁగాదగుఁ దారను బురుషసింహ! 95

ఉ. నీవ యనుగ్రహించితి, వనీతలరాజ్యము నేలు నింక సు
గ్రీవుఁడు, వాఁడె పుణ్య మొనరించినవాఁడు, త్వదాజ్ఞ చొప్పునన్
జీవితమెల్లఁ బుచ్చి, తుదిఁ జేరఁగలాఁడు పరంపదంబు, నీ
దీవనఁ జేసి వాఁడె సుకృతిన్ జరితార్థుఁడగున్ రఘూత్తమా.

తే.గీ. ఓ నరశ్రేష్ఠ? ఓ పురుషోత్తముండ?
ఓయి సర్వజ్ఞ? క్షమియింపు మోయి రామ?
బాణమాతిబాధ నొందుచుఁ బలికియుంటి
నింద లేమేమొ, మన్నింపు, మనింద్యచరిత! 97

తే.గీ. అనుచు, మరి మాటలాడఁడు వనచరుండు
ఒడలు తెలియని బాధచేఁ గడు తపించు
ప్లవఁగనాథుని గాంచుచు రామవిభుఁడు
శాంతివాక్కుల నతనిఁ బ్రశాంతుఁ జేసె. 98

రాముని శాంతివాక్కులు

తే.గీ. వాలి! ప్రారబ్ధకర్మానుభవమె సుమ్ము
యిదియ, తప్ప దేరికి విధి నెవఁడు దాటు
వ్యర్థముగ బాధఁ జెందక వదలు మీవు
శోక, మోహ భయంబులచొప్పు నింక. 99

తే.గీ. కన్నతండ్రివోలె పిన్నతండ్రిని గూడఁ
జూచు నంగదుండు చూచు నన్నుఁ
గూడ నటుగ, దాన వీడ మాతని మేము,
మాదుప్రేమఁ గాంచి మహితుఁడగును. 100

తే.గీ. దండనార్హుని దండించి ధరణివిభుఁడు
దండనముఁ బొంది, పాపియు ధన్యుఁ లై సుమ!
రాజదండన మొందిన ప్లవఁగనాథ
పాపరహితుండవై తివి భయము వలదు. 101

తారరాక

తే.గీ. నన్ను జుమియింపుమీ రామ యన్న మాట
దక్క వేరు పల్కఁడు, వాని ధరఁ బరుండి
తార యీవార్త విని భర్తఁ జేరవచ్చె
గుండెలను బాదుకొనుచును గొల్లుమనుచు. 102

ఉ. వానరయూథముల్ వినుచు వాలి హతుండని దండుదండులై
కాననసీమ పర్వు లిడి కానఁగవచ్చిరి జూచినంత, వి
ల్లూని, సలక్ష్మణుండగుచు నుండిన వీరవతంసు రాము, భీ
తాననులై వడిన్ మరలి రందఱు గాంచుచుఁ దార,దారిలో.

తే.గీ. అమ్మ ? పోవలదమ్మ నీ పటకుఁ బుత్రు
నంగదుని జూచికొ మ్మింక సతఁడె మాకు
రాజు, కాపాడు మతనిఁ బరాకులేక
పురము రాజ్యంబు రక్షింపఁ బూనుమమ్మ ? 104

చం. అను కపివారముం గనుచు నా విదుషీమణి, ప్రాణతుల్యుఁడౌ
వెవిమిటి పోవుచుండఁ దనువేల? కుమారుఁడు రాజ్య మేల? ఏ
పని గల దింక, నాకు, భువి, ప్రాణవిభుం గని వానిచెం
తనె యసువుల్ త్యజింపఁగలదాన, నటం చనె దుఃఖితాత్మయై.

చం. అపజయమే యెఱుంగని మహాబలవంతుఁడు, నింద్రతుల్యుఁడున్
రిపుచయ సూదనుండయి చరించినవాఁడు పరాక్రముండు, వా
డిపుడు, ధరాస్థలిం బడుట కెంతయు నేడ్చుచుఁ బోయి తార, ఆ
కపికులనాథు భూశయను గాయము గాంచుచు నంత
మూర్ఛిలెన్ 106

తే.గీ. కొంత తడవున నిదుర మేల్కొనినరీతి
భర్తజీవితకాలానఁ బడసినట్టి
సౌఖ్యముల వెన్ని యెన్ని విచార మొందు
భర్తనువును గౌఁగిలిఁ బడసినట్టి తార. 107

తార విచారము

తే.గీ. రాము, లక్ష్మణు, సుగ్రీవప్లవఁగవిభుని
మరణకారకులైన మువ్వురను గాంచి
యీసుఁ గన దామె, భర్తదే దోస మగుట
విధినిఁ దలపోసి యేడ్చు నా విధవరాలు. 108

ఆ.వె. గుండెఁ గొట్టుకొనుచు గొంతెత్తి యేడ్చుచు
భర్తపదము లంటి బాధఁ బడుచు
సహగమనముఁ దాను సలుపఁగాఁ దలపోసెఁ
గంట నీరువెట్టఁ గాంచువారు. 109

హనుమంతుని ఆశ్వాసనము

ఆ.వె. అంత హనుమ తార నాశ్వాసన మొనర్చె
పుట్టువార లెపుడొ గిట్టువారు
చావనున్నవారు చచ్చినవారికై
యేడ్వఁదగునె ? వింత యిదియె జగతి. 110

ఆ.వె. స్వీయకర్మఁ జేసి చేకూరు ఫలిత మె
దుఃఖము సుఖము; లివి తొలఁగునొక్కొ ! !
ఒకరికర్మను, మరియొండు పొందఁ డెపుడు
నొకరి కొకరు దుఃఖ మూనదగునె. 111

తే.గీ. శోచనీయులు, దీనులు సుక్కువార
లొరులఁ గని, దుఃఖ మూనుట యుచితమగునె ?
బుద్బుదప్రాయ మీదేహము సహజగతి
యెల్లరును, బొందువారలె యేడ్వఁదగునె ! 112

తే.గీ. పుత్రవతి సహగమనంబుఁ బూనరాదు
అంగ,దుఁడు పితృకర్మల నాచరింపఁ
బ్రోత్సహింపుము విదుషివి పొక్కఁదగదు
వనచరుల కాధిపత్యంబు గనుము నీవ. 113

తే.గీ. అంగదుఁడు రాజ్యమేలెడి భంగిఁ గనుము
వారె రామలక్ష్మణు లను వీరవరులు
వారల యనుగ్రహము నొందవలయు మనము
వాలికి పరమగతియె సంప్రాప్తమగును. 114

తే.గీ. అంగదశతంబు, పుత్రులై యమరియున్నఁ
బతికి, సాటి కాఁజాల రెప్పగిది వారు
వాలితదనంతరంబు, నవ్వాని యనుజుఁ
డొండె నర్హుండు పనులెల్ల నూన నిపుడు. 115

తే.గీ. తండ్రితరువాతఁ బినతండ్రి తగినవాఁడు
విహితగతి నెఱవేర్పఁగ విధుల నిపుడు
తండ్రి చన బాధ్యుఁడగుఁ బినతండ్రియె కద!
తండ్రివలె కార్యములఁ దీర్పదగినవాడు. 116

ద్వి. అని పల్కి యా తార హనుమంతుతోడ
పని దీరె నని యుండె నెనిమిటిప్రక్క. 117

వాలి సుగ్రీవునకు హితోపదేశము

ఆ.వె. అంతఁ జూపుతెలివి నావాలి గాంచుచు
నాల్గుదెసలఁ జూచి యాల్గుచుండి
యెదుట నున్న తమ్ము నీక్షించి పలుకాడె
ప్రేమమీర హితము విహితగతిని. 118

ఉ. తమ్ముఁడ? నే చరించితి సధర్మగతి స్వవదీయ భార్య రా
జ్యమ్ములనే హరించితి గృహంబుఁ ద్యజింపఁగఁ జేసినాడ, నా
లమ్మున నేలఁగూలితి, ఫలంబిది, మత్కృత పాపకర్మ, నీ
వి మ్మెయి లోఁదలంపకయె యేలుము వానరరాజ్య మెల్లయున్.

తే.గీ. విధి బలీయము తప్పదు విధికృతమ్ము
దాన నొనరించినాడ నే తప్పిదమ్ము
సోదరుల మేకమై రాజ్యసుఖముఁ గనుట
దై వవిధి కాదనుచు నేడు తలఁపవలయు. 120

ఉ. వాలి యజయ్యుఁడన్ యశము వానరరాజ్యము సంపదల్ విడం
గాలము వచ్చె, నీ మరణకాలమునం దొక మాటఁ జెప్పఁగాఁ
జాలుదు, నంగదుం గనుము సంతతమున్ నిజపుత్రుఁగాగ, నే
కాలమునన్ సుఖంబె గనఁ గష్టములం బడకుండ, సోదరా? 121

ఉ. నీవొకరుండవే యతని నెమ్మినిఁ జూడఁగలాఁడ వింక, నే
బోవ దివంబు, రక్షణముఁ బూనఁగలాఁడవు నీవె, యాతఁడో
నీవలె ధైర్యశౌర్యముల నిచ్చలు చూపఁగలాఁడు, నీకు తో
డై వరలంగలాఁడు సుమ! యండగదండగ నీదుమాటమై 122

తే.గీ. రాఘవార్ధంబుఁగా సమరంబుఁ బూన
నసురతతితోడ, నంగదుం డపుడు నీకు
ముందు నిలబడఁ గలవాఁడు పోరు సలుప
తారయు వివేకవతి యామెదారిఁ బొమ్ము
తార తెలిపెడి రానున్నదాని వినుము. 123

ఆ.వె. శంకఁ దక్కి నీవు సలుపుమీ రాఘవు
కార్య మింకఁ జేయఁ గడఁగవేని
యతఁ డధర్మవంతు నాదరింపఁడు సుమ్ము
కోపగించి నిన్నుఁగూడఁ జంపు. 124

తే.గీ. ఓయి? సుగ్రీవ? దేవేంద్రుఁ డొసగినట్టి
దివ్యకాంచనమాలను,దీనిని గొను
మిదిగో; నే మృతిఁ గనఁ బాయు నిదియుఁ గాంతి
ననుచు నన్న పలుక మాల నందుకొనియె. 125

తే.గీ. అన్న యానతి సుగ్రీవు డంత మాలఁ
గొని, యతండు చెప్పినచొప్పు ననుసరింప
వల్లెయన, వాలి యంగదువైపు చూచి
స్నేహమునఁ బల్కె నడవడినీతి నపుడు. 126

ఉ. నాయన? అంగదా? వినుము నావలె నీపినతండ్రిఁ జూడుమీ
ఆయన ప్రేముడిం గని; నిరంతరమున్ నినుఁ బెంచువాఁడు, నీ

వేయెడఁగాని వాని ధ్యజియింపగఁ బూనఁగరాదు; నాతఁడే
ధ్యేయుఁడు, సౌఖ్యదుఃఖముల నెంచక గొల్వఁదగున్ గుమారకా?

తే.గీ. అతిని,సర్వత్ర వర్జింపనగు కుమార?
అమితమగు స్నేహ మూనుట అసలు స్నేహ
మూనకయె యుంట రెండును మానవలయు
మధ్యరీతిని పుత్రకా మసలు మీవు. 128

ద్వి. అని ప్రాణముల వీడి యా వాలి దివికి
వనచరు లందఱు వాపోవ నేగె. 129

తారవిలాపము

తే.గీ. తార పరమదుఃఖిత యేడ్చుఁ ధాత్రిఁ గూలి
భ ర్త, స్నేహితుఁడు, ప్రియుఁడుఁ, బాసె నన్ను
వీరులగువారి భార్యలు విధవలగుట
తప్ప దెప్పుడొ! నా కట్టి ముప్పు వచ్చె. 130

తే.గీ. నాథ ? మారాడవేమి ? యనాథనాథ ?
ప్రేమ దప్పెనొ నామీద ! ప్రియతముండ
ఱొమ్మునం గ్రుచ్చికొనియున్న అమ్ముకతన
గౌఁగిలింపఁగ వీలై న గలుగదాయె ! 131

ఆ.వె. అనుచుఁ దార యేడ్వ విని నీలుఁ డా తూపు
నూడబెఱికె ఱొమ్మునుండి యంత
ప్లవగవిభునితనువు ర క్తసిక్తంబుగ
నరుణదీప్తితోడ నలరసాగె. 132

ఉ. నాయన ? అంగదా ? గనుము నాన్న నిదే కడసారిచూపుగా
నాయనకుం బ్రదక్షిణ మొనర్చి, ప్రణామములల్పు మంచు నా
ప్యాయముగాగఁ దల్లియనె నంతట నంగదుఁ డల్లి సల్పి శా
స్త్రీయముగా నతిన్ నిలిచెఁ జెచ్చెర నేడ్చుచుఁ దల్లిచెంగటన్.

తే.గీ. రామబాణంబుకతన, నర్కజుఁడ ? భయము
దీరె సుఖయింపు మీ వికఁ జేరి రుమను;

రాజ్యపాలన మూనుమీ ప్లవగనాథ
దోషరహితుండ వగుచు సంతుష్టిఁ గనుము. 134

చం. పెడచెవిఁ బెట్టితీవు వినవే యొకయింతయు నాదుమాట ? రా
ముఁడు తన కండయై నిలువఁ బొొత్తొనరించిన వాఁడు నీదు, త
మ్ముఁడు గనినాఁడు నూత్నబలమున్ నిజమాయెను
విన్నమాట యి
ప్పుడు నిహితుండవై తి విటు మూఁడె విప త్తిక, నేమి
సేయుదున్. 135

తే.గీ. నింగి నిండఁ, బ్రజాపేశునిహితుమిదఁ
గ్రిందఁ బడి యేడ్చు తారఁ, సుగ్రీవుఁడు గని
యాపుకొనలేని దుఃఖంబు నతఁడుఁ గాంచె
నశ్రువులు గారఁ గన్నుల నంతకంత. 136

సుగ్రీవుని విలాపము

మ. నను జంపం దలపోయవై తివిగదా నీపు, పోరూని, కొ
ట్టను మాత్రంబె తలంచియుండి నను గిట్టంజేసితి న్నిన్ను, దే
నిని గానిన్ భువిఁ బొందవచ్చు నది యెంతా కష్టమే యైన, తో
డును గానంగలమే! దురాత్ముఁడను జేటుం దెచ్చికొంటింగదా?

కం. అని విలపించుచు, రామునిఁ
గని సుగ్రీవుఁ డనుఁ దోడు కాలముసేయం
బనిఁబూనిన పాపాత్ముఁడు
మననొప్పునె భూమిమీద మాన్యచరిత్రా ? 138

తే.గీ. నిన్నుఁ జంపను పొమ్మని తన్ని విడిచి
నట్టి యన్నను జంపించినట్టివాఁడ
పగను సాధింపఁ బాపంబు పాలఁబడితి
రాజ్య మిక యేల? రాఘవా? రాజ్య మెల్ల. 139

తే.గీ. గడుపనెంతును ఋష్యమూకంబు నందె
జీవితం బెల్ల రాజ్యంబు సిరియు నేల ?

మరలఁ బొందంగఁజాలని మహితు నన్ను
మరణకారకుఁడ, నిక నేమనఁగదగును ? 140

తే.గీ. ప్రతినఁ జేసిన చందాన వాలిఁ జంపి
రాజ్య మొనగూర్చితివి కాని రాజ్య మొల్ల
జీవితాశయు నశియించెఁ జెనఁటినై తి
స్వర్గ మొనగూడిననుగూడ వలదు నాకు. 141.

తే.గీ. భ్రాతృభావంబు విడనాడి భ్రాతవధకు
హేతువై తిని వానరరీతిగాగ
క్రోధ కామంబులగుటిని గోలుకొనక,
జేసిన యఘంబు మాయునే చెనఁటి కింక. 142

తే.గీ. ప్రజ్వలించెడి యగ్నిలోఁ బడఁగ నిమ్ము
నేను, మరణించిననుగూడ నీదుపనిని
ప్లవఁగవీరులు వీరలు పట్టువిడక,
జేయఁగలవాఁకు నీయాన సేయువారు. 143

ద్వి. తారాంగదుల నక్రుధారలఁ గనుచు
ఓరామ! భరియించి యుండఁగానైనె ! 144

రాముని వాత్సల్యము

ద్వి. అని విలపించెడి యర్కజుఁ గనుచుఁ
గనుల నింపుచు నీరు వనజనేత్రుండు. 145

ద్వి. నిశ్చేష్టితుండౌచు నిలిచి యట్లుండి
నిశ్చయుండయి కొంత నెమ్మదిఁ బొంది. 146

ద్వి. విలపించుచును దన్ను వీక్షించుదాని
లలితమృదూక్తులఁ బలికి యోదార్చ. 147

ద్వి. చనె తారదటికి నాశ్వాసన మూన
పెనిమిటిఁపై బడి వెత గుందు నామె. 148

ద్వి. వనచరమంత్రులు బలిమిని బట్టి
కొనిదెచ్చి చూపిరి కోదండరాము. 149

ద్వి. తెన్నుఁ జూపించు నదృష్టపూర్వుండు
మున్ను చూడనియట్టి పురుషోత్తముండు. 150

ద్వి. కన్నుల కెదురౌచుఁ గనిపించుచుండఁ
దిన్నని మది తార తెలివిమై బలుకు. 151

తార కోరిక

తే.గీ. అప్రమేయుండ నినుఁ జేర నలవియగునె
ధార్మికోత్తమ ? ఓ యవతారమూర్తి
దుష్టులను గొట్టఁ బుట్టిన దోర్బలుండ
మానవాకార ? పరమాత్మ ? మహితయశుఁడ. 152

తే.గీ. రాముఁడవు నీవు లోకైకరంజితుఁడవు
ఏకజ్ఞానాన నాప్రియు నాకమునకుఁ
బంపియుంటివి తద్ఋణవశత నన్నుఁ
గూడఁ బ్రియుఁజేరఁ బంపఁగా వేడుదాన. 153

తే.గీ. వాలి రంజించు ననుఁగూడి స్వర్గమందు
నేను లేమిని మోదంబుఁ బూనలేడు
రామ, నామంబు సార్థక నామమె యగు
నన్నుఁ బ్రియుఁ జేరఁ బంపిన నన్నుతాంగ? 154

తే.గీ. విరహవేదన మెటిఁగిన వీర రామ?
స్వర్గమును బొందియును దార సరస లేమి,
విరహతాపంబునఁ బరితపించు, వాలి
కాన, నను, జంపి చేర్చుమీ వానరేశు. 155

తే.గీ. రామ స్త్రీహత్య నొనరింపరా దటంచు
తలఁతువేమొ వాలికిఁ దార యాత్మ
యగుట నను వధించినదోష మంటదు సుమ
భార్యయే భర్త కాత్మయై పరగుకతన. 156

తే.గీ. దానములయందు భార్యను దాన మిడుట
కంటె మిన్నయౌ దానంబు కలదె రామ?

పుణ్యు మొనగూడుఁ బాపంబు ముట్టదు నిను
నన్నుఁ బరిమార్చి నాప్రియు తెన్నుఁ జూప. 157

తే.గీ. వీర? హత్య, దోషంబును వీడిపోవు
నన్నుఁ జంపి ప్రియునకు దానంబుసేయ
వీరరాఘవ? ప్రాణేశు వీడి బ్రతుక
నెంతయో కాల మిక నిపు డే, లయింతు. 158

రాముని తత్వబోధ

ద్వి. లోకైకనాథుఁ డా శోకమ్ము వినుచుఁ
బ్రాకటంబుగఁ బల్కె నా ప్లవఁగేశుసతికి. 159

ద్వి. ఓదార్చి తారను యుక్తియుక్తముగ
వాదంబు సలుపక బలికె హితంబు. 160

తే.గీ. వీరుభార్యవు తగునొకో తార, యిటుగఁ
బలుక సుఖదుఃఖములు రెండు బ్రహ్మనొసట
వ్రాయుఁ, బుట్టినప్పుడె, యని పండితు లను
మాట వినవొ? తాతవిధినిఁ దాట వశమె. 161

తే.గీ. వాలి జీవించి యుండిన పగిది నీవు
పుత్రకుఁడు యువరాజుగాఁ బుడమి నేలఁ
జూచి సంతోష మొందఁగాఁ జూడు మింక
కాలము నతిక్రమింపఁగాఁ గలఁ డెవండు? 162

ద్వి. అని రాముఁ డాడంగ నా తార వినుచు
మనమున శాంతించి మౌనంబుఁ దాల్చె. 163

ద్వి. అంత సుగ్రీవుని నంగదుఁ గనుచు
జింతింపఁదగ దని చెప్పె రాముండు. 164

ద్వి. మృతు లగువారికి మేలుగా దిటుగ
వెతఁ గుంద; పరలోకవిధిఁ దీర్పనగును. 165

ఆ.వె. కాల మొకఁడె యెపుడుఁ గారణ మగుచుండు
సకల జగములందు సర్వకర్మ!

గాలనదిని నెదురుగా నీదు నెవ్వఁడు ?
బ్రహ్మవిధిని చాటువాఁడు లేఁడు. 166

తే.గీ. ఎవ్వఁడును గర్త కాఁజాలఁ డే పనికిని
నొక రొకరి, నియోగించువా రుండ రిలను
కాలమే ప్రధానమ్ము లోకమ్ముగతికి
కాలమే నిజస్వాతంత్ర్యగతిఁ జెలంగు. 167

చం. హితుఁ డహితుండు గాఁడు పరమేశ్వరుఁ డేనికి జ్ఞాతివై ర సం
యుతుఁడును గాఁడు భేదగతి నొల్లఁడు, జీవులు జన్మలన్ స్వయం
కృతఫలితంబె పొందఁగల రెప్పుడు; గర్మ మెఱుంగు చొప్పునం
బతితుఁడుఁ జావనుండును నవారితమౌ సుఖదుఃఖముల్ గనున్

తే.గీ. ప్లవఁగనాథుండు కృతకర్మ ఫలము నొంది
పాపరహితుండునై స్వర్గపదముఁ జేరె
నూర్ధ్వలోకకర్మలఁ జేయనొప్పు నిపుడు
వాలి కింక నాతఁడు గనఁ బరమగతిని. 169

తే.గీ. కాలపరిణామ మెంచి, దిగాలు పడడు
స్వీయకర్మాను,భవమును స్వీకరించి
శాంతి మనఁజాలు విజ్ఞాని సకలగతుల
నీశ్వరేచ్ఛనె కలుగు నేదేనికాని. 170

తే.గీ. వాలి గనె యుత్తమో త్తమ స్వర్గసీమ,
పరితపింపంగఁ జెల్లునే వాలికొఱకు
ననుచు రాముఁ డాశ్వాసింప నర్కజుఁగని
వినయుఁడై పల్కె లక్ష్మణ వీరవరుఁడు. 171

తే.గీ. ఓయి? సుగ్రీవ దుఃఖంతు వొక్కొ యిటుగ?
దహనసంస్కారకర్మలఁ దగ నొనర్ప
నంగదుని బ్రోత్సహింపుమీ యార్తి వీడి
నగరరక్షణ మూనుమీ నాథుఁడ వయి. 172

వాలిదహన సంస్కారము

తే.గీ. తారుఁడు శిబిక సనుకూర్చె తత్తుణంబె
యందమై దివ్యదీప్తిమై యలరుదాని
కీశపతిఁ బెట్టి రందు సుగ్రీవు డంగ
దుండును గలిసి రాఘవుం డుండ నచట. 173

ఉ. వానరయోధులౌ బలులు పల్లకిమోయుచుఁ బోవుచుండఁగా
వేనకువేలుగాఁ బ్లవఁగ వీరులు, ముందు చరించుచుండ నా
భానుసుతుండు సంగదుఁడు పల్లకివెంబడి వెళ్కఁ బోయి నా
కాన శవంబు డించి నది గట్టునఁ దీర్చిరి ప్రేతకర్మలన్. 174

తే.గీ. దహనసంస్కారముం జేసి ధర్మవిధిని
నీటిలో మున్గి, తర్పణ మేటఁ జేసి
అర్కజుఁడు తడిగుడ్డతో నంత నంగ
దుండు వెంటరావచ్చె రాముండు గనఁగ. 175

హనుమంతుఁడు రాముని కిష్కింధకు రాగోరుట

తే.గీ. రాఘవుని లక్ష్మణయుతు, నర్కతనయుండు
అంగదయుతుండు, గని, నిల్వ నతనిముందు
నీశతతి గొల్వ, భక్తి, సుగ్రీవు, రాముఁ,
గనుచు హనుమ పలికె నంత వినయమొప్ప. 176

ఉ. చేతుల మోడ్చి ముందు నిలిచెన్ హనుమంతుఁడు రామమూర్తికిం
ప్రీతిమెయిన్ వచించె; గనె పెద్దల, తాతలనాటి రాజ్యమిం
కీతఁడు నర్కజుండు పురి కేగవలెంగద మీదునాన, వి
ఖ్యాతిగఁ బాలకుండగుచుఁ గార్యములన్ సరిసేయఁగావలెన్.

ఆ.వె. ప్లవఁగనాథు డింకఁ బట్టాభిషిక్తుఁడై
పఱగ నగర మేగవలయు, రామ ?
అటకు మీరు వచ్చి యాశీర్వదింపంగఁ
గోరుచున్న వాఁడు కోతిఱేడు. 178

తే.గీ. ఇతఁడు పట్టాభిషిక్తుఁడై యెలమి మీకు
పూజ లొనరించు రత్నాలఁ బుష్పతతులఁ
గీశపతి రాజుగాఁగఁ గిష్కింధ కిపుడు
మీర లరుదెంచి, యొనరింపఁ గోరుచుండె. 179

ద్వి. అని పల్కు హనుమంతుఁ గనుచు రాముండు
చనువుగాఁ బలుకాడె సత్యమార్గాన. 180

చం. పదియును నాలుగేండ్లు వనవాసముఁ బూర్తి యొనర్చికాని, నే
కదలఁగరాదు; పట్టణము గ్రామములందుఁ జరింపరాదు, నే
నది తలవెట్టరాదు గురునాన త్యజింపను, మీర లెల్లరున్
సదమలశాస్త్రరీతిగ విశాంపతిగా నొనరింపుఁ డీతనిన్. 181

ద్వి. హనుమ కిటుగఁ బల్కి యా రాఘవుండు
గనుచు సుగ్రీవుని గౌరవంబొప్ప. 182

రాముఁడు సుగ్రీవు నాశీర్వదించుట

చం. సకల మనోజ్ఞ సంపదల సౌఖ్యమునం దులతూగ నొప్పు నీ
విక, యువరాజుఁ జేయఁదగు నీ సుకుమారకుమారు నంగదున్
బ్రకటపరాక్రముం డితఁడు శ్రావణమాసము వచ్చె మేము, వా
ర్షికమగు నాల్గుమాసములుఁ జెల్లఁగఁ బుత్తుము నీగిరిన్ సఖా.

తే.గీ. వర్షకాలాగమన మయ్యె వైరితోడఁ
బోరు సల్పఁగఁ గాలము తీరుగాదు
కార్తికము వచ్చునంత రాఁజసవధార్థ
కార్య మొనరింప సాంకేతికంబు సుమ్మ. 184

ఉ. ఈ గుహసుందరంబు సుఖ మీయఁగఁజాలును, వర్షకాలమా
యాగత మాయె, నిచ్చటనె హాయిగ నుందుము
సర్వసౌఖ్యముల్
ప్రోగుగ నుండె నిందు జలముల్ దరి నుండె సమృద్ధమై, గిరిన్
వాగులు, నీరజంబులును వాయువు శాంతిసుఖప్రదంబులౌ 185

ద్వి. అను రాము నాశీస్సు లంది యతండు
చనియెఁ గిష్కింధకు సంతృప్తుఁడగుచు 186

సుగ్రీవ పట్టాభిషేకము

సీ. జనకుని యాజ్ఞమై తన యన్నయే యువ
రాజుఁ జేసినవాఁడు రాజుగాగ
తోడఁబుట్టినరాజు వీడుచు దేహంబు
రాజ్యం బొసంగుట రాజుగాగ
యుద్ధమందున రాజు నోడించి చంపియు
రాజ్యంబుఁ బొందుట రాజుగాగ
శ్రీరామచంద్రు నాశీస్సుల బలిమిమై
ప్లవగులు వశమౌట రాజుగాగ

ఆ.వె. అంగదుండు వాలి యాత్మజుఁ డుండఁగ
నతఁడు రాజుగాక సర్కజుండె
ప్లవగరాజ్యమునకుఁ బట్టాభిషిక్తుఁడు
పొలుపుమీఱఁ దనదు పురమునందు. 187

ఉ. స్వీయపురంబు సర్కజుఁడు సేరఁగ వానరవార మెల్ల, నా
ప్యాయముగాఁ బ్రణామముల స్వాగతమిచ్చిరి మంత్రు, లంత శా
స్త్రీయముగాగ ఛత్రముఁ గిరీటముఁ దాల్పఁగ జేయుచున్ శుభో
దాయకమౌ ముహూర్తమున ధాత్రికి రాజుగఁ జేసి రాతనిన్.

తే.గీ. స్వర్ణకలశంబులను బూని ప్రమద మొప్ప
పుణ్యనదీజలములఁ బూని కలిపి
కడలి నీరముల నభిషేకంబు సలిపి
రంత హనుమంత జాంబవంతాదు లతని. 189

తే.గీ. ద్విజతతులు కల్పసూత్రోక్త విధముగాగ
మంత్రపూర్వకహోమంబు మహితరీతిఁ
జేసి సింహాసనాసీను జేసి రతని
స్వర్ణదండ చామరముల వైచి రపుడు. 190

ఆ.వె. పూలవాన యనఁగఁ బుష్పచయంబుల
ముంచినారు క్రోతిమూక లతని

సుంగళనినదంబు మహినుండి మిన్నంట
రాజధాని నెల్ల రహిఁ జెలంగె. 191

తే.గీ. తాను పట్టాభిక్తుఁడై దశరథసుతు
నాజ్ఞ నంగదు యువరాజు నంతఁ జేసె
ప్లవగతతు లెల్ల సంతోషవార్ధిఁ దేలి
దాశరథుల కీర్తించిరి తమిఁ గడంగి. 192

తే.గీ. రత్నరాసుల, మణులను బ్రాహ్మణులకు
దాన మిచ్చె సింహాసనాసీనుఁడైన
ప్లవగనాథుండు, సుగ్రీవ ప్రభువరుండుఁ
విందుల వినోదముల మున్గె వేడ్క జోడు. 193

తే.గీ. తోరణాలంకృతమ్ము సంతుష్టిమయము
వాసరుల రాజధానిని ప్లవగవిభునిఁ
గొండగుహానుండి కాంచి కాకుత్స్థవరులు
ప్రతిన నెరవేరెనని, తుష్టి వరలినారు. 194

తే.గీ. తాను పట్టాభిషిక్తుఁడై తనరిన, తటి
రాఘవపదాబ్జముల ప్రొక్కి ప్లవగవిభుఁడు
పట్టణముఁ జేరి సతి రుమ ప్రమదమొసఁగ
రాజ్యపాలన మొనరించు రహిఁ జెలంగ. 195

ఆశ్వాసాంత పద్యములు

ఉ. వాడను నీడయన్ వదలి భార్యను దేశము సర్వసంపద
ల్వీడి గుహాంతరంబులఁ జరించెడివాఁడునుగూడ నీకృపన్
బోడిమి గల్గి సర్వసుఖము ల్గనువాఁ డగు, రామచంద్ర, నీ
వాడ నటంచు నిన్నె హృదిఁ బట్టుచు, నమ్ముచు నుండువాఁ
డిలన్. 196

తే.గీ. కలిమిలేములు కా విటఁ గడవ లరయ
క్రిందకును బైకిఁ జను దలక్రిందు లగుచు
వాని, గమనింపకయె రాఘవా యటంచు
నిన్నె మది నిల్పఁగలవాఁడె తెన్నుఁ గనును. 197

కం. తల తిరిగెడి యజ్ఞానికి
కలిమినిఁ గనునంతఁ బూర్వకర్మ స్మృతులన్
గలుపును గంగనుఁ బైచు
క్కల లెక్కింపఁగఁ దలకొను గనఁజాల డిలన్. 198

ఇది శ్రీ గోవిందరామాయణమున ధార్మికరాముఁడను
కావ్యంబున సత్యపరాక్రమాశ్వాసము

సంపూర్ణము.

శ్రీరామాయ నమః

శ్రీ గోవింద రామాయణము

ధార్మికరాముఁడు

సఖ్యాశ్వాసము

కం. మాయామేయజగంబునఁ
బాయంగలవాఁడె దేహి ? ప్రాకృతకర్మన్
ధ్యేయంబై ప్రకృతినె వా
లాయంబుగ ననుసరింత్రు రహిఁగన జీవుల్. 1

రామసంతాపము: లక్ష్మణుని యూరడింపు

చం. తరులత వాహినీయుతము దారుణ జంతు సమాకులంబునౌ
గిరిగుహయందు నుండిరి ప్రకీర్ణ వనాంతరసీమలోన, నె
వ్వరుఁ గనలేని ప్రస్రవణపర్వతపుంగొనఁ గోతిఱేనికిన్
దరిగడుపంగ [1]వార్షికము దాశరథుల్ నిజకర్మబద్ధులై. 2

చం. శుక పిక గీతికా మధుర సుస్వనముల్ వినుచుండి హాయిగా
నికట మహీధరప్రకృతినిం గల యందము చంద మెంచుచున్
వికలమనంబునన్ విరహవేదనఁ బొందుచు రాఘవుండు జా
నకిఁ దలపోయుచుం బలుకు సర్మిలిఁదమ్మునితోడ సర్వమున్. 3

తే.గీ. రాజ్యరమ సతి రుమ, నర్కజుఁడు, పొంది
యనుభవించెడి సుఖము ధన్యాత్ముఁ డతఁడు
ప్లవగపతి రాజధానిని బ్రబలియుండెఁ
బరమ సంతృప్తి, కిలకిల ధ్వనులు వినుము. 4

తే.గీ. పక్కజతగూడ నొండొంటిఁ బాసి మనవు
బ్రతికియుంటిని సీతను బాసికూడ

---

1. వార్షికము:—సన్యాసులు ఒకేచోట కాలము పుచ్చు వర్షకాలము.

ననుచు భక్తభక్తుఁడు కడు నాప్తిఁ దగిలి
ధాత్రిజఁ దలంచి పలికె సౌమిత్రితోడ. 5

తే.గీ. పరమశాంతిని గుహాయందుఁ బఱగనయ్య
రాఘవుఁడు గూర్కుఁ గాంచఁడు రమణి నెంచి
చంద్రుఁ గని రేలఁ దలఁచు నా చంద్రముఖిని
కమలములఁ గాంచి తలపోయుఁ గమలనేత్రి. 6

చం. అరయఁగ ధైర్యవీర్య సుగుణాత్ముఁడవై పురుషప్రయత్నమున్
మఱువనివాఁడ వయ్య రఘుమాణ్యుఁడ వయ్య జగత్రయంబునున్
గిరి వన సంద్ర యుక్తధరణి న్దలక్రిందుగఁ జేయ శక్తివై
వరలెడివాఁడవయ్య వగవం దగునా ? వ్యవసాయ మూనుమీ. 7

ఆ.వె. వర్షకాల మిదియ వచ్చె శరత్కాల
మంతదాక వేచి యరినిఁ జంపి
జనకపుత్రిఁ బొంది సౌఖ్యంబుఁ గననగు
బ్రేలపగిది గుందనేల రామ ? 8

ఆ.వె. నిదుర వోవుచుండె నీ పరాక్రమిప్డు
దాని లేపుచుంటి ధైర్యసూక్తి
నివురు గప్పియుండు నిప్పుపై నాజ్యంబుఁ
బోసి రాజిలంగఁ బూనునటుగ. 9

ద్వి. నీ కుపదేశంబుఁ నేఁ జేయఁగలనె ?
ప్రాకట సత్యంబుఁ బల్కియున్నాఁడ. 10

ద్వి. అన రాముఁ డిటు పల్కె నాలక్ష్మణునకు
మనమున మొలకెత్తు తన భావచయము. 11

చం. హితుఁడవుగాన నావ్యథ లయింపఁగ నీ విటు పల్కినావు, నా
హితమె దలంచి నే విడుతు నీ వ్యసనంబుఁ బరాక్రమంబునుం
బ్రతిహతతేజముం గనెడివాఁడ సుమా ? తగువేళలన్ శర
చ్ఛతిఁ బ్లవగేశుఁడున్ నదులు తప్పక తోడ్పడుదాక వేచెదన్.

తే.గీ. వీరుఁ డగువాఁడు ప్రత్యుపకారబుద్ధి
విడుచు,నె ? కృతఘ్నుఁడై వీడునెడల సాత్వి
కుల మనము నొచ్చునను భయాకులుఁడు గాడొ !
అనిన మాటను దప్పునే యర్కజుండు. 13

సౌమిత్రి - హితవాక్యములు

తే.గీ. ఆడుమాటను దప్పెడివాఁడు గాఁడు
వర్షకాలంబు గడచిన పట్టువచ్చి
రామకార్యంబుఁ బూను నర్కజుఁడు నిజము
ఱుమ వహింపుము నాల్గు మాసములవఱకు. 14

కం. సారాచారవిచారా
ధీరోదాత్తుఁడ నృసింహ ! తెప్పరిలు మికన్
వెరివి జంపఁగలాఁడవు
పోరున, గమనింపు మన్న పొందుము ధృతినిన్. 15

ద్వి. ఈరీతి నాతోడ నీ నాల్గునెలలు
తీరఁగా, గడుపుమీ తేఁకువతోడ. 16

ద్వి. అనెడి లక్ష్మణు వాక్య మాదరించుచును
గనె రాఘవుఁడు వర్షకాలంబురాక. 17

వర్షకాలము : రాముని యశాంతి

కం. చరచర నుఱుముల మెఱపులఁ
బరుగెత్తుచునుండె మేఘపటలం బంతన్
గిరికొనఁ దాఁకుచు సతతం
బరుణోదయకాంతిఁ గప్పు నగపడకుండన్. 18

ఆ.వె. దిక్కు గానరాదు పిక్కటిల్లెడి కొండ
పక్కగమియుఁ గదల వలనుపడదు
ఎక్క డున్న దక్కడే నిలచెను
వాన గురియఁ గొండ బ్రద్దలగుచు. 19

తే.గీ. వాహినులు గట్ల కెగదట్టి పారుచుండె
నదములన్నియు నిండె వనంబుతోడఁ
బరుగు లిడుచుండె సెలయేళ్లు ప్రమద మొప్ప
నాకుపచ్చగ నీ యద్రి యలరుచుండె. 20

తే.గీ. చండభానుని దీప్తిమై యెండియున్న
మోడులన్నియుఁ బిగురింప మొదలు పెట్టె
దుమ్మ గాడ్పు లొసంగు భూజమ్మ లింక
చల్లనౌ గాలి వీచెడి నెల్లవేళ. 21

తే.గీ. యానమార్గంబులు జలమయంబు లగుట
రాజు లొనరించు దండయాత్రలు శమించె
చక్రవాకము తనప్రియు సరసఁ జేరె
మానససరోవరమునందు మనెడి హంస. 22

తే.గీ. పచ్చికబయళ్ల మధుర సుస్వరముతోడఁ
జెలఁగి నడయాడునెమలులు లలితగతిని
కొక్కెరలు మేఘపంక్తినిఁ గూడియుండెఁ
గొండకొన తెల్లతామర దండయనఁగ. 23

తే.గీ. కొలనులన్నియుఁ బుష్పసంకులము లయ్యెఁ
గోయిలలు పాడు, మెక్కుచుఁ గిసలయతతి
వేడిగాడ్పులు ధూళితోఁ గూడిరావు
జలసమృద్ధిగ, జగమెల్ల వెలయుచుండె. 24

ఆ.వె. ప్రీతి, యోగనిద్ర విష్ణువు పొందును
వాహినులును గలియు వననిధులను
కొక్కెర జలధరముఁ జక్కగాఁ జేరెడి
యువతు లింకఁ బ్రియుల నొందువారు. 25

తే.గీ. అర్జున కదంబ కందళాఢ్యంబు వనము
వీని సుమముల నెట్లనై వెలుఁగు నడవి
అంబుజ పరీమళంబు సువ్యాప్తిగాగ
నద్రి; రాముండు తమ్మున కంతఁ బలుకు. 26

చం. కనుము నదీప్రవాహములఁ గాంచుము మేఘములన్ మదేభ గ
ర్జన లవె, కాననంబులు విరాజిలుచున్నవి నూత్నశోభ, న
ర్కుని సుతుఁడున్ స్వకీయులగు కోతులఁ గూడి
సుఖించుచుండె స్వ
యనగరమందె సర్వమును హాయిగఁ బొందుచు నిర్విచారుఁడై.

సీ. మధురనినాదంబు మధుపంబు సల్పంగఁ,
దంత్రీస్వనము గాగఁ దనరుచుండె
అప్పులలో నున్న కప్పల బెకబెక,
ఖండతాళముఁవోలె గ్రాలుచుండె
దడదడ మని మేఘతతి సేయు గర్జన
మద్దెలధ్వనిగా నమరుచునుండె
గాలిపెట్టున గొమ్మ కదలుటఁ బుట్టిన
స్వన మదె సంగీత మనఁగ నుండె

తే.గీ. నృత్యగానంబులను జేయు నెమలిపిండు ;
ప్రేక్షకులవోలె నున్న వా వృక్షతతులఁ
గొన్ని ; సంగీతసభవోలె నున్న దిపుడు
ప్రకృతిసుందరి, తన విహారంబువేళ. 28

తే.గి. లక్ష్మణా ? రమణీయమౌ ప్రకృతిగూడ
శాంతి నొనగూర్చఁజాల దశాంతిమయుఁడ
వర్షకాలంబు గడుపఁగావలయు నెట్లొ !
భార్యఁ గోల్పోయి శోకించి బ్రతుకుచుంటి. 29

తే.గీ. దుఃఖము సహింపరానిది తొట్రుపాటు
పడుచుఁ జేయఁగా గలయట్టి పనియు లేదు
శత్రువుఁ డసాధ్యుఁ డతనిపై సమర మూన
కాలమునుగూడ వ్యతిరేకకాల మయ్యె. 30

ద్వి. పని దీఱఁ సుగ్రీవ ప్లవగనాథుండు
తన రాజ్య మేలుచుఁ దనివొంది యుండె. 31

ద్వి. ముందుగా మనపనిఁ బూర్తిసేయుమని
యందునా యని యెంచి యనఁజాలనైతి. 32

ద్వి. వానలు వెనుకాడ వానరాధిపుఁడు
పూనుఁగా మనకార్యమునుఁ బూర్తిసేయ. 33

ద్వి. అనెడి రాముని గని యాలక్ష్మణుండు
వినయంబుతో ననె వీరరామునకు. 34

ఉ. మానవనాథ ? రామ ? యసమానుఁడవై యిటు గుందఁ
జెల్లునే
వానరనాథుఁడు నీదనదువాక్యము మీఱెడివాఁడు గాఁడు గా
వానలు వెన్కఁ బట్టుతటి వచ్చి త్వదీయ మహోపకార్యముం
బూనఁగలాఁడు వర్షములు పోయినదాఁక సహింపు మెట్టులో. 35

ఉ. తమ్ముఁడు వందనంబున హితం బన వల్లె యంచు వర్షా
లమ్మునఁ బర్వతాగ్రగుహా రాముఁడు లక్ష్మణుఁ గూడి
యుండె మో
దమ్మున; వర్షాకాలము గతం బగునంత శరద్గతిన్ వినో
దమ్మునఁ గాంచి యెంచు నిజధర్మము నర్కజురాకయున్
మదిన్. 36

సుగ్రీవుని విస్మృతి

తే.గీ. కష్టకాలంబు గడచి సుఖంబుఁ గనఁగ
మఱపునకు వచ్చుఁ దత్కష్టసరణి యెల్ల
భార్య రుమయును దారయు వశులుగాఁగ
స్త్రీవిలోలాత్ముఁ డగుచు సుగ్రీవుఁ డుండె. 37

తే.గీ. వర్షములు లే విక శరత్తు వచ్చియుండె
కామినులతోడఁ గడుపుచుఁ గాలమెల్ల
రాజ్యవిధుల, సచివులపరంబుఁ జేసి
పాలితుల జేమ మెంచఁడు ప్లవగరాజు. 38

ఆంజనేయుని హితము

తే.గీ. కాముకుండయి కాలంబు గడుపుచుండి
రాముఁ డొసఁగిన గడువుఁ బరాకుఁ జెంది
మైమఱచియున్న సుగ్రీవు మాదిరిఁ గని
ఆంజనేయుండు చింతించి యాతని కను. 39

చం. వినయ వివేకవంతుఁడును వీరుఁడు నౌ హనుమంతు డప్పు రా
జున కహితంబుగానిగతి చొప్పడ జ్ఞప్తికిఁ దెచ్చె, వీరరా
మునిపని; మిత్రకార్యముల ముందుగ సల్పుట, వీరఋణం
బనరె బుధుల్ కృతఘ్నుఁడగు నాతఁ డిహంబుఁ బరంబుఁ
బాసెడిన్. 40

ఉ. రాముఁడు నిల్వ యండఁగ స్వరాజ్యము నొంది సుఖించుచుండి, ఆ
రాముని కార్యమే మఱవరానిది విస్మృతిఁ జెంది తీవ! ఆ
ధీమహితాత్ముఁ డెంచఁడె మదిన్ శరదాగమనంబు, నీనుడిన్
స్వామి యొసంగినట్టి గడువా చనెఁ, దీర్పుము మిత్రకార్య
మున్ 41

ఉ. ఆతఁడు సర్వలోకనుతుఁ డాతఁడు దివ్యబలుండు, స్వీయ తే
జాతిశయంబుచే నరులఁ జంపఁగ నోపినవాఁడు నయ్యొ, వి
ఖ్యాతగుణాన్వితుం డగుట నాడినమాటను దప్పవంచు, నీ
చేతకు వేచియుండె సుము! చేయఁగఁబూనుము మిత్రకార్య
మున్. 42

తే.గీ. ప్రాణముల నొడ్డి ముందుగా వాలిఁ జంపి
నీదుకార్యంబు నెరవేర్చె నెమ్మితోడ
అతని పనిఁ దీర్ప నాలస్యమైన దిపుడె
ఆతఁ డొసఁగిన గడువెల్ల నంతమాయె. 43

తే.గీ. వీరవరుఁడైన రాముండు వీపుఁ దట్టి
పెచ్చరిక సేయుటకుమున్నె యీవు సీత
వెదుకఁదగు నాకసమునందు పృథివిపైన
నేడ నున్నది రాముని కెఱుకపరుప. 44

తే.గీ. రాఘవుఁడు బాణమును వీడ ప్లవగరాజ ?
సురలు, గంధర్వు లాదిగ స్రుక్కువారు
రాతుసుల లెక్కసేయఁ డా రామవిభుఁడు
కాని నినుఁ బరీక్షింపఁగాఁ గాచియుండె. 45

తే.గీ. అప్రమేయుండు రాఘవుం డతనియెడల,
ముందు మేలొనరించిన పూజ్య నెడలఁ
దగ దుదాసీనభావంబు, దాశరథికి
మంచి యొనరించి సంతుష్టి నుంచు మతని. 46

ఉ. వీరుఁడ ? వానరేశ్వరుఁడ ? వేనకువేలు మహాబలాఢ్యు లు
న్నారు, త్వదీయ భృత్యతతి నాక మధోస్థలి, వారిరాసి, నే
తీరున నెచ్చ టుండినను దేఁగలవారలు రాఘవేంద్రు, సీ
తారమణిన్ ద్వదాజ్ఞ మెయి పంపుము, వారలఁ గార్యసిద్ధికై . 47

చం. గురుని హితంబు నర్కజుఁ డకుంఠితభక్తి గ్రహించి నీలు వా
నరబలగాధిపున్ వయసునం గడు వృద్ధుని గాంచి పల్కఁ, వే
యురుబలులై న వానరుల నొక్కటఁ గూర్పఁగ, నేడనేడనో
వరలెడి కీళనై న్యతతిఁ బఱుములోపలఁ జేరఁదీయగా. 48

తే.గీ. అంగదునకును జాంబవంతాదిప్రముఖ
వీరవరులకు నాయాన విశదపరచి
దాశరథి కార్యసిద్ధికై తడవు లేక
యత్న మొనరింపఁదగు నింక వ్యవధి యేల ? 49

తే.గీ. ఇదియ నాయాన, నెవ్వారలేని, దీని
గణన సేయక యుండినఁ గాంచు మరణ
దండన మని వేఁ బ్రకటింపఁ దగును నేఁడె
యనుచు నంతిపురముఁ జేరె నర్కజుండు. 50

లక్ష్మణుఁడు కిష్కింధకు జనుట

మ. రవిసూనుం డిటు సౌఖ్యలాలసుఁ డహో రాత్రింబవల్ కామినీ
వివశుండై మనుచుండఁ గొండగుహలో వీరాధివీరుండు రా

ఘవ్వఁ డుండెం దన తమ్ముతోడుత శరత్కాలంబు, రాఁ
గాంచుచున్,
భువిజన్ లోఁ దలపోయుచుం బ్రకృతి రూ పొందన్ మహా
లక్ష్మిగా. 51

ఉ. సీతఁ దలంచుచున్ దిగులు సెందెడి యన్నను గాంచుచున్ సుమి
త్రాతనయుండు వల్కఁ; రఘురాముని సీతను బొందు వార లీ
భూతలి లేరు, వహ్నిఁ గరముం గొనఁ గాలుట నిశ్చయంబు నీ
వాతరుణీమణిం గొనెడివాఁడవు కార్యవిధాన మెంచుమీ. 52

ఉ. మానవవంశనాథ ? రఘుమాన్య ? పరాక్రమశీల ? ధీర ? లో
బూనుము ధైర్యముం బనికిఁ బొందగుయత్నము నెంచఁగాఁ
దగున్
వానరనాథు మైత్రిఁ దలపందగుఁ, బౌరుష మూనుమీ, భువిన్
దీనులు నిస్సహాయులు మదిం దలపోసెడిరీతి మానుమీ. 53

ఆ.వె. అనఁగఁ దమ్ముఁ డిటుగ నా రాఘవుం డంత
నిజము; పౌరుషంబె నిశ్చితంబ
యుత్తమంబు, నదియ యొండె కర్తవ్యంబుఁ
గాల మరుగుదెంచెఁ గర్మ మూన. 54

తే.గీ. తడిసీయుండిన బాటలు తడిని వీడి
యెండ గాయుచునుండుట నెండిపోయె
వీరవరులు దండె త్తెడి తీరు వచ్చె
సహకరించెడి కాలంబు సంక్రమించె. 55

సీ. గోపబాలురు పాడు గోవిందుకీర్తనల్
వేణునాదంబున వెలయు రవము
ప్రత్యూషకాలానఁ బల్లెల గోపికల్
పెఱుగుఁ జిల్కఁగ బయల్వెడలు రవము
కొవ్వెక్కి యెదబోవు గోవులఁ గనుచు నా
బోతులు అంకెలఁ బూను రవము
అంబా యనుచు దూడ లార్వంగఁ బ్రతిగాగ
అంబా యనుచు నావు లార్చు రవము

తే.గీ. ఉదయగిరి సూర్యుఁ డుదయింప, మొదలుపెట్టు
నిర్మలాకాశమున నున్న నిండువెలుఁగు
వాయువులఁగూడి వ్యాప్తమౌ పరగు హాయి
యెవని, సుఖలాలసునిఁ జేయ దీ శరత్తు. 56

తే.గీ. రాజ్యరమఁ బొంది సౌఖ్యవిరాజితుండు
ప్లవగనాథుఁడు విస్మృతిఁ బడసినాఁడొ
రామకార్యంబు ? నింకను రాకయుండె
తనదు వని దీర మఱచెనా మనల నతఁడు. 57

తే.గీ. వర్షకాలంబు పోవఁగ వార్షికంబు
మాసములు నాల్గు గడిపితి మఱపురాని
జానకీవియోగార్తిచే జాల క్రుక్కి
వేచియుండితి సుగ్రీవుఁ జూచుకొఱకు. 58

చం. అడవికి చక్రవాకిగతి నాగమనం బొనరించె నాథునిన్
విడువక; బుష్పవాటికను వెంటఁ జరింపఁగ వచ్చురీతి, నా
బిడ వరియింపఁగాఁ బడియు వీడియు రాజ్యము దుఃఖితాత్మ న
ట్టడవి వసించుచున్న ననుఁ నా రవిసూనుఁ డనుగ్రహింపఁడే. 59

ఉ. రాముఁడు దిక్కులేని యొక రాకొమరుండు వనీనివాసుఁడై
రామను గోలుపోయి కపిరాజగు నన్ శరణంబుఁ గోరె, తాఁ
గాముకుఁడౌచు దీనుఁడయి కంటకు రావణుఁ గెల్వలేమి యం
చేమొ తలంచి యుండి; నను నీగతి లోకువజేసి యుండెనా? 60

తే.గీ. నీవు కిష్కింధ కేగి సుగ్రీవు గనుము
మూర్ఖమతి వాని కనుము మోమోటము విడి
నాదుమాటగ; నుపకార మాదిఁ బొంది
నదియ మఱచెడివాడు నరాధముండు. 61

తే.గీ. మంచియో, చెడ్డయో, ఆడుమాట నెవఁడు
సత్యముగ నాచరించు, నా సత్యవీరుఁ
డొప్పుఁ బురుషోత్తముండన నుర్వీ బుట్టి
యాడుమాటఁ దప్పెడిఁ బురుషాధముండు. 62

మ. ఉపకారంబుఁ బరిగ్రహించి సుఖ మెంతో పొంది, యద్దాన, ప్ర
త్యుపకారం బొనరింప మాట నిడి, మిత్రు న్వీడి, వాగ్దానభం
గపరుండై నఁ గృతఘ్ను సత్పురుషలోకం బెల్ల వర్జించు, నా
వపువుం గ్రూరమృగంబులు న్దినవు చావ స్వర్జనీయంబుగా. 63

మ. ధనువున్ బంగరు కట్లు దాని గొని యుద్ధంబందు నే నిల్వఁగా
గన విద్యుద్ఘన కాంతి నెంచె నొకో ఆకర్ణాంతము న్నాఁగి లా
గిన నాభీకరచాపరూపమును వీక్షింపం దలంపేమొ! జ్యా
నినదంబున్ మఱియొక్కమారు వినఁగా నిర్భీతిమై
కోర్కెయో ? 64

ఉ. సాలమహీజ సప్తకము సాయక మొండునఁ ద్రుంచియుంటి న
వ్వాలినిగూడఁ గూల్చితిని బాణ మొకండున, బాలకుండు, గా
జాలిన యంతతో మఱచె సర్వము సర్కసుతుండు, రాఁడుగా
కాలము మీఱిన నడుపుకాలము జ్ఞప్తికి రాదొ? వానికిన్. 65

శా. స్త్రీలోలుం డగువాడు వాఁ డిపు డహో చింతింపఁగా జాలునే
కాలాతిక్రమణంబు లక్ష్మణ ? ప్లవంగాధీశుఁడై జేఁడునై !
వాలిం జంపితి నెయ్యము న్నెఱపితిన్ భావింపఁడా, హేతువున్
జాలిం గూడ వహింపఁడాయె మనపై సఖ్యంబుఁ దాఁ జేసి
యున్. 66

ఉ. ఓయి? పరంతపా! వెడలు మోయి, కపీశ్వరరాజధానికిం
బోయి, మదీయ రోషవిధము న్నివఁపుము, వాలిత్రోవనే
పోయెదవా? తదీయగతిఁ బొందెడిదారి నఱింపలేదు, వే
చేయుము, నీప్రతిజ్ఞ కగు చేత నటం చను నాదుభాసగా. 67

ఆ.వె. వాలి యొక్కరుండె వధ్యుఁ డాయెను మున్ను
అడిమాటఁ దప్పినట్టి యతఁడు
బంధుయుక్తుఁ డౌచుఁ బరిమార్ప బడునంచు
నెఱుక సేయు మీవ యేగి యిపుడె. 68

తే.గీ. పురుషసింహమ ? లక్ష్మణ ? పోయి నీవు
కార్యమగురీతిగాగ వాక్యములఁ బలికి

యుచితసంభాషణమ్మున నొప్పు మీర
నాదు తుఁ మాటఁ జెప్పు వానరులపతికి. 69

తే.గీ. శాశ్వతంబగు ధర్మంబు సత్య మరసి
నీప్రతిజ్ఞను దీర్పుమీ నియతితోడ
అటు లొనర్పవ నా ప్రాణహితునిఁ జచ్చి
యమునిలోకాన నీయన్న నరయు దనుము. 70

క. అనుచున్ రాఘవుఁ డనఁగా
ననుజుండును బరమకుపితుఁ డగుచున్ సుగ్రీ
వుని కాలాతిక్రమణం
బును గు ర్తించుట నతండుఁ బొక్కుచుఁ బలుకున్. 71

చం. తన కుపకారికిన్ మరల తా నుపకారము సేయు సత్ప్రవ
ర్తనమును బూన డింక, రఘురామునిమైత్రిని రాజ్యలక్ష్మియుం
దనసతియున్ లభించుట, యెదం దలపోయఁడు. ప్రాసనేసి రా
మునిపనిఁ బూనరా డతఁడు పోవవె వానికి రాజ్యసంపదల్. 72

మ. అని యంతం గుపితుండు లక్ష్మణుఁడు రోషావేశ సంభూతుఁడై
యను" నేనే పరిమార్చి వచ్చెద ననత్యాలోలు సుగ్రీవునిం
దనమాట న్నిలబెట్టఁగాఁ దలఁపు లేదా వానికిన్, రాఁడుగా
చనిన న్వానలు, నాల్గుమాసములునున్ ఋష్యమూక జాడం గనన్.

తే.గీ. వీని వధియించి, యంగదువీరుఁ గూడి
జానకీదేవి వెదికింపఁ బూనవచ్చు
వీఁ డనర్హుండు; చాపరపృథ్వి నేల
యైహికసుఖలంపటుఁడు నిరంతరంబు. 74

తే.గీ. అనుచు విలుఁ బూని కిష్కింధ కరుగనున్న
సుగ్రమూ ర్తిని తమ్ముని నగ్రజుండు
గాంచి శమియింపఁ జేసి, కోపించరా ద
టంచు, సాధుగతినిఁ బలుకాడ మనెను. 75

తే.గీ. వానకాలంబు గడచిన వచ్చి, సీత
వెదుకఁ జేసెద నని పల్కి వెదుక రాఁడు

కాలము నతిక్రమించిన కతమె, దక్క
కీడు మన కేమి చేసె సుగ్రీవుఁ డెంచ. 76

తే.గీ. వైరి దునుమాడు రాఘవవీరవరుఁడు
పరమశాంతుండు, నాశ్రితపక్షపాతి
అర్కజునితోడ నెయ్యమే ఆత్మ నెంచి
తనదుసందేశమునె తెల్పుఁ దమ్ముఁ బంపె. 77

లక్ష్మణుఁడు కిష్కింధకుఁ జేరుట

ఉ. వీరుఁడు లక్ష్మణుండు పటువేగము నవ్వనమార్గగామియై
చేరఁగ రాజధానిఁ గడు చెచ్చెర, నడ్డపుఁద్రోవఁ గొంచుఁ బో
భూరుహ పంక్తిసాలములుఁ బోవఁగ నడ్డము వచ్చువానిఁ, జేఁ
బారఁగ వైచుచున్ శిలల పాదముల న్నుసిచేయుచుం జనెన్ 78

తే.గీ. ప్రళయకాల యమ సమాన లక్ష్మణుండు
పర్వతశిఖర మంతటి ప్రబలధనువుఁ
బూని మందర భూధరంబుపలె నొప్పి
కీశపతి రాజధానిఁ బ్రవేశముఁ గనె. 79

తే. గీ. తాను సుగ్రీవునకుఁ జెప్పఁదగినమాట
నాతఁ డొసఁగు సమాధాన మంత, మరల
తనదు, ప్రత్యుత్తరంబు లోఁదలచుకొనుచుఁ
జేరె రామానుజుండు కిష్కింధ కపుడు. 80

తే.గీ. భీకరాకారుఁ, గ్రుద్ధుని వేగ వచ్చు
రాముతమ్ముని సౌమిత్రిరాకఁ గనుచు
వణకుచు భయానఁ గీశులు పాఱి, పాఱి
ఱేనికడ కేగి తెల్పిరి వానిరాక. 81

తే.గీ. కొలి తారను గూడి సుఖించుచున్న
వానరేశుండు వినఁడాయె వారిమాట
రాజమంత్రులు విని యువరాజుఁ బంపి
ప్లవగవరులను గూడి యవ్వారు సనిరి. 82

తే.గీ. కోటప్రాకారమున ముందు గుమ్మముకడ
భీకరాకృతి నాగేంద్రువిధముగాగ
ప్రళయకాలాగ్నివలె దీప్తిఁ బఱగువాని
నంగదుఁడు డాసి నిలబడె యతనిముందు. 83

తే.గీ. వికృతరూపులు, గోళ్ళను బెద్దపళ్లు
నాయుధంబులుగాఁగల యమితబలులు
ప్లవగములు నిల్చెఁ గాయుచు ద్వారముకడ
వైరు లెవ్వరో, తమపురి వచ్చి రనుచు. 84

తే.గీ. కిలకిలధ్వను లొనరించు కీశతతుల
నిలిచియుండిన నంగదు నెమ్మిఁ గనుచు
పలికె రామానుజుఁడు, కీశపతికిఁ జెప్ప
లక్ష్మణుఁడు వచ్చెనని, తనరాక గూర్చి.

తే.గీ. అంగదా ? వత్స ? వచ్చె రామానుజుండు
వైరదమనుండు నిలిచె నీద్వారముకడ
రామవ్యసన సంతప్తుఁడౌ లక్ష్మణుండు
వినఁగ నాతనినుడి, యెంతువేని వినుము. 86

ద్వి. అని చెప్పి, అంగదాఅక్ష-సూనునకు
వెనువెంట మరలి రా వీక్షించుచుండు. 87

కం. అను లక్ష్మణునుడి వినుచుం
దనువంతయుఁ గంపమొందఁ ద్వరగా, సుగ్రీ
వునిఁ బితతండ్రిని గనె సు
ప్తుని మత్తుని ద్రాగి కైపు బొందినవానిన్. 88

తే.గీ. కామమోహితుఁడై తారఁ గలిసియున్న
వాడు కోతుల కలకలధ్వనుల వినుచు
మేలుకొనె వాని, నంగదు బాలు గూడి
ప్లతుఁడును బ్రభావుఁడు మంత్రివరులు గనిరి. 89

తే.గీ. తల్లిదండ్రుల ప్రేమొక్కుఁ దనయుఁ డంత
లక్ష్మణునిరాకఁ దెలిపె సలక్షణముగ

మహిత సింహాసనుండయి మంత్రులఁ గని
అర్కజుండు వారి కిడియె నాసనముల. 90

ఉ. రాముఁడు లక్ష్మణుం డనెడి రాజసుతుల్ భవదీయస్నేహితుల్
నీమము నీతిఁ దప్పని వినిర్మలతేజులు నున్నవారుగా,
స్వామి ? త్వదీయరాజ్యరమ సర్వము నీ కిడినట్టివార లా
రాముని సోదరుండయిన లక్ష్మణుఁడే విలుఁ బూనివచ్చెగా. 91

ఆ.వె. రామునాసతి వచ్చె నా లక్ష్మణుండు
శీఘ్రముగఁ బోయి రమ్మని చెప్పి పంపె
నంగదుని, గనుగవను గోపాగ్ని వెడలఁ
గ్రోతుల దహించునా యనఁ గ్రుద్ధుఁ డగుచు. 92

ఉ. భానుసుతా ? సభాంధవుండవై చని వే శిరసా ప్రణామ మ
వ్వానికి సల్పి కోప ముడుపందగు, రాఘవుదూతగాగ, రా
మానుజుఁ డాడుమాట విని యాచరణం బొనరింపఁగాఁదగుం
బూనికతోడ నీదు యళము న్నిలబెట్టుము ధర్మబుద్ధివై 93

తే.గీ. క్రుద్ధుఁ డాయె లక్ష్మణుఁ డని కోతిఱేడు
వినినయంత నాసనమును వీడి లేచి,
మంత్రులను గాంచి యోజించి మాటలాడె
లక్ష్మణాగ్రహమునకుఁ గారణము నరయ. 94

ఉ. ప నొనరింపఁ జెడ్డపని నెప్పుడు రామునకుం, దలంప న
వ్వానికిఁ గీడుఁ గూడ మది; వత్సలత న్నను వారు సూతురే !
పూనుచు విల్లు నే డిటకుఁ బొత్తుఁ దలంపకఁ గ్రుద్ధుఁ డౌచు, రా
మానుజుఁ డేల వచ్చె ! కత మారయఁగావలె నిప్డె ముందుగా.

తే.గీ. వైరు లెవ్వరో చాడీల వాకొని రొకొ
లక్ష్మణునితోడ మైత్రి నడంచుకొఁజుకు
మైత్రిఁ గన సాధ్యమేకాని మైత్రి నిలుప
నమితకష్టంబు. చంచల మగుట, మనసు. 95

తే గీ. రామలక్ష్మణు లన. భీతి రాదు కాని
స్నేహితుఁడు క్రుద్ధుఁ డౌటచే చింతగలుగు

నదియ కారణ మగుటచే నతులసంభ్ర
మ మొదవదె యెవ్వనికినైన మతిఁ గలంచి. 97

ఉ. రాముని మేలు, నే, మఱువరానిది ప్రత్యుపకారబుద్ధి, నే
నేమి యొనర్తు, దానిసరి, యే దగు నాకు భయం బడొక్కఁటే
ఆ మహితాత్ము నే విధిగ నాదరణం బొనరింపనేర్తు. నం
చే మది కించనొందుదు సుమీ! తలపెట్టను నే కృతఘ్నతన్.

హనుమంతుని హితోపదేశము

తే.గీ. అటుగఁ బల్కిన సుగ్రీవు ననుసరించి
మంత్రులందఱు శ్రేష్ఠుండు మాన్యుఁడైన
హనుమ పలుకాడఁదొడఁగెఁ గీశాధిపతికి
శాస్త్రవిహిత గురూపదేశంబుపగిది. 99

ఉ వానరనాథ! నీవిటుగఁ బల్కుట నీసహజంబు, ధర్మమున్
గానఁగలట్టి నిన్ను భువి కాంతుని జేసినవారి, విస్మృతిం
బూనవు, వింతగా దిది, యమోఘబలంబున నీనిమిత్తమై
దీనజనావనుండు రఘుధీరుఁడు వాలిని సంహరింపఁడే. 100

తే.గీ. ప్రణయకోపంబు వహియించి రాముఁ డంపె
లక్ష్మ. వర్ధను. లక్ష్మణు భ్రాత నిపుడు
సంశయం బించుకయు లేదు సంస్మృతిఁ గను
వచ్చెను శరత్తు మఱువఁగా వలనుపడునె. 101

తే.గీ. దిశలు నదులు కొలంకులు తేజుఁ గాంచె
గగనమున తారకావళి గ్రహములన్ని
నిర్మలముగాగ నున్నవి నింగియందు
నంబుదంబులు లేవుగా నరయు మీవ. 102

తే.గీ. యుద్ధ మొనరింపఁదగు కాల మిద్ధచరిత
వచ్చెఁగాని ప్రమత్తుఁడ వై తివీవు
రాఘవుఁడు దానఁ బంపెఁగా భ్రాత నిపుడు
తప్పె సంకేతకాలంబు దానిఁ గనవొ! 103

తే.గీ. ఆడితప్పిన నపరాధ మరసి, యిపుడె
అంజలి ఘటింపఁదగును రామానుజునకు
వేఱుమార్గంబు గాంచ నవ్వీరు శాంతి
పరుప, సుప్రసన్నునిఁ జేయవలయు నతని. 104

తే.గీ. పార్థివహితంబె, పాటించి పలుకవలయు
రాజభీతిని జెప్పఁగారాదు కల్ల
తగ ముఖప్రీతిఁ, బలుకాడదగదు, భీతి
వీడి తెలుపఁదలంచితి విహితవిధము. 105

తే.గీ. దేవ దానవ యుత జగత్త్రితయ మెల్ల
నెవఁడు కోపించి విల్లెత్త నీల్గు; నెవఁడు
సఖుఁడొ యుపకారియో సుప్రసన్నుఁ డెవఁడొ
వాడు కోపింపనగు పని పనికిరాదు. 106

తే.గీ. బంధుయుతుఁడ వౌచు వెడలి పట్టిఁ గూడి
సల్పుము ప్రణామమ్ము, ప్రసన్నుఁ డగుచు
లక్ష్మణుం డనునానఁ బరాకు లేక
ఆచరింపు, ము న్నీ వాడినటుగ రాజ ! 107

తే.గీ. భ ర్తనుడిఁ బాలనము సేయు భార్యవోలె
లక్ష్మణాధీనుఁడవు గమ్ము ప్రతినఁ దీర్చి
రామ, రామానుజుల నతిక్రమణ మూన
రాదు మదినైన నల్లించరాదు రాజ. 108

తే.గీ. రామ లక్ష్మణ, దివ్యాస్త్రరాజిబలము
సహజ దేహబలంబును సాటిలేని
వగుచు నీ కెఱుకయె గద! అట్టివారి
ననుసరించుటయే యుక్త మని తలంచు. 109

కం. హనుమంతుని వాక్యంబుల
విని యంగదుఁ బంపె రాజు వేగమె తనతో
గొని రా, లక్ష్మణు, నాతఁడు
సని తోడ్కొని రాముతమ్ము చనియెన్ బురికిన్. 110

లక్ష్మణుఁడు కోటలోఁ బ్రవేశించుట

చం. పురమునఁ జొచ్చి లక్ష్మణుఁడు పోవుచుఁ గోపవిలోకనంబులం
బఱపుచు నుండె వానిఁ గని వానరమూకలు భీతచిత్తులై
బిరబిర మార్గము న్విడిచి వెళ్ళిరి ప్రక్కలనుండి చూచు వా
నరులను నిష్ఠురాగ్రక్రూ నయనంబుల గాంచు సుమిత్రసూతియున్

కిష్కింధ నాగరికత

తే.గీ. తీర్చిదిద్దినపురమున నేర్చి కూర్చి
కట్టినట్టి సౌధములు దుకాణములును
వెండి బంగారు నాణెంబు వెలల కిచ్చు
నంగడులుఁ గల కిష్కింధ నరుగుచుండె. 112

సీ. రమణీయ మంజుల రత్నకాంతులఁ జిమ్ము
హర్మ్యపంక్తులతోడ నలరుపురము
ఫలపుష్పశోభిత ప్రమదావనంబులు
కనులపండువు సేయఁ గలుగుపురము
లలిత మృదుతనూలతల నందకత్తెలు
వీధులఁ దిరుగాడ వెలయుపురము
రత్నాల కొనుగోలు యత్నంబు దీపించు
నంగళ్ల గలిగిన నతులపురము

తే.గీ. పుష్పిత లతా సుగంధ సమ్మోదకరము
చందనాగరు కస్తూరి సకలదివ్య
లేపనంబులతో గుబాళించు పురము
విపుల రథ్యల సౌమిత్రి వెడలుచుండె. 113

తే.గీ. అంగదుని మేడ మైందుగృహంబు, ద్వివిదు,
గవయుని, గవాక్షు శరభుల గజుని వేశ్మ
ములను దాటి విద్యున్మాలి నిలయ మవల
నలరు సంపాతి మార్కొక్షు హనుమ, కుముదు. 114

తే గీ. వళుల యాలయంబుల, వీర బాహు, వీర
జాంబవంతు, నీలు సుపాటు సౌధములను

ధనము ధాన్యాదులను గూడి తనరువాని
రాజమార్గంబునం గాంచె లక్ష్మణుండు. 115

ఆ.వె. సచివ హర్మ్యములను సైనికోద్యోగుల
వాససౌధములను వరుసగాగ
రాజమార్గమందు రాజిల్లు వాటిని
దాటి లక్ష్మణుండు దారివెంట. 116

శా. ప్రాకారావృతమున్ మహోతరులతా వారప్రయుక్తంబునున్
నాకాధీశ్వరు సౌధరాజనిభ నానారత్నసంకాశమున్
రాకేందుద్యుతి సంప్రకాశమునునౌ రాణ్మందిరం బంత, నా
లోకించెన్ రఘునందనుండు, కుపితుండున్ రామకార్యార్థియున్

తే.గీ. ద్వారపాలక తతి నిరోధంబు గనక
సప్తకక్ష్యలఁ దాటి లక్ష్మణుఁడు గాంచె
హైమపర్యంక స్వర్ణాసనాళిఁ గూడి
యలరుచుండిన, కీశేశు నంతిపురము. 118

తే.గీ. అందక త్తెలఁ బాడుచు నాడువారి
రూప యౌవన గర్వ స్వరూపలఁ గనె
మధురసుస్వన తంత్రీసమన్విత సమ
గీతములఁ బాడు స్త్రీల సంగీతము వినె. 119

ఆ.వె. అంతిపురమునుండి, యాలకింపఁగఁ దగుఁ
గాముక్రీడఁ దెలుపు గజ్జ లందె
ల ధ్వని, వినుచు, వినుచు లజ్జించె సౌమిత్రి
యిపుడుగూడ నటుగ నర్కజుఁ గవి. 120

తే.గీ. స్త్రీవిలోలునిగాగ సుగ్రీవు నరసి
భీకర జ్యా, నినాదంబు వింటి నెత్తి
లక్ష్మణుం డంత సల్పఁగా ప్లవగవిభుఁడు
భీతిఁ జెందుచు వణకుచుఁ బ్రియను గాంచు. 121

చం. వెను, గుణ టాంకృతిన్ వినుచుఁ బీతమునం జలియించి అంగదుం
డనిన తెఱంగునన్ రఘుకులాన్వయవీరుఁడు లక్ష్మణుండు వ

చ్చెనని తలంచి నోటఁ దడి చేఁప్పడు, భీతమనంబుతోడఁ దా
రను దనప్రక్క నున్న యభిరామను గోరె హితంబు సల్పఁగా.

తార లక్ష్మణుని కడ కేగుట

ఉ. ఓ నలినాక్షి? లక్ష్మణుఁ డహో సవాజంబుగ సాత్వికుండు, వి
ల్లూనుచుఁ గోపియై యిటు మహోద్ధతి వచ్చిన హేతు
వేమియో !
ఏ నొనరింప రాఘవుల కెట్టిదయేనియు నెగ్గు నెప్డు ; రా
మానుజుఁ గోపకారణము నారసి, నేఁ గనఁజెల్లు నాతనిన్. 123

ఉ. ఓ సుముఖీ? సుమిత్రసుతు నొప్పుగ ముందుగఁ జూడు మీవ; నా
దోసము లేదు, కాని కుపితుండుగ నుండఁ డకారణంబుగా
నీసు వహింప రార్యజను లెప్పుడు స్త్రీయెడ, మంచిమాటలం
జేసి ప్రసన్నుఁ; గోపగతిఁ జెందిన హేతువు సంగ్రహింపుమా.

తే.గీ. తార మదవిహ్వలాక్షి, పాదయుగళి తడ
బడఁగ సంభోగవివశత బంగరుమొల
త్రాడుఁ గాంచీగుణంబు వ్రేలాడుచుండ
స్తనభరంబున వంగిన తనువుతోడ. 125

చం. విడివడుచుండఁ గోకముడి వేణియుఁ, దొట్రుపడంగ పాదముల్
తడయక రాఘవాన్వయుని దగ్గర నిల్వఁగఁ దార, కోపమున్
విడిచి, మహోత్కఁ డంతఁ గపివీరుని తన్విని గాంచి, మోము, వే
ముడుచుచు వంచి, యామె నుడువుల్ వినుచుండి ప్రసన్నుఁడా
తఁడిన్. 126

ఉ. పానమదాన లజ్జ విడి వచ్చిన తార, ప్రసన్నుఁడైన, రా
మానుజుఁ గాంచి పల్కె; నిటు లాగ్రహ మూనఁగ హేతువేమి?నీ
యానను మీఱఁజాలఁ గలడా? యెవఁడైనను, మీఱియున్న, దా
వానలమంటె చొచ్చుటకదా? యెవఁ డాగతిఁ బోవు లక్ష్మణా?

తే.గీ సాంత్వవచన, మళంకిత వాక్య మిటుగఁ
బలుకు తారకు సౌమిత్రి బదులు చెప్పె

కాముకుండయి ధర్మార్థకర్మ వీడి
మెలఁగు నీభ్రష్ట: నీ కిది తెలియ దొక్కొ ? 128

తే.గీ. పాన మొండె తలంచు నీభ్రష్ట యిపుడు
మంత్రులను గూడి పాలన మఱచిపోయె
నార్తులము, మమ్ముఁగూడను నాత్మఁ దలఁపఁ
డతఁడు, కాముకుండగుచు విస్మృతిని గాంచె. 129

తే.గీ. వర్ష ఋతువు నాల్గు నెలలు వ్యవధిగాగ
యుద్ధసన్నాహ మొనరింప నొప్పుకొనిన
మాట ప్లవగేశ్వరుఁడు నేఁడు మఱచిపోయె
పానమత్తుఁడు మదలోలుఁ డైనవాఁడు. 130

తే.గీ. ధర్మ మర్థించువాఁడు మద్యంబుఁ గొనఁడు
పాన మర్థంబు ధర్మంబుఁ జూడుసేయు
చివఱఁ గామంబుగూడ నశించిపోవు
పరమగతి లేనివాఁడుగా పానపరుఁడు. 131

కం. ఉపకృతి నేసినవానికి
నుపకారము మరల నేయనూనమి ధర్మం
బపగతమగు, చెడుఁ గామం,
బుపకారిని గోలుపోవు, నుడు, గర్థంబున్. 132

తే.గీ. సత్యధర్మపరాయణ సహచరుండె
అర్థకామంబులకు మూల మగుటవలన
ముఖ్యుఁ డట్టివానిని గోలుపోవ, వాన
రాధిపునకు నశించెడి యవియు నెల్ల. 133

తే గీ. కార్యతత్త్వ మెఱుఁగుదాన? కపివరుండు
నేఁడు ప్రత్యుపకారంబు వీడియుండె
మమ్ముపేక్షించె యోజింపవమ్మ నీవె
మే మెనర్పఁగఁదగు కార్య మేమొ చెపుమ? 134

ద్వ. అని లక్ష్మణుండను నంతతో నతని
మనసును గ్రహియించి మారాడె తార

ద్వి. మనమును గరగించు మంచిమాటలను
వినయంబు తొలుకాడ బ్రియకరంబుగను. 135

ఉ. కోపముఁ బూనుకాల మొకొ! కోసలరాజసుపుత్ర? వీర? మీ
ప్రాపున, నేడు వర్ధిలెడివాడు, విధేయుఁడు మీకు, మిత్రుఁడున్
మీపనిఁ దీర్పనుండెను సుమీ; యిపు డించుక కామవశ్యుఁడై
లోప మొనర్చె; నేమటిన లోటు సహించి క్షమింపఁగాఁ దగున్

తే.గీ. సాత్విక గుణప్రకృష్టుండ? సత్యమూర్తి
తపసివై, అల్పులపయి క్రోధంబుఁ గనుదె
ఉత్తములు కోపవశులౌట యొప్పునొక్కో!
మీకుఁ గల కోపహేతువు నాకు దెలిసె. 137

చం. ఎఱుఁగుదు జానకిన్ వెదుక నేమటినాడు కపీశ్వరుండు, నే
నెఱుఁగుదు రాఘవుం డిటుగ నీసు వహించెను దాన మిత్రుపై
నెఱుఁగుదుమీ మహోపకృతి నిప్పుడు దానికి మాఱుసేత, నే
నెఱుఁగుదుఁ గోపకింపదగునే? సఫలీకృతుడౌను రాముఁడున్

తే.గీ. కాముకుఁడ వీవు కావడె కారణంబు
కాముకునిపైన గోపంబు గలుగుటకును
మన్మథుని వశుండవుగాని మహితమూర్తి
వగుట నాతనిశక్తి నీ వరయలేవు. 139

తే.గీ. అతని శక్తి సహింపఁగా నలవిగాదు
వానరేశుని, మన్మథాధీనుఁ జేయు
స్త్రీమహాశక్తి నాకు దెలియును గామ
తంత్ర మెఱుగమి నీవు క్రోధంబుఁ గనితి. 140

ద్వి. వలఱేనిచేఁ బిక్కి కులుకెడివాడు
తలఁచునే కాలంబు ధర్మార్థములను. 141

ద్వి. మనుజుండె యోపఁడు మన్మథుగుటికి
వనచరుం డెటు వానిశారిని మీఱు. 142

ద్వి. తపసులై మనుచుండు ధర్మజ్ఞులైన
చపలులై కామానఁ జరియింప రొక్కొ. 143

ద్వి. చపలుండు కీశుండు సహజంబుగాగ
నపురూపమగునొక్కొ యతఁడు చలింప. 144

ద్వి. ననుఁ జేరి క్రీడించు నినజు, సోదరునిఁ
గనికరింపగఁ దగుఁ గంజాక్షు? వీర? 145

ఉ. కామపరుండె, కాని రఘుకాంతుని కార్యము వీడలేదు, శా
ఖామృగరాజు నల్దెసలఁ ; గాపురముండి సుఖించు, వానర
స్తోమము, రా ననుజ్ఞ నిడె శూరులు, వీరులు, కీశవాహినుల్
నీమముతోడ వచ్చి పురి నిల్చిన విప్పుడె రాఘవార్ధమై. 146

తే.గీ. అంతిపురమున నుండెడి యాడువాండ్రఁ
జూడరాదని తలపోయు చొప్పు వలదు
స్నేహితుల భార్యలను జూడఁ జెడుగులేదు
రమ్ము లక్ష్మణ ? అంతిపురంబునకును. 147

తే.గీ. రామకార్యార్థి; వానరరాజుఁ జూడ,
ద్వారపడెడివాడు; సౌమిత్రి తార పిలువ
నామెతోడుతఁ జని చొచ్చి యంతిపురము
కామినీయుతు సుగ్రీవుఁ గాంచె నచట. 148

చం. కనకవిభూషణప్రతతిఁ గ్రాలుచు; రత్నమయప్రదీప్తమై
తనరెడి సింహపీఠమునఁ దాల్చి ప్రసూనవితానహారముల్
వనితలఁ గూడి హేలమెయి వర్తిలు కీశధరాధినేత, రా
ముని యనుజుం గనెన్, నిలిచె ముంగల వానికి కంపితాంగుఁడై.

తే.గీ. రుమను గౌగిటఁ జేర్చి కూర్చుండియుండి
ప్లవగనాథుండు, లక్ష్మణురాకఁ గనఁగఁ
ద్రుళ్ళిపడి యాసనమువీడి తొట్రుపడుచు
నిలిచె, వనిత లందఱుఁగూడ నిలిచి రంత. 150

ద్వి. కామినీలోలుని కాంతాపరివృతుని
జేమోడ్పుతో ముందుఁ జెచ్చెర నిలుచు. 151

ద్వి. ప్లవగనాథుని గాంచి పటుకోప మూని
జవ మొప్పఁ బలుకాడె సౌమిత్రి యంత. 153

సుగ్రీవునకు లక్ష్మణుని హితోపదేశము

చం. ఎవఁడు బలాన్వితుం డగుచు నేలిక యైనను, రాజు, గాఁడు పో
ఎవఁడు జితేంద్రియుండగుచు నెప్పుడు దీనదయాపరుండుగా
నెవఁడు పరోపకారమునె నెక్కుడుగా నొనరించుచుండు, నా
భువి పరిపాలకుం డెపుడుఁ బొందు మహోన్నత కీర్తిసంపదల్

చం. ఎవఁ డుపకారినే మఱచి యెప్డు కృతజ్ఞతఁ జూపకుండునో,
ఎవఁడు సుధర్మము న్విడిచి యేలికగా మనఁజెల్లుచుండునో,
ఎవఁడు వృథా ప్రతిజ్ఞ లొనరించుచు మిత్రుల మోసగించు నా
భువిపతికంటెఁ బాపి మఱి భూమిని వే ఱొకరుండు చెప్పుమా.

ద. కీశాధిపా? యొక్క, యశ్వార్థమై సత్యము న్వీడుచో నూఱు
గుఱ్ఱాల హత్యామహాపాపముం బొందుగా ;

ద. గోవర్థమై వీడగా సత్యము న్వోయి గోహత్యలం జేయు
పాపంబు నొందుంగదా ?

ద. శాఖామృగాధీశ్వరా ? పూరుషుంబట్ల బొంకాడఁ గో, నాత్మ
హత్యన్, వినాశంబుగా బాంధవుల్, దోష మంటుంగదా !

ద. ఇం కెంతయో పాప మూహింపుమా? రాఘవుంబట్ల నే ని
వసత్యంబుగా వర్తిలన్. 155

తే.గీ. మున్ను కృతకృత్యునిగఁ జేసి యున్న హితుల
మఱచి ప్రత్యుపకారంబు మరలఁ జేయ
నట్టివాఁడె కృతఘ్నుఁడో యట్టివాఁడె
వధ్యుఁడు సమస్తభూతాళి వలన రాజ ? 156

తే.గీ. బ్రహ్మహత్యవలన సురాపానమునను,
బ్రాహ్మణ స్వర్ణ మపహరింపఁ బడినయెడ
గురుని భార్యను గూడుటఁ గూడు దోష
ములకు నిష్కృతిఁ దెల్పిరి మున్ను బుధులు. 157

తే.గీ. కాని పరిహార మేమియు లేనిపాప
మనె, కృతఘ్నతఁ గూర్చి స్వాయంభువుండు
మనువు మును కృతఘ్ననిఁ గని వనచరుండ
పడయవే నీ విటుగ మహాపాతకంబు. 158

ఉ. ఆడినమాటఁ దప్పిన మహాదురితాత్ముఁడ వీవు, ముందు మా
తోడఁ గలట్టి నీ పనిని దొందరగాఁ గొనసాగఁజేసి, యీ
నాఁ డది విస్మరించితివి నాడు శరత్తుప్రవేశమౌ తఱిన్
వాడలవాడల న్వెదకువాఁడను సీత నటంచుఁ బల్కవే. 159

కం. ఇదె, గాక, కృతఘ్నత యె
య్యది యగు, ననిన గతి వీడవొ ! కానియెడన్
మది రాఘవుపనిఁ దలఁచుచు
విదితంబగు కార్య మూనవే ? ప్లవగేశా ? 160

కం. కప్పల క్రిందఁదలంచినఁ
గప్పవలె నటుచుఁ జాముగతిగా నీవుం
జెప్పవె మాట లసత్యం
బొప్పఁగ సర్పంబురీతి మోసము సేయన్. 161

ఉ. పాపుఁడ వీ పటంచు మది భావన సేయక రాఘవుండు, నీ
ప్రాపగునట్లు చేసె నిటు వానరరాజ్యము నేరికేనియుం
గాపురముండు నొక్కొ ? కలకాలము కష్టము ? రాజ్యమేలుచుం
జూపవు రాముపట్ల దయ క్షుద్రసుఖంబుల మున్గితేలుచున్. 162

ఉ. ఇప్పుడయేని నీ సుడిని నేర్పడఁ దీర్పఁ బయత్న మూనుమీ
గొప్ప ఘటింప; నెయ్యమున గోసలరాజు సహించు నిన్ను రా
మప్ప కృతార్థతం గనెడి యట్లొనరింపవయేని, నీవె నీ
ముప్పును గోరువాఁడ వయి పోయెద వీవును వాలిచారినే. 163

ఆ.వె. వాలి చనిన బాట బహిరంగముగ నుండె
మూయఁబడఁగలేదు పోవలంతె
అన్నతోడ మైత్రి నందగాఁ గల వంత
రాముఁ డలిగెనేని ప్లవగనాథ ! 164

తే.గీ. వజ్రసన్నిభ రాఘవ బాణకాంతి
బాగుగా మున్ను చూడవే; భయములేక
రామకార్యంబు మబుచితో! ప్లవగనాథ ?
తుచ్ఛసుఖముల నిత్యసంతుష్టిఁ గనుచు. 165

వ. కను లెట్టజేసి లక్ష్మణు డిట్లు పలుక
విని తార మారాడు విసయంబుతోడ. 166

ఉ. నీ విటు నిందసేయఁ దగునే? కుటిలుండును గాడు, సూన్నతం
బే వలుకాడువాడును నొకింత కృతఘ్నుఁడు గూడఁ గాఁడు సు
గ్రీవుఁడు మీసఖుండుగఁ జరించుచునుండినవాఁడు, నేఁడు రా
మావసరార్థి చేయఁదగు యత్నముఁ జేయుచునుండె లక్ష్మణా.

తే.గీ. వనచరేశుఁ గృతఘ్నుడం చనఁగరాదు
మీ యుపకృతిని, మఱువక మీకు మారు
సేయనుండినవాఁడు కీశేశుఁ డెంచ
వారుల సైన్య మెల్ల రా పంపె నాన. 168

చం. వనచరరాజ్య మిచ్చితిరి భార్య నొసంగిరి నేనుగూడ నా
తని వశమైతి నేటికిఁగదా తరుణంబు లభించె, సౌఖ్యముం
గన, వనితావిలోలుడయి; కానల కొండలఁ గోన లందునన్
మనిమని, చాలకాల మిటు మారుట వింతయె చెప్పు లక్ష్మణా?

మ. వరమౌనీంద్రుఁడు యోగిపుంగవుఁడు విశ్వామిత్రుఁడే మేనకా
పరిరంభంబునఁ జిక్కి కాలము గణింపం జాలఁ డాయెన్ వనీ
చరుఁ డేరీతిగఁ గాలమారమణుల నెంచంగల్గు. నీ వీ సహో
దరుదోషంబు తుమింపఁజాలవొ సుమిత్రానందనా ? లక్ష్మణా ?

ఉ. కొంచెము కాల మిప్పు డనుగుండని యుండినరీతి మించె నీ
వెంచగరాదు దానిని, నహీనబలాఢ్యులు లంకఁ గోట్లకున్
మించిన దైత్యులుండిరి సుమీ మన మా రిపుసేననంత, వే
ధించినఁ గాని రావణుని తేజము డుల్లదు చావఁ డాతఁడున్.

తే.గీ. వాలి మును చెప్పియుండె రావణునిబలము
లంక లక్షకోటుల మూడులక్షల యసు

వదియువేలగా రాక్షసబలగ ముండె
మఱియు నెందఱో రక్కసుల్ మనుదు రచట. 172

తే.గీ. ఆన నిచ్చిన వానరసేన లెల్ల
వచ్చి నినుఁ గొల్వఁగలవు రావణుని జంప
నైనికులు లేక సుగ్రీవుశక్య మెక్కొ?
నైన్యతతిఁ గూర్చి కపిరాజు సమర మూను. 173

తే.గీ. లంకలోఁ గల రాక్షసరాజి నెల్ల
దునిమి రావణు వధియించి జనకజాత
నల్లె కొనితెచ్చి రామున కప్పగించు
నర్కజుఁడు నీవు కోపంబు నందదగదు. 174

తే.గీ. వానరాధిపు భార్యలు భయముఁబడ
సుప్రసన్నుండ వికగమ్ము శుభము గూడు
ననుచుఁ దార వల్క వినిరామానుజుండు
సంతసము జూపి యంతఁ బ్రసన్నుఁడాయె. 175

తే.గీ. సుప్రసన్నుని, లక్ష్మణుఁ జూచి యంత
నర్కసూనుండు వీడి భయంబుఁ గంత
గత సుగంధమాల్యముఁ దన కరముచేతఁ
ద్రెంపి, నేలను బడవై చెఁ దెంపుఁ జేసి. 176

తే.గీ అంత మన్మథుగుటినుండి యవలఁ బడుచు
మనసిజ వికారమును వీడి మాన్యతఁ గన
లక్ష్మణుని గాంచి వినయానఁ బ్లవగవిభుఁడు
విశదపరుపఁ గడంగెను స్వీయవిధము. 177

సుగ్రీవుని పశ్చాత్తాపము

ఉ. రాదని యెంచియున్న కపిరాజ్యము, కీర్తి, రమావిభూతి, సం
పాదన మూని యిచ్చె రఘువర్యుఁడు వీరుఁడు శూరుఁడౌట స
మ్మోదముతో మహోపకృతిఁ బొందితి దానికి సాటిగాఁగ, నే
నే దొనరింపఁగాఁగల? మఱే దిల రాముని కార్యతుల్యమౌ. 178

ఉ. వీరుఁడు రాఘవాన్వయుని విక్రమతేజము లే నెఱుంగనే
భారగు సప్తవృక్షములఁ బర్వతరాజము బాణ మొండెగా
దూరుచు నొక్కపట్టున విదూషితమై చనఁజేసె. నా మహా
ధీరుఁడు, స్వీయకార్యమునఁ దేజమునం బురుషోత్తముండెగా.

చం. ఘనుఁడు మహాబలుండు భువి కాంతుఁడు రాముఁడు నారి లాగ నా
ధ్వనికిఁ జలించె భూమియును బర్వతముల్ రజనీచరున్ రణం
బున దునుమాడి జానకిని బొందఁగలాడు స్వకీయప్రజ్ఞ నా
తని వెనువెంట నుండుటయె తప్ప మఱే మికఁ జేయఁగాఁగలన్.

తే.గీ. రావణవధార్థమై సైన్యరాజి నడుపు
పూరుషోత్తము వెంటాడి పోవఁగలను
నంతమాత్రాన, నది సహాయంబుగాదు
నేను మీకింకరుండను గానె వీర ? 181

తే.గీ ద్వేష్యునెడ నన్యభావంబుఁ ద్రియతముండు
పెట్టడని కొంతకాలంబు గిట్టఁజేసి
నట్టి తప్పు క్షమార్హంబె యగునుగాదె
తప్పు క్షమియింపవేడెద ధార్మికుండ. 182

లక్ష్మణ సహనము

చం. అనఁగ వనీచరేశ్వరుఁడు హస్తములన్ జతజేసి నమ్రతం
దనమును ముందు నిల్చి, తన తప్పు క్షమింపఁగఁగోరు, భక్తునిం
గని, ముదమొంది, భాగవతమాన్యునిగాఁ దలపోసి యాతనిం
దన సహజమ్మ్ము భాగవత ధర్మము నెంచుచు లక్ష్మణుండనున్.

తే.గీ. ధర్మమార్గంబు వీడని ధార్మికుండు
సుపకృతిని విస్మరింపని యోధుఁ డెపుడు
బలుకురీతిగఁ బల్కితి ప్లవగనాథ !
నాథుఁడవు రాము డింక సనాథుఁ డాయె. 184

ఉ. చేసిన తప్పు నొప్పుకొను శ్రేష్ఠులు లే రిల, నీవు రాముఁడున్
భాసిలువార లిట్లుగ, ప్రభావమునన్ శుచిఆర్జనంబులన్

నీసరి నీవె దానన వనేచరరాజ్యముఁ బొందినావు. సిం
హాసన మెక్కఁగాఁగలుగు నర్హుఁడనీవె సునిశ్చితంబుగాన్.

ఆ.వె. సీసహాయమునఁనె నెయ్యుండు రాముండు
రావణు వధియించి రామఁ బడయు
నిటుగ దైవవిధిగ హితులైరిగా మీరు
సములు, నిరుపమ బలసాహసముల. 186

ఉ. ఆలినిఁ గోలుపోయి కడు నార్తిని గుందెడి రాముఁ జూడఁగాఁ
జాలక గోప మూనితిని సఖ్యుఁడ? నే పరుషంపుమాటలం
దూలితి నిన్ను దీని మదిఁ దూఱఁగనీయక నన్ క్షమియింపుమీ
కాలము మించకుండ రఘుకాంతుని గాంచఁగ వెంట
రమ్మికన్. 187

తే.గీ. ఆత్మపత్నీవియోగాన నార్తిఁ గుందు
సఖుని యోదార్చ నావెంట సాగిరమ్ము
చేయఁగాఁగల కార్యంబు స్నేహ మెంచి
యింతకంటెను వేఱొండు నే, తలంప. 188

వానరుల రాక

ద్వి. సంతసం బొందుచు సౌమిత్రునుడిని
చెంతనుండిన హనుమంతుని జూచి. 189

ద్వి. పిలువఁబంపుము కీశవీరుల నిపుడె
నలుదిక్కులకు వేగ నాయాన రాగ. 190

ద్వి. నీలు డింతకుముందె నియతి నాయానఁ
బాలించి పిలిపించె వానరతతుల. 191

ద్వి. పదినంబుల రాని ప్లవగంబు లెల్ల
బ్రదుకరు శిక్షింతుఁ బంపు మీయాన. 192

ద్వి. అని అర్కజుం డను నంత నా హనుమ
పనిచె దిక్కుల కెల్ల ప్రముఖవానరుల. 193

ద్వి. కొని యొనియానను జనినారు కపులు
వెనువెంట నాకాశవీధిలో బాఱి. 194

ఉ. కొండలఁ గోనలన్ గుహల ఘోరవనంబుల నీటితావులం
దండమ్ములై చరింపఁగల స్థానములన్ మునులుండు తావులం
దుండు సమస్తవానరులతో నృపునాజ్ఞను దెల్పి, వారలు
ద్దండగతిన్ ఖగంబులవిధంబున వచ్చిరి రాజధానికిన్. 195

సీ. అంజనగిరినుండి యంజనవర్ణులు
ముక్కోటివచ్చినా రొక్కమాటు
అస్తాద్రియందుండి యరుదెంచినారలు
పదికోట్ల కాంచనవర్ణులపుడె
కైలాసముననుండి కదలి వే వచ్చిరి
శ్వేతవర్ణములవారు వేయికోట్లు
ఫలమూలములఁ దినుచలిమలవారలు
దళలక్ష కోటులు తాల్మి దిగిరి

తే గీ. వింధ్యనుండి వచ్చిరి పెక్కువేలకోట్లు
రక్తవర్ణులు జలధితీరములనుండి
నారికేళంబులను దినువారు, వనుల
గుహలఁ గలవారు వచ్చిరి కోట్లకొలది. 196

తే.గీ. నలుని పంపునఁ గోతులఁ బిలువఁజనిన
వానరులు హిమాద్రి కరిగి వచ్చునప్పు
డచ్చట లభింపఁ దెచ్చి దివ్యఫలంబు
లిడిరి సుగ్రీవునకుఁ గాన్క నెలమితోడ. 197

తే.గీ. కాన్క నిడి కోతిమూక రాకఁ దెలుపంగ
వారు లక్ష్మణుం డట గలపట్టునందె
ప్లవగపతి వించు నావార్తఁ బ్రమద మొంది
వారలను మంచిమాటలఁ బల్కి పంపె. 198

తే.గీ. తనదు పని దీరె రాఘవుపనియు దీరు
ననుచు సంతుష్టిఁ గనె ప్లవగాధిపుండు

వినుచుఁ గనుచుండి యిది, కీశవిభున కంత
వీరవరుఁడు లక్ష్మణుఁ డను బ్రేమ మీఱ. 199

తే.గీ. పోవఁదగు నింక మనము రాముని గనంగ
విడిచి, కిష్కింధ యని లక్ష్మణుం డనంగఁ
బరమహర్షుండు సుగ్రీవపార్థివుండు
వల్లె యనుచు నీయాజ్ఞ మై వచ్చెదనని. 200

ఉ. ఎల్లరఁ బంపి వానరధరేశుఁడు రాఘవు తమ్ముఁ గూడి, నే
పల్లకి నెక్కి వెంబడి ప్లవంగచమూచయ మెల్ల స్వీయరా
ష్ట్రల్లజు రాజలాంఛనవిధానమునం గొలువంగ, నేగి ఆ
సల్లలితాంగు రాఘవుని సన్నిధిఁ జేరెను భూధరంబునన్. 201

సంపూర్ణము.

ఆశ్వాసాంత పద్యములు

ఉ. ముక్తి నపేక్ష సేయు మునిఁ బోలినవాఁడను గాను, నీ దయా
సక్తతనే తలంచి నను సాకఁగఁ గోరుచునున్నవాఁడ, నీ
భక్తిపరత్వమే సతము పాడుకొనన్ హృది, పాడువాఁడ, నీ
భక్తికి మించినట్టి కృపి సల్పఁగఁ గోరుటలేదు రాఘవా. 202

మ. ఉపవాసవ్రత మూనలేనుగద ! దివ్యోపాసనన్ సల్పఁగా
దపముం జేయఁగ లేనివాఁడగద! ని స్తర్పించుచెట్లింక నం
చెపుడు నీ్నతలఁ బే హృదంతరమునందే నుంచుచున్నాఁడ నీ
యుపవాసంబును గోరి బ్రోవుము కృపాయుక్తుండవై
రాఘవా ? 203

ద్వి. అన్యథా శరణంబు నా స్తి యటంచు
సన్యసించినగాని జలజాక్ష గనవ. 204

ఇది శ్రీ గోవిందరామాయణమున,
ధార్మికరాముఁడను కావ్యంబున
షష్ఠ్యాశ్వాసము
సంపూర్ణము.

శ్రీరామాయ నమః

శ్రీ గోవింద రామాయణము

ధార్మికరాముఁడు

అన్వేషణాశ్వాసము

కం. చేతుల మొగిడించుచు నినుఁ
బ్రీతిం జేరంగ భక్తుఁ బ్రేముడిఁ గనవే
చేతము నీదరి, నుంచఁగఁ
బూతంబయి పూర్వకర్మ పోవదె రామా. 1

సుగ్రీవుని వినయము

తే.గీ. చేతులను మోడ్చి చిత్తంబుఁ జేరఁదీసి
అర్కజుఁడు రాముఁనెదుట చాసోహమనుచు
నిలిచె కిలకిలంబుగ ధ్వని సలుపుచుండి
ప్రణతిఁ జేయుచు నున్నవి ప్లవగతతులు. 2

తే.గీ. చేతులను మోడ్చి తలలపై కోతిగములు
ప్రణతి సల్పుటఁ గను రఘురామవిభుని
అంఘ్రులకు నర్కజుండు సాష్టాంగవినతిఁ
గడఁగ లేవనెత్తి యతని కౌగిలించె. 3

రాముని హితోపదేశము

ఉ. ప్రేమను మైత్రిఁ జూపి రఘువీరుఁడు, సూర్యసుతుండు నమ్రుఁడై
భూమిని గూరుచుండఁ గని పొత్తుగ వానికిఁ బల్కె నెప్పుడుం
గామము ధర్మ మర్థములఁ గాల మెఱింగి యెవండు పొందునో
నీమము నీతియుం గలిగి నేర్పున, వానినె రా జనం దగున్. 4

చం. ఎవఁ డరిసూదనుండగుచు నెప్పుడు మిత్రుల నాదరించుచుం
ద్రివిధఫలంబు లొందుచు, విధి న్గమనించుచు నుండునట్టి భూ

ధవుఁ డగువాఁడె, రాజవిధిఁ దప్పనివాఁడగు రాజు; లోకభా
ధవుఁడును, ధర్మతత్పరుఁడు, తథ్యము వానరరాజశేఖరా. 5

ఆ.వె. దాడి వెడలుట కిది తరుణంబు కాదొకొ;
వర్షకాల మేగెఁ బ్లవగరాజ?
మంత్రితతులఁ గూడి మంతన మొనరించి
యత్నకార్యసిద్ధి నరయు మీవ. 6

సుగ్రీవుని హృదయార్పణము

ఉ. ఓపురుషోత్తమా? రఘుకులోద్భవ? శత్రుభయంకరుండ? నీ
ప్రాపున శాశ్వతంబయిన రాజ్యము కీర్తియు సర్వసంపదల్
ప్రాపిలెఁగాదె, యివ్వి పునరాగమనం బగునంతమాత్ర నే
నేపగిదిన్ మహోపకృతి నిన్ మఱువంగలవాడ రాఘవా? 7

చం. ఉపకృతి నొందినట్టి నరుఁ డొప్పుగ మా రొనరింపఁడేని, వా
డెపుడును దూషితుండె యగు నే నలుమూలల, నున్న వీరులా
కపులకు వార్తఁ బంపితినిగా, కడు వేగమ రమ్మటంచు, వా
రిపు డరుదెంచినారలు సుమీ; యికఁగూడను వత్తు రెందఱో. 8

ఉ. కోతులు, వేలు, లక్షలును గోట్లును వచ్చిరి, రాగలారు, వి
ఖ్యాతులు, కామరూపులు, మహాబలవంతులు: సైన్యముక్తు లా
రాతులఁ జంపఁగాఁ గల పరాక్రమశీలురు; మూలమూలలన్
సేతు, హిమాద్రి మధ్యఁ గల సీమ లెఱింగినవారు, రాఘవా. 9

తే.గీ. దుర్గ, మవనీగుహాల నెల్ల దుర్గములను
బాగుగా నెఱింగిన యోధవరులు వచ్చి
నిన్నుఁ గొలువఁగ నున్న వా రెన్న నిపుడె
నాదు సైన్యంబు సర్వంబు నీదియె సుమ. 10

తే.గీ. దేవ గంధర్వ సంజాత? ధీరవరులు
వానరులు పెక్కుకోట్లుగ వచ్చువారు
నీకు కింకరు లగువారు నిన్ను గొల్వ
తావకీనాజ్ఞ నే తలఁదాల్చువారు. 11

ఉ. సీతను దెచ్చి నీకిడఁ దె శీఘ్రముగా రిపు ద్రుంచి వానర
వ్రాతము దేవదానవుల బాహుబలంబున మించునట్టి యీ
కోతులు, లంఘనంబున నకుంఠితశక్తి గలారు, విక్రమో
పేతులు యుద్ధరంగమునఁ, బేర్కొనఁగా జయశీలు రెల్లెడన్. 12

తే.గీ. అనుచు సుగ్రీవుండు వినయంబుతోడ
మనవి సేయఁగ రామమహీపాలుఁ డంత
కేల్ మోడ్చి యుండిన కీశాధిపతినిఁ
బ్రేమఁ జూపుచుఁ గొఁగిలించుచుఁ బలికె. 13

ఉ. రవి వెలు గిచ్చు, నా శశియు రాత్రులఁ జల్లనికాంతు లీను, నా
దివిజవిభుండు వాన నిడు దీన నొకింతయు వింత లేదు గా
యివి సహజంబు వారలకు నిట్లె, మదర్థము నీదు పూనిక్యయున్
భవదనురాగ నై జగుణ వర్తన మియ్యది వింతయే సఖా ? 14

తే.గీ. సజ్జనులు ప్రత్యుపకృతిని సలుపువారు
నీదు తోడ్పాటువలననే నే సమస్త
శాత్రవచయంబు, నాజిలోఁ జంపువాఁడ
జయము నొందెద నిజమైన సఖుఁడ వీవ. 15

ఆ.వె. తనదు నాశనంబుఁ దలపెట్ట డొకయింత
రాక్షసాధముండు రావణుండు
సీత నపహరించెఁ జెండాడి వానిని
సీత, దెత్తు నీదుచెలిమి కలిమి. 16

ద్వి. అనుచుండి రాఘవుం డంతలో గాంచె
వనచరుల్ కోట్లుగా మునుముందు నిలువ. 17

చం. ధర వణకంగ నల్దిశలు దద్దరిలన్ రవికాంతి మాయ వి
స్తరమున నింగిఁ గప్పి కపిసైన్యము, కోట్లకొలంది పెన్ ధ్వనిన్
వరలుచు నంతరిక్షమునఁ బాఱుచు, నేలకు డిగ్గి నిల్చె వా
నరపతి సన్నిధానమున సమ్రమతోడ నమస్కరించుచున్. 18

తే.గీ. నేల యీనిన తెఱఁగున నిండె పుడమి
వేలు కోట్లర్బుదంబులు వేగ వచ్చి

స్వీయరాజగు సుగ్రీవుఁ జేరి, ప్లవగు
లాతనికిఁ దెల్పెఁ దమరాక సమితభక్తి. 19

తే.గీ. కామరూపు లమితబల కాయులైన
కొండలఁ జరించువారలు దండిమగలు
జలధుల నదీనదంబుల సంచరించు
వారు, వచ్చిరి రాజాజ్ఞఁబట్టి కపులు. 20

ద్వి. మేరుపర్వత సీమ మెలఁగెడి హరుల
ధీరుల శతవరి దెచ్చెగా నంత. 21

ద్వి. బాలార్కవర్ణంబుఁ బోలెడివారి
చాల తెల్లనివారి శశిరంగువారి. 22

ద్వి గౌరవర్ణమువారిఁ గపిరాజునానఁ
గూరిమి పదివేలకోట్ల వానరుల. 23

ఉ. బంగరువంటి మేను గలవాడు సుషేణుఁడు, తారతండ్రి తా
సంగర మూనవచ్చె తనసైన్యముతో బదివేలకోట్లతో
హంగయి వచ్చె ధీరుఁడు భటాన్వితుఁడై పదివేలకోట్లతో
బొంగుచు వీర లిర్వురు విభుంగని దెల్పిరి వారిరాకలన్. 24

తే.గీ. బాల, రవి బోలు, వదన బింబంబువాడు
ఆంజనేయుని తండ్రి కీశాధికుండు
కేసరియు వచ్చి నిలిచె సుగ్రీవుముందు
వేలకొలఁదిగ వానరుల్ వెంటరాగ. 25

తే.గీ. భీమ విక్రముండు గవాక్షు వీరవరుఁడు
వచ్చెను సహస్రకోటి ప్లవంగయుతుఁడు
భీమవేగంబుఁ గల రెండువేలకోట్లు
చండభల్లూకయుతుఁడు ధూమ్రుండు వచ్చె. 26

తే.గీ. పరశుఁడు పరాక్రముఁడు కడు భయకరుండు
మూఁడుకోటుల క్రోతులఁ గూడివచ్చె
నీలుఁ డనువాఁడు కడుఁ గడు నేర్పువాఁడు
వచ్చెఁ బదికోట్ల వానర బలముతోడ. 27

తే.గీ. మేరుపర్వత సమమైన మేనువాఁడు
గవయుఁ డనువాడు పదికోట్ల ప్లవగయుతుఁడు
వచ్చెను శరీముఖుఁడు, వచ్చె వానరతతి
వేయికోట్లుగఁ దనుగూడి వెంబడించ. 28

తే.గీ. వేయికోటి శాఖామృగ వీరయుతులు
మైందుఁడు ద్వివిదుఁడును ఱేనిముందు నిలిచి
రశ్వనీదేవతల నుతు లరయ, వీర
లమితబలశాలురును, పరాక్రములు గూడ. 29

తే.గీ. మూఁడు కోటుల క్రోతుల మూకతోడ
గజుఁడు సుగ్రీవుఁ డాయుచుఁ గరయుగంబు
మోడ్చెఁ, బదికోట్ల భల్లూకములను గూడి
జాంబవంతు డరుగుదెంచె శౌర్యయుతుఁడు. 30

తే.గీ. వీరుఁ గుమణ్వంతుండు నూఱుకోట్ల
బలగమును దెచ్చి సుగ్రీవపతినిఁ గూడె
దశ సహస్ర కోటి ప్లవగదళముతోడ
గంధమాదనుఁ డరుదెంచి కలిసె ఱేని. 31

తే.గీ. అర్బుదంబుల మించిన యమితబలుల
తోడ యువరాజు వీరాంగదుండు, తండ్రి
సమబలుఁడు వచ్చి పినతండ్రి సరస నిలిచె
వచ్చెఁ దారుఁ డయిదుకోట్ల బలముతోడ. 32

తే.గీ వానర సమూహనాయకుఁ డైన నింద్ర
జానువు పరాక్రముఁడు తనసైన్య మెల్ల
పదునొకండు కోట్లగు కీశవరగణంబు
గూడి సుగ్రీవుఁ, దనఱేనిఁ గూడె నంత. 33

తే.గీ. రంభుఁడును, దుర్ముఖుండును రాజుఁ గొలువ
కోట్లకొలఁదిగ వానరకోటిఁ గూడి
వచ్చియుండిరి తమఱేడు మెచ్చునటుగ
హనుమ వేయికోటుల బలమునఁ జెలంగె. 34

తే.గీ, దధిముఖు నళ శరభ కుముదాదు లెల్ల
వహ్నిరంహుఁడు మున్నగువారు, పెక్కు
రరుగుదెంచిరి గణియింప నలవిగాని
సైన్యములఁ గూడి తమఱేని సహకరింప. 35

తే.గీ. చెట్టుచేమలఁ గొండల, గుట్టలందు
పుడమిఁ గల కీళగణ మెల్ల విడిసె నచట
ప్రాకృతులు దేవతావీర్య భవులునైన
వానర సమూహమంతయు వచ్చె నపుడు. 36

ఉ. కోటుల మించి, మించి బహుకోటుల వానరసైన్య మెల్ల ఆ
ర్భాటము సేయుచుం గిలకిలధ్వని నర్కజుముందు నిల్వగా,
గీటును దప్పనట్టి, తన కీళచమూతతిఁ గాంచి పొంగి, పో
రాటమునన్ సహాయులుగ రమ్మ్మనునంతట వారు వచ్చుటన్ 37

ఆ.వె. చుట్టుముట్టియున్న దిట్టల నెల్లర
నెఱుకఁజేసె రఘువరేశు కంత
వారి వారిసైన్య వారములఁ, బనుపఁ
గోరె, వనుల నదులఁ గొండలందు. 38

ఉ. కొండలఁ గానల న్నదులఁ గూడి వసించెడి వానరాళి, యు
ద్దండులు, ధైర్య శౌర్య పరతంత్రులు, వీరులు, గామరూపులున్
దండిమగల్ బలుల్ రిపువిదారణ యోధులు సంగరస్థలిన్
గండలు వచ్చినార లికఁ గాదగు కార్యము నానతీయుమీ. 39

కం. నాదగు సైన్యము సర్వము
నీదెకదా? ఆజ్ఞ నిమ్ము నేనును వారల్
మోదముతో నెరవేర్చెద
మేదయినన్ నీదుమాట నేమఱక విభూ. 40

ద్వి. అని పల్కు నర్కజు నంత రాముండు
కని ప్రేమతోడుత కౌగిలింబట్టి. 41

చం. ప్లవగధరేశ ? నీ కెఱుక ప్రస్తుత కార్యవిధంబు, సీత యా
దివిజవిరోధిచేతఁ బడి దేహము వీడక యున్నవార్త, నా
భువిజ హరించియుంచిన రిపుండు వసించెడి, తా వెటింగి శా
త్రవుపనిఁ బట్టు సాధనవిధానము నారయవచ్చు నంతటన్. 42

తే.గీ. నేను లక్ష్మణుఁడను జేయ లేని దిదియ
ఆన నిడువా డవును, దాని నమలు బరుపు
వాడవును నీవ, సాధించువాఁడ వీవ
అస్మదీయార్థసర్వ మరయఁగలవు. 43

తే.గీ. నాకు లక్ష్మణుండును నీవు నేకవిధమె
కార్యసాధకుండవు, నీవు కాల మెఱుఁగు
ప్రాజ్ఞుఁడవు మా హితుండవు పరమసఖుఁడ
వైన నీవె తీర్చెడివాఁడ వన్నిపనుల. 44

ద్వి. అని పురుషోత్తముఁ డాడుట తడవు
వనచరవిభు డంతఁ దనయానఁ దెలిపె. 45

అన్వేషణార్థము రిపుల నాజ్ఞాపించుట

ద్వి. వినతు మహాబలు విక్రముఁ గాంచి
చను మీవ ప్రాగ్దిశ కనుచును బలికె. 46

వినతుని తూర్పుదెస కంపుట

ఉ. రావణు డుండు తావును ధరామత సుంచిన చో నెఱుంగఁగాఁ
బోవఁగఁ జెల్లునో వినత బుద్ధి తనూ బల కార్యనీతులం
దీవ ఘనుండ, పూర్వదిశ కేగి, నదీ వన, శైలముల్ జన
స్థావరము ల్గడు న్వెదకి జానకిజాడను దీసి తెల్పుమీ. 47

తే.గీ. రమ్యతమ గంగ, యమునల రచ్చలందు
చారుతరసరస్వతి శోణ తీరములను
కాశికీప్రదేశము మహీ దేశముఁ గని
కాల, మహినిఁ గాంచుచు బ్రహ్మ మూలయును వి, 48

దేహా మాళవ కాశీప్రదేశ కోస
లముల, మగధ పుండ్రముల వంగమును గనుచు
రాఘవుని ప్రేయసిని దశరథు స్నుషను
వెదకి గని రండు శుభవార్త విశదపఱుప. 49

ద్వి. ఉదయాద్రిసీమల వెదకుడు సీత
సుదతి జానకిజాడఁ జూచి వే రండు. 50

ద్వి. ఉదయాద్రి దాటిన నుండ దేమియును
విదితంబు కాదేది వెలుఁగు కానమిని. 51

ద్వి. ఈ చోటులనె కాక యెల్ల తావులను
ప్రాచీనదిశ జూచి రాఁబోవు డింక. 52

ద్వి. సీతమ్మ జాడలఁ జెప్పిన మీకు
ఖ్యాతియు సౌఖ్యంబు గలిగెడి యంత. 53

ద్వి. అన ఱేఁడు, వినతుండు చనె తూర్పుదిశకు
తన బలగంబుతోఁ గూడి కనఁగ జానకిని. 54

పడమరకు సుషేణుని పంపుట

ద్వి. పడమర దిశ కేగఁ బ్రబలబలుండు
వడి నేగెడి సుషేణుఁ బంపె నర్కజుఁడు. 55

ద్వి. తారతండ్రి సుషేణుఁ దమితోడ మ్రొక్కి
మీరు పశ్చిమదిశఁ జేరఁగా నెంతు. 56

ద్వి. రెండు లక్షల భటు లుండ మీతోడ
దండుతో వెదకు డా ధాత్రిజ యునికి. 57

ఉ. కొండలఁ గోనలన్ గువ్వల గొప్ప వనంబుల దేశదేశముల్
చండతర ప్రతిజ్ఞ గల సాహసవంతుఁడు రాతుసాధముం
డుండిన తావు, భూతనయ నుంచినచోటుఁ గనంగఁబోయి వే
రండు దిశాంతము న్వెదకి రాగల యోధుఁడ వీవు మామరో!

ద్వి. అనుచుఁ బశ్చిమదిశఁ బనిచె సుషేణు
వనచరోత్తము సీతఁ గని వేగ రాగ. 59

ఉత్తరదిశకు శతవలిని బంపుట

తే.గీ. అంత శతవలి, లతున్నై న్యంబుతోడ
ను త్తరదిశకు వెడలి రా ను త్తరు విడె
హిమనగంబున శిఖరంబు లెన్నో గలవు
గలవట నదీనదంబులుఁ గానవలయు. 60

తే.గీ. దాశరథిపత్ని, వెదక నా ధర్మము గద
యుపకృతికి మాఱు సేయ నే బూనియుంటి
జనకజను గాంచు, మీవా ర్త వినినయంత
నే కృతార్థుండ రాముండు నెమ్మిఁ జూపు. 61

కం. ఉప కారికి నుపకారము
విపరీతముగాదు, సేయ విధి, మాఱుగఁ బ్ర
త్యుపకృతి సల్పుట ధర్మం
బపుడే జీవిత మరయ గృతార్థతఁ గాంచున్. 62

కం. ఉపకృతి సేయనివానికి
నుపకార మొనర్ప ధర్మ మూనుట యగుగా
నిపుడే, నుపకారికిఁ బ్ర
త్యుపకార మొనర్చిమాత్ర తుష్టిం గాంతున్. 63

ఉ. కావున మీర లిద్ధ నరకాంతుని భార్యను, రావణాసురున్
గానఁగ నౌ హిమాద్రి వెదకంజని, చారిఁగలట్టి దేశముల్
జానపదంబు లన్నియును జూరుతరోరు వనీనదంబులన్
జానకిజాడఁ జూడనగుఁ జయ్యన రం డొక మాసమందునన్. 64

చం. వరగుణ వీరరాఘవుఁడు భాస్కరతేజుఁడు సాధుచిత్తుఁడుం
బరపురమున్ జయింపఁగల బాహుబలాఢ్యుఁడు సర్వభూతముల్
కర మనురక్తిఁ బూజ లొసఁగం గొనువాఁడును, రామకార్యమే
పరమహితంబు నాకుఁ, రఘువర్యుఁడు గూడ ముదంబుఁ గాంచెడిన్

తే.గీ. పొండు వై ఖానస సరస్సు పొంతవఱకు
సూర్యచంద్రుల కాంతినిజూడ రవల

కాని, తపసుల కాంతి ప్రకాశమగుచు
నుండునట శబ్దరహితమై యుండుచోట. 66

ఆ.వె. దాని, దాటి వెడల దేదీప్యమానమౌ
యుత్తర కురుదేశముండె నదియ
యింపుఁ గూర్చు మీకు సొంపులకుప్పయై
పుణ్యవంతు లుండు పుడమి గాన. 67

తే.గీ. ఉత్తర కురుదేశము వీడ నుత్తరాబ్ధి
వచ్చు సోమగిరి యనెడి పర్వతంబు
కాంచనమయంబు జలనిధిఁ గలదు, చొరఁగ
వలనుబడదు, త్రిమూర్తులవాస మగుట. 68

తే.గీ. దానిదరిఁ బోవఁగారాదు దైత్యు లిటకుఁ
బోవఁజాలరు దివిజులుఁ బోవలేరు
మరలిరం డటనుండి వానరులు, మీరు
దాని కవతలఁ జీకటి తాండవించు. 69

దక్షిణదిశకు హనుమదాదులఁ బంపుట

మ. చనఁగా నట్లు దిశత్రయిన్ గనఁగ రాజన్యుండు, తోడ్తోడనే
కనుచు న్వహ్నికుమారు నీలుని, మహాత్కార్యాగ్రనిర్వాహకున్.
హనుమన్ వాయుసుతుం, బితామహసుతుం డా జాంబ,
వంతాదులం
బనిచెన్ దక్షిణదిక్కు కంగదు నితో బద్మాక్షి సీతం గనన్. 70

ఉ. వీరుల వానరోత్తముల విశ్రుతవంతుల దక్షిణాపథం
బారసి వచ్చువారల మహాబలవంతుల నేరి పంపె, నా
ధారుణిపుత్రి యున్కఁ గన దైత్యుని వాస మెఱింగి రాగ, న
వ్వారలు సైన్యయుక్తులయి వైనము సేసిరి ఱేనియానమై 71

తే.గీ. తమిని నానావిధ లతాయు తమ్ము వింధ్య
వేయి శిఖరంబులను గల్గి వెలయుదానిఁ
వెరక శక్యంబుగాని నర్మదను గనుచు
వెతకు డట సీత గలచోటు వేయికండ్ల. 72

తే గీ. వరలు గోదావరీ కృష్ణ వాహిను లట
ఉరగమయ వరగ నదిని నుత్కలముల
మేఖలయు, దాటుచు దశార్ణ మేదినిఁ గల
ముఖ్యనగరంబులను జూచి పోవుదారి. 73

తే.గీ. అశ్వవంతి, యవంతులయందుఁ గూడఁ
గలయ వెవకుడు సీతమ్మఁ గనఁగ మీరు
కని విదర్భను, ఋషికంబుఁ గాంచి, మహిషి
వంగము కళింగము గాశి వనుల, దండ
కాటవిని, ఆంధ్రపుండ్ర దేశాదులందుఁ
జోళ పాండ్య కేరళములఁ జూడు డామె. 74

తే.గీ. చిత్ర పుష్పిత కాననసీమ లున్న
చందన వనావృతంబగు సహ్యగిరినిఁ
జూడఁగల రంత నద్దానఁ జూడనగును
ధాత్రిజను సీత, రాఘవు ధర్మపత్ని. 75

తే.గీ. అంత కావేరి వచ్చుఁ బుణ్యాత్ములందు
స్నాతు లౌదురు దేవతాజలజనేత్ర
లటకు వచ్చుచుందురు పూజ లాచరింప
దాని దాటిన మలయాద్రిఁ గానగలరు. 76

తే.గీ. మలయ పర్వత శిఖరాన మహితమౌని
సూర్యువలె వెల్గు వానిని జూడఁగలరు
అమ్మహాత్ము నగస్త్యుని కతులభక్తి
మొక్కి యాశీస్సు లందుచు ముందు కదుగ. 77

తే.గీ. కాననౌ తామ్రపర్ణిని గ్రాహజుష్ట,
దానిని సముద్రగామిని దాటి వెడల
స్వర్ణమయ పాండ్య నగర కవాటము గని
చేరగలవారు జలనిధితీర మంత. 78

తే.గీ. ఆటనె గల దగస్త్యమునిచే నబ్ధితీర
మందు నిలిపిన మహేంద్రమహాద్రి, వివిధ

పుష్ప ఫలవృక్ష తతులతో బొలుపు మీరు
సకల పర్వదినంబుల స్వర్గనాథుఁ
డరుగు తావు, కడలి స్నాన మాచరింప. 79

తే.గీ. వెలయు శతయోజనాయత ద్వీప మిచట
మానవుల కగమ్య మగుచు మహితదీప్తి
వధ్యుఁడు దురాత్ముఁ డాసుర ప్రభువు, రావ
ణుండు వసియించు నెల వది సుండి వినుఁడు. 80

ఉ. అందు సమస్తము న్వైదక నౌను నదీనద దుర్గ సౌధముల్
సందులు గొందులున్ వనులు జానకి దాచెడి యిం దె వాఁడు, మీ
రందఱు లంఘనంబున మహాబ్ధినిదాట సమర్థు లెంచ, నా
నంద మొసంగు సీతఁగని నాకెఱిగించిన యామె యున్కినిన్.

తే.గీ. లంక కుత్తరదిశ, నాసుర గల దొండు
శాయఁ బసిగట్టి జీవభక్షణ మొనర్చు
సంశయ వినాశమగురీతి జనకపు! త్రి
వెదకగాఁ దగు నీలంక వేయికండ్ల. 82

తే.గీ. ఇంక శతయోజనంబులు లంక వీడి
చనఁగ సింధుమధ్యంబున గనఁగ నౌను
పుష్పితక నామ పర్వతం బొండు సిద్ధ
చారణ సురసంసేవిత చారు నగము. 83

తే.గీ. భానుచంద్ర, మండల కాంతి బరగ దెసల
స్వర్ణరజత శిఖరముల వరలు కొండ
దక్షిణాయనమున రవి దనరు కొండ
అంబరము నంటి వెలుగొందునట్టి కొండ. 84

తే.గీ. పాపులు, గృతఘ్నులు నృశంస వర్గములును
గానఁగా జాల రీగిరి దానిఁ గాంచి
ప్రణతి సల్పి వెదకనగు రాముపత్ని
నంత వైద్యుతగిరి కేగి యచటనుండి. 85

తే.గీ. కుంజనాద్రికి జను డిందె గొప్పగృహము
విశ్వకర్మ నిర్మితమయి వెలయుచుండు
ము న్నగ స్త్యమహర్షి యం దున్న వాఁడు
దీని దటి నుండె భోగవతి నగరంబు. 86

తే.గీ. భయద సర్ప పరీవృత పట్టణంబు
సర్పరాజు వాసుకి నివాస మిదియుఁ గని
ఆ అగ స్త్యభవన రాజ మంత వెదకి
భోగవతి· గూడ వెదకుడు భూమిపుత్రి. 87

ద్వి. అటనుండి ఋషభాద్రి కరుగుడు మీర
లట చందనతరువు లమితమై గ్రాలు
ఆ చందనతరువు లంటగారాదు
కాచుచుందురు వాని గంధర్వు లెపుడు. 88

ఆ.వె. ప్రళయకాలమందు స్వర్గాదిధామముల్
బడయు పుణ్యకర్మ పరుల నెలవు
తేరిచూడరాని దివ్యతేజంబున
వెలుఁగువార లిటనె కలరు సుండి. 89

ఉ. ఇంతకు మించి యామ్యదిశ కేగ నసాధ్యము వెల్లు శూన్యమం
దంత, యమాలయంబు, పితృ ధామము, దుస్సహదారుణంబునై
యెంతటి వీరవర్యులకు నేనియు దానిఁ జొరంగ వీలు ర
వ్వంతయు లేక యుండదియ హద్దుగ జాడఁ జూడనౌ. 90

ఉ. ఏ ననినట్టి స్థానముల నింతకుమించిన యన్ని వాడలం
గానఁగఁ బోయి రండు జనకాత్మజ, సీతను జూచివచ్చు మీ
పూనిక సర్వసంపద లపూర్వముగా నిడు మీకు నా సమా
నానుభవంబు సౌఖ్యముల నందఁగ నోతురు· పోయి రం డికన్.

ఉ. సీతను జూచి వచ్చిన విశిష్టునికంటెఁ బ్రియుండు లేడు నా
కాతఁడు మిన్న ప్రాణముల కంటెను, సత్యపరాధియైననుం
జూతును వానిఁ బ్రేముడిని, శూరులు మీరలు సత్కులీనులున్
భూతదయం గనంగలుగు భూరిబలాఢ్యులు పోయి రం డికన్.

మ. అవి సుగ్రీవుఁడు వానరోత్తముల సీతాన్వేషణార్థంబు పొం
డని శాసించి యథోచితంబులగు మాటల్ సెప్పి యవ్వారికిన్,
హనుమంతుం గని స్వామిభక్తుఁడయి కార్యార్థంబు నీఁడేర్చువా
డను విశ్వాసము జూపుచుం బలికె గాఢానందచిత్తంబునన్. 93

హనుమంతునకు రాముఁ డుంగరము నిచ్చుట

మ. హనుమా ? పృథ్విని, నీరమందు. దివిలో; నాకాశమార్గాన గా
లిని, సంచారముచేయు వీరవరు గాలింపం, గనంజాల, నీ
కెనయౌ వారి; మహాప్రభావుఁడవు నీవెంచన్ గతిన్
వేగమం
దుననున్ లాఘవమందు తేజమున నీతో దుల్యు లెవ్వారహో!

ఉ. నీవ పరాక్రముండవును నీవ బలుండవు, దేశకాలముల్
నీవ గ్రహించి వర్తిలెడి నీతివిదుండవు బుద్ధియందునం
దీవ ఘనుండ వారయగ నీవ పరార్థరతుండవున్ సదా
ఈవ కృతార్థతం గనుదు. వీ రఘురాముని కార్యమందునన్.

తే.గీ. నీవ సీత లభింపఁగఁ నేర్పు మీర
యత్న మొనరించి సఫలత నందఁగల వ
టంచుఁ గార్యభారంబు నా వనచరపతి
ఆంజనేయుని హృదయంబు నత్తఁబలికె. 96

చం. హనుమయె కార్యనిర్వహణ మంతయుఁ జేయ సమర్థుఁ డంచెదన్
వనచరనాథు డెంచుటయు వాయుజుఁ డా గతి నొప్పుచుండుటం
గని, యతఁడే సమర్థుఁ డని కార్యమునం గృతకృత్యుఁ డౌ నటం
చని, రఘురామ భూమిపతి యాత్మ నెఱుంగుచు
సంతసించుచున్. 97

తే.గీ. తనకు మున్ముందుఁ బ్రాంజలిఁ దనరువాని
జానకిని గాంచఁబోఁ బయనమైనవాని
హనుమఁ గని స్వీయ నామాంకితమగు
నుంగరం బిడె గుఱుతుగ నుండుకొఱకు. 98

చం. వారివర ? యంగుళీయకము నాజనకాత్మజ చూచినంతనే
పరునిగ నెంచకుండ నిను, బల్కెడిప్రీతిని, రామదూతగాఁ
బరిగణనం బొనర్చును శుభం బగుగావుత దారియందు, నీ
సరి కృతకృత్యుఁడై గనడు క్ష్మాసుత నెవ్వఁడు
పోయి రాదగున్. 99

తే.గీ. అంగుళీయము గొని దాని నంతఁ గండ్ల
నద్దుకొని తలఁదాల్చి కృతాంజలి యయి
రాఘవు పదంబుల శిరంబు వ్రాల్చి మ్రొక్కి
సంశయాకులచిత్తుఁడై జనపతిఁ గనె. 100

హనుమ-రామతారకము

తే.గీ. రాఘవా ? జగన్నాథ ? నీ రక్ష లేక
దక్షిణంబునఁ గల యబ్ధి, దాటఁగలనె !
ఆఱు యంగుళములమేను నంతకంఱె
రెండురెట్లగు తోకతో నుండువాడ ! 101

తే.గీ. యామ్యదిశ వార్నిధిని లంక యలరుచుండు
నందు రాతుసు లెందఱో యమితబలులు
గలరు నేను గృతార్థతఁ గనుట యెట్లు?
వార్నిధిని దాటి యాలంకఁ బఱగు టెట్లు ? 102

తే.గీ. అంత రాముడు ప్రేముడి హనుమఁ బిలిచి
చేసె, నుపదేశమును గుడి చెవిని మంత్ర
మొండు "శ్రీరామ" యని దాని నొందునంత
విక్రమోద్దీపితుండయి వెలసె నతఁడు. 103

శా. ప్రాకారంబులతోడఁ దోరణయుతంబౌ లంకఁ దెమ్మన్నచోఁ
తోకం జుట్టుచుఁ దెచ్చి నీయెదుట నుంతున్ లేక సంద్రంబునం
దేకంబౌ గతి ముంచివేతు మఱి లంకేశున్ వాతుం జేయనా
పీకందాకి రణంబునన్ మసిగఁ గావింతున్ మహాలంకనే. 104

ద్వి. నీ యాన యెటులున్న నే నటు నేతు
వేయేల సీతమ్మ వేవేగఁ దెత్తు. 105

ద్వి. అని అంజనీసుతుఁ డన మంత్రబలిమి
విని రాఘవుండనె హనుమకుఁ ప్రీతి. 106

ఉ. నీ వనినట్లు చేయఁగల నేర్పరి వంతటివాడవున్ సుమా
వీ వవలీల దాటుదువు నీరధి, జానకి లంక నింతకున్
జీవముతోడ నున్న యెడ శీఘ్రముగా గమనించి రమ్ము, పొ
మ్మావలఁ జేయఁగాఁ దగిన దంతయు యోజన సేయవచ్చుగా.

ఆ.వె. మంత్రరాజశక్తి మహితుండవై నీవు
మహిజఁ గాంచి రమ్ము మంగళంబు
క్లిష్టకాలమం దనుష్ఠింప మంత్రంబు
సులభ మగును బనులు శుభమె యగును. 108

ఆ.వె. ఱేనియానఁ జేసి వానరయోధులు
స్వీయబలముఁ గూడి వెడలి రంత
నాల్గుదిశల వెదక నయ భక్తియుతు వౌచు
మరలిరాగ నొక్క మాసమునకె. 109

మూడు దిక్కులనుండి తిరిగివచ్చుట

తే.గీ. కిలకిలంబుల సలుపుచు కీశగణము
వెడలె కోలాహలంబున వెదక సీత
రామలక్ష్మణసుగ్రీవ రాజవరులు
ప్రస్రవణగిరి వేచిరి వార్త వినఁగ. 110

ము. గుహాలుం గొండలు వాహినుల్ నదములున్ ఘోరాటవుల్
జూచుచున్
[1]గహనంబుల్ జలధుల్ దిశాత్రయమునున్ గాలించి గాలించుచున్
విహగంబుల్ వలె సంచరించి దివి, యన్వేషించి, మాసాంతమున్
సహనంబూనియు సీతఁ గానమి, నిరాశం బొంది రంతం గపుల్.

1. గహనము = చొరరాని చోటు.

తే.గీ. పడఁ గానమి జానకి జాడ, మరలి
వచ్చిరి వెదకి వేసారి వానరులు, త్రి
దిశలనుండియు, దక్షిణదిశకుఁ జనిన
హనుమదాదులు మరలిరా రంతదనుక. 112

తే.గీ. వినతుఁడు శతవలి, సుషేణుఁడును మరలిరి
రామయుతుఁడైన సుగ్రీవరాజుఁ గాంచి
మొక్కి, తాము వెదకిన యా మూడు దిశల
సీత లేదని గట్టిగఁ జెప్పి రంత. 113

తే.గీ. అసురు రావణువాస మా యామ్యదిశయె
అతఁడు గొనిపోయె సీత నా యామ్యదిశకె
వాయుసుతుఁడు మహాబలవంతుఁ డతఁడె
దక్షిణంబున సీతమ్మ తావు నరయు. 114

ద్వి. అనుచు నా నీలాదు లనిరి రాఘవుఁడు
వనచరనాథుండు విని యోజ సలుప. 115

తే.గీ. నాల్గు దిక్కుల కంపి, వనచరతతుల
రాఘవుని చెంత నుండె నర్కజుఁడు గూడ
గంట గంటను లెక్కించి గడువుతీరఁ
గాలముఁ గడుపుచుండె రాఘవుఁడు గిరిని. 116

ఆశ్వాసాంత పద్యములు

ఉ. దారిని దప్పు బిడ్డలను దల్లియుఁ దండ్రియు రోయురీతి నీ
తీరు జగత్పితా ? జగతి దేహులఁ జూతువు తల్లిదండ్రివై
వారలు సంచితార్థముగ వారని బాములపాలు గాగ, న
వ్వారిఁ దరింపఁ జేయఁ దలఁపా ? తపియింతువు నీవు రాఘవా?

శా. ని న్నన్వేషణ మూనువారి సత మన్వేషింతు వీవున్. సదా
తెన్నుం జూపఁగఁ జేయు నీకృపయె యుద్దీపించు నీశాపమై
యెన్న న్భక్తుల వీడజాలమిని సంతేకాక, లోకేశ, ఆ
పన్నాబ్ధిం బడనేల నీ కిదియునుం బ్రజ్ఞావిశేషం బహో. 118

ద్వి. చుట్టిముట్టుచు సృష్టి చూచుచు విడక
పుట్టించి, పోషించి, గిట్టించువాఁడ, 119

ఇది శ్రీ గోవిందరామాయణమున
ధార్మికరాముఁడను కావ్యంబున
అన్వేషణాశ్వాసము

సంపూర్ణము.

శ్రీరామాయ నమః

శ్రీ గోవింద రామాయణము

ధార్మిక రాముఁడు

ప్రతాపాశ్వాసము

కం. రామా నీ నామము గా
రామునఁ బలుకాడుచోట రాజిలు భక్తుం
డా మారుతిభక్తుండవు
నీ మహిమాస్పదుఁ డతఁ డయి నెగడఁడె పుడమిన్. 1

కం. శ్రీరామాయ నమో యని
ధీరుం డా హనుమ బయలుదేరెన్, సీతన్
నారీమణి రాఘవుసతి
నా రావణు లంకదిక్కు నంతయు వెదకన్. 2

వింధ్యను వెదకుట

చం. హనుమయు నంగదాదులుఁ బ్రయాణముసేయుచు దక్షిణాశలో
గని రల వింధ్యభూధరము గహ్వరవారయుతంబు దివ్య శృం
గనికరశోభితంబుఁ దరుకాండ లతాఫలపుష్ప భూషితం
బును మృగపక్షిసంకులము భూరి మహావిపినావృతంబునున్. 3

తే.గీ. వింధ్య భూధరరాజంబు వెదకివెదకి
వినివి వేసారి వానరవీరు లెల్ల
సీతఁ గనలేమి నిస్పృహ జెందుచుండి
శోభ చెడిన యెడారిని జొచ్చి రంత. 4

చం. తరు ఫలమూల శూన్యమగు తావును నిర్జలనిర్జనంబునై
పఱఁగెడిదాని వన్యమృగ పక్షివివర్జితమౌ యెడారినిన్
వర మునికండుశాపమునఁ బాడయి యున్న భయంకరస్థలిన్
హరితతి చొచ్చె నంత నట నారయ భూసుతజాడ సుంతయేన్.

తే.గీ. రావణునియున్కి సీతమ్మ తావు గాని
గానఁగాలేని వానర కాండ మచట
నొక్క గుహఁ జూడ నరిగి యం దొక్క నసురుఁ
గనిరి భీకరాకారరాక్షసుఁ డతండు. 6

తే.గీ. హుంకరించుచుఁ గపులపై నుఱికెఁ దినఁగ,
నతనిఁ గని రావణాసురుఁ డతఁడె యనుచు
నంగదుం డెంచి పిడికిట నతనిఁ గొట్టె
పర్వతము గూలినట్లుగ వాఁడు గూలె. 7

తే.గీ. అంగదాదు లా గుహలోని కరిగి వెదకి
సీత నటఁ గాంచలేమి నిసీ యటంచు
రావణుఁడు గాఁడు హతుఁ డొండు రక్కసి యని
తెలిసికొని నిస్సహాయులై యలసి యచట. 8

తే.గీ. కొండదరి గుంపుగాఁ గూడి కోతులెల్ల
అలపులను వాయుచున్నంత నంగదుండు
వారిఁ గని పల్కఁగాసాగె భావిగతిని
భీతిఁ జెందుచు నృపుసాజ్ఞ పేరుకొనుచు. 9

తే.గీ. అలపుఁదల పెట్టకుండ రాజాజ్ఞ నెంచి
సీతకై వింధ్యపర్వతసీమ నెల్ల
మరల రోయఁగఁ దగునను మాట నరసి
తిరిగి వెదకుచు విఫలులై మరలినారు. 10

తే.గీ. వింధ్య పరిసరప్రాంతంబు వెదకివెదకి
జానకీదేవిఁ గాని రాక్షసును గాని
కానలేమిని విసుగొంది కపులు వింధ్య
నిర్ఋతిదిశఁ గొండదిగువను నిలిచినారు. 11

ఋక్షబిలము చేరుట

తే.గీ. అంగదాదులు హనుమయు యామ్యదిశను
గడువుఁ జాలగ వింధ్యనె గడచుటఁ గని

ముందునకుఁ బోయి బిల మొండు నందు గనిరి
ఋక్షబిల మనునద్ది సమక్ష మగుట. 12

ఆ.వె. చొర నసాధ్యమౌచు సుమలతావృత మౌచు
నున్న యాబిలంబునుండి నీటి
పక్కగములు వెలికి వచ్చుచుండుటయును
గనెను దప్పిగొన్న కపిచయంబు. 13

తే.గీ. నీటఁ దడసిన గుఱుతుల నీరమందు
పద్మరేణువు లంటినఁ బక్షులను
[1]సారసంబుల, హంసల [2]చక్రవాక
[3]క్రౌంచములరాక గనె నెల్ల కపులదండు. 14

తే.గీ. హ్రదమొ, జలకూపమో గుహా యందు గల వ
టంచుఁ బక్షులఁ గని యెంచి యలసి దప్పిఁ
గొనిన వానరు లెల్లరు హనుమ వెంట
నా బిలము సొచ్చి రంధకారావృతంబు. 15

ద్వి. భీతావహంబగు బిలములో జొచ్చి
వాతాత్మజునివెంట వానరచయము. 16

ద్వి. తమముతో నండిన తద్బిలమందు
నేమియుఁ దోచక నిటునటుఁ దిరిగి. 17

ద్వి. దూఱఁగ యోజనదూరంబు నటుగఁ
జేరెగా నొక దివ్యసీమకు చాన. 18

సీ. జలసమృద్ధంబులై జలపక్షియుతములై
విలసిల్లు సరసుల వెలయుచాని
రజత హేమ విమానరాజ రాజులతోడ
ఫలపుష్పవనులతో వరలుచాని

---

1. సారసము = బెగ్గురుపిట్ట ;
2. చక్రవాకము = జక్కవపక్షి,
3. క్రౌంచము = ఒకానొకపక్షి,

శుక పిక శారికా నికరారవంబులు
చెవి కింపుఁ గూర్చుచుఁ జెలఁగుదాని
శయనాసనాదివ్య సౌకర్య పరికర
భక్ష్యాన్నవస్త్ర సంపదలదాని

తే.గీ. మనుజ సంచారశూన్యమై మనెడిదాని
దివ్య సౌందర్యవంతమౌ తేజుదాని
ఇంద్రలోకంబుసాటిగా నెనయుదాని
విపులభవనంబు నొకదానిఁ గపులు గనిరి. 19

ఉ. అం దొక సుందరాంగిఁ గనకాసనమం దుపవిష్టయొచు నా
నందము బొందు యోగినిని నారలచీర ధరించి, తేజముం
బొంది జ్వలించుచుండిన తపోమయఁ గాంచి భయంబు నివ్వెఱం
జెందిరి వానరుల్ హనుమ చేతులు మోడ్చి నమస్కరించెడిన్.

ఉ. ఎవ్వరి దీ బిలం బిటుగ నెవ్వతెవీ విట నుండ యోగినీ
ఎవ్వరి వ్రమిద్ధి? సిరి యేరిది? స్వర్ణమయప్రదీప్తమై
యివ్వనభూమి నీబిలము నిట్లుగ రమ్య మొనర్చి రే రహో
యవ్విధమంతయుం దెలుపుమా కరుణింపఁగదే తపస్వినీ. 21

స్వయంప్రభ కథ

తే.గీ. వృద్ధఁ, గృష్ణాజినంబున వెలయుదాని
నియమితాహారధారణ నియతిదాని
నిశ్చల తపోమహిత, నాంజనేయుఁ డంతఁ
బరమభక్తిని మ్రొక్కుచుఁ బలుకరించె. 22

చం. అలసటఁ జెంది దప్పిఁగొని యాఁకటిబాధ సహింపలేక యీ
బిలమునఁ జీకటిం దిరిగి వెక్కుదినాలుగఁ జేరియుంటిమీ
వెలుఁగుగలట్టి తావునకు విభ్రమమయ్యెడి దీనిఁ జూడ, నిం
దలి ఫల నీర భక్ష్యములు దైత్యులమాయయొ, యేమొ
దెల్పుమీ. 23

ఉ. హేమమయ ప్రదీప్తమగు నీ భవనప్రకరంబు, భూమిజ
స్తోమ సుగంధ పుష్పతతిసొంపగు బంగరు, మత్స్యకూర్మముల్

నీమహిమంబునం గలవె? నిర్మల వారి తటాకజాల, మి
శ్లేమహితాత్మ నిర్మితము లియ్యవి, తెల్పగదమ్మ! యోగినీ.

తే.గీ. ఇద్ది బిల మయ్యు రవితేజ మేమి లేక
గాంతిమయమయ్యె,రత్నాల కాంతియ యిది!
కాక నీదు తపంబహో కారణంబు;
ఇంత దివ్యదీప్తిని బిల మెటు వహించె. 25

ఆ.వె. సతత సర్వభూతహిత ధర్మచారిణి,
హనుమమాట వినుచుఁ గనులఁ దెఱచి
యోగమహిమ సతని యోజన మొనరించి
తెలుపఁగడఁగె బిలము తీరుగూర్చి. 26

చం. మయుఁడను దానవుండు తన మాయబలంబున,ఁ జేసినట్టి సృ
ష్టి యిది, పితామహుందలఁచి చేసి తపంబు వరంబుఁ బొందిం, య
వ్యయ సుఖ మిచ్చు నిచ్చట, నివాసమొనర్చె మయుండు,
కాముకుం
డయి నిరతంబు హేమయను నచ్చర మిన్నను గూడి
యుండుటన్. 27

ఆ.వె. దెత్తుఁ డొకఁడు సురలతస్వంగిఁ జేపట్ట
నీపు లోఁగొనుచు సురేశ్వరుండు
వానిఁ గొట్టి చంప వజ్రాయుధంబున
నిచ్చె బ్రహ్మ హేమ, కీ వనంబు. 28

తే.గీ. నృత్యగీతాదులందున నేర్పరి యగు
హేమ నా సఖి యగుటచే యామె నన్ను
తనదువసతినిఁ గాపాడ మనుట, నిటనె
వాస మొనరింతు, మేరుసావర్ణితండ్రి. 29

తే.గీ. నే స్వయంప్రభ యనుదాన నెమ్మి హేమ
వర మొసంగెఁ దిరస్కృతి పరముఁ గాని
యటుగఁ దద్వరబలిమి బిలాంతరంబు
కాంచనవనంబు రక్షింపఁ గలుగుచుంటి. 30

ఉ. ఇంతకు మీర లెవ్వ రొకొ యీగహనాంతరసీమలోన ని
ట్లింతగ ద్రిమ్మరం బని ర దేమి? బిలాంతర మెట్లు చేరి, రా
వంతయు దారి లేదె! యిటఁ బండ్లను భక్ష్యములన్ భుజింపుడీ,
స్వాంతమునం గలట్టి వనిఁ బై పడిఁ దెల్పుడు సేద, దీరగన్. 31

హనుమ స్వకార్యము దెల్పుట

ద్వి. దశరథసూనుండు ధర్మాత్ముఁ డతఁడు
దిశ లెల్ల వెల్గొందు తేజంబువాఁడు. 32

ద్వి. సకలలోకేశుండు సత్యపరుండు
ప్రకటితవీరుండు వరుణోపముండు. 33

ద్వి దండకావనిఁ జొచ్చెఁ దనతండ్రియాన
అండఁగా, రా, భార్య యతనిసోదరుఁడు. 34

ద్వి. వని జనస్థాన నివాసిగా నుండ
కని యొంటరిగ నున్న వనితను సీత. 35

ద్వి. బలిమి రావణుఁ డంతఁ బట్టికొనిపోవఁ
గలిగిన దుఃఖంబు గడతేరుకొఱకు. 36

ద్వి. వానరాధిపుతోడ నా నరాధిపుఁడు
పూనె స్నేహంబు సమ్మోదమ్ముఁ గొంది. 37

ద్వి. వానరవీరుల జానకి వెదకఁ
గానకుఁ బంపించె బూని మా ఱేఁడు. 38

ద్వి. ఱేనియానమఁ బూని చేయింబవళ్లు
కానలో వెదకియుఁ గానఁగలేక. 39

ద్వి. ఆకలిదప్పుల నలమటఁ బడుచుఁ
నీ కాననఁ గనుగొంటి మీ బిలం బొకటి. 40

ద్వి. తనివిదీరఁగఁ బండ్లఁ దినియుంటి మిచట
కని నిన్ను నీకృపఁ గాంచగల్గితిమి. 41

ద్వి. అని తమ రాక నా ఆంజనేయుండు
మనవి యొనర్చె నా మహితాత్మ కపుడు. 42

ద్వి. ఎటులో చీకటిఁ బడి యిటకు వచ్చితిమి
యిటనుండి మరలుట యేరికయ్యంబు. 43

ద్వి. మారాజు మాకిచ్చె మాసంబె గడువు
నా రోజులన్నియు నరిగె నిచ్చోట. 44

ద్వి. బిలములో నుంటిమి వేచన మేము
వెలుపలి కేగెడి విధ మేమొ, చెపుమ. 45

ద్వి. శరణమ్మ నీ కిదె శరణుఁజొచ్చితిమి
తరియింపఁజేయుమీ దారిఁ జూపించి. 46

ద్వి. అని పల్కు నాంజనేయునిఁ గని యామె
తనువుతో మరఁగు తథ్య మేరైన. 47

ద్వి. బిలములోపలఁ జొచ్చు వీరుఁడే యైన
వెలి కేగజాలఁడు వినుమోయి హనుమ. 48

ద్వి. రామకార్యార్థులై రాజిల్లు మిమ్ము
నే మరలించెద నిమిషమాత్రాన. 49

ద్వి. కనులు మూసిన మీరు కనువారు త్రోవ
అనునంత మూసిరి కనుల వానరులు. 50

ద్వి. త్రుటిమాత్ర గుహానుండి తెచ్చి యవ్వారి
కటవిమార్గముఁ జూపి యంబుధిఁ జూపి. 51

ద్వి. స్వస్తి మీ కని, స్వయంప్రభ దీవన లిడె
స్వస్తివాక్యము విని సంతసించుచును. 52

వానరులు - ప్రాయోపవేశము

ద్వి. చని రంత వారలు జలధిదాపునకు
కన ఖీతి గలిగించు కడలియొడ్డునకు. 53

చం. కడలిని జేరి వానరులు కాఁగలకార్యముగూర్చి ఖిన్నులై
యెడఁద భయంబుతోడఁ దమ యేలికదండన నెంచుచుండి, వే

గడచుట మాసము న్నడువు కానలఁ గొండల రోయుపట్టునే
విడిదె యొనర్చినార లల వింధ్యకు దక్షిణభూమిఁ దిప్పపై. 54

తే.గీ. వింధ్య దక్షిణభూమిపై విడిసి కపులు
వివిధతరులును లతలు పుష్పింప నరసి
వచ్చెడి వసంతఋతువంచు వ్యవధిలోన
సీతఁ గనఁజాలమికిఁ జాలఁ జింతఁ బడిరి. 55

ఆ.వె. రెండు పనులఁ దీర్ప ఱేఁ డాజ్ఞ నిడి పంపె
మహిజఁ గని మరలగ మాసమందు
మరలిరాకయున్న మాంసంబులోపల
మరణదండన యని మనకుఁ జెప్పె. 56

ఉ. సీతను జూడలేదు మరి చెచ్చెర వెన్కకుఁబోయి మాసమం
దాతని కీయుదంతము రవంతయుఁ దెల్పఁగలేదు ఱేనికిం
బ్రీతి జనించు నెట్లు? నెఱవేర్పముగా నొక యానయైన, నే
రీతిని వీడు ఱేఁడు, తగురీతిగ శిక్ష విధింపకుండగా. 57

కం. అనుచుం గలవర మందుచు
వనచరతతు లుండ గనుచు వారల యువరా
జును బలుఁడును గడుబండితుఁ
డును నగు నంగదుఁ డపుడు నుడువఁగా సాగెన్. 58

తే.గీ. వృద్ధు లగువారి వానరవీరవరుల
రాజ విశ్వాసపాత్రులఁ రాగఁ బిలిచి
వినయ మొప్పఁగ వారికి విశదపఱచె
వ్యవధి గడచుటఁ గాఁగల పనిగుఱించి. 59

అంగదుఁడు ప్రాయోపవేశము

చం. మనలను బంపె కీశపతి మాసమునే, గడువిచ్చి చూడఁగా
జనకజ, తీరెనా వ్యవధి సాంతముగా బిలమందె, వెన్కకుం
జని, కనలేకపోతి మను సత్యము నెప్పిన నేమి సేయునో
తననుడి మీరినందులకు దండన సేయఁడె యోజ సల్పుఁడీ. 60

తే.గీ. దుష్టుఁ డాతఁడు నాయెడ దోష మెంచి
యీ నెపంబున నైన న న్నిల్లఁజేయు
నతని కిష్టుఁడ ననుచు, నన్నరయఁ డెపుడు
రాఘవుఁ డిడె నా కీ యువరాజ్యపదవి. 61

తే.గీ. మరణశిక్షచే కిష్కింధ మరణ మొందు
కంటెఁ బ్రాయోపవేశంబుఁ గాంచి యిచట
నసువులను విడుచుటగాఁదగు నంచుఁ దలఁతు
నింతకంటెను గత్యంతర మేమి గలదు ? 62

తే.గీ. సహజముగఁ గ్రూరుఁ డగువాఁడు, సంక్రమించె
కీశరాజ్యాధిపత్యంబు, లేశమైనఁ
జాలిఁ గొనువాఁడు కాఁడు, శిక్షార్హులమని
మరణదండన విధియించు మనకు నిజము. 63

తే.గీ. రాఘవుని మెప్పుకొఱకైన రాజు మనకు
మరణదండన విధియించు మరణ మచట
బొందుకంటెఁ బుణ్యజలధిపొంత, స్వేచ్ఛ
నిరశనవ్రతమునఁ జావె యరయ మేలు. 64

ద్వి. అను సంగదునిమాట నంగీకరించి
వనచర, తతి హితమని తెల్పి రెల్ల. 65

తారుని మాట

తే.గీ. ప్రాణములు వోవు మార్గంబు వట్టుకంటెఁ
జీవరక్షణవిధ మొండు చేయఁదగదొ
యీ బిలంబె చేరుచు సుఖియింపవచ్చు
బిలము రక్షణ మొనగూర్పకలది కాదె! 66

ఉ. చేవ గలట్టి యే రయినఁ జేరగఁజాల రహో బిలంబు, సు
గ్రీవుఁడు రాముఁ డింద్రుఁడును గీశులజాడ నెఱుంగలేరు వా
రేవిధిఁగాని చంపఁగలరే మనలన్ బిలమందు నుండ, వా
పోవఁగనేల? ప్రాణభయముం గని యం చనె తారుఁ డంతటన్

ఉ. ఆవల వారుఁడుం బలుక నంగదురీతి గ్రహించి, యంత, భీ
తావహులైన క్రోతులు ముదావహులౌచు సరే యనంగ, సు
గ్రీవునిసైన్య మంగదునికిం జెయిచాపుట, రఘునేయ, గీ
శావనిపాలనాసచివుఁ డా హనుమంతుఁడు గాంచి, పల్కెఁడిన్.

తే.గీ. ప్రభుని విశ్వాసపాత్రుండు వాయుజుండు
రాజవిద్రోహ మొనరించు వ్యాజ మంగ
దుండు సూచించెనని యెంచి దుష్టబుద్ధిఁ
బన్నుచుండిన కుట్రగా నెన్ని యంత. 69

తే.గీ. రాజవిద్రోహమునె, యువరాజు పూని
సేన బిలమందె వసియింపఁజేసి, యంత
నర్కజుని గూలద్రోసి రాజ్యంబు గనఁగ
నంగదుని యూహ యని లోన హనుమ దలఁచి. 70

తే.గీ. రాజనీతికోవిదుఁడగు రాజమంత్రి
వానరులలోన దిరుగుచు వారిప్రాణ
భయముఁ దొలగించి బిలములో వాసమూను
తలఁపు విరమింప భేదసాధనముఁ బూనె. 71

తే.గీ. ప్లవగతతి బలమును జొచ్చుభావము విడి
హనుమ ననుసరించుట యుక్త మంచు నెంచె
నంతట హితోపదేశంబు నంగదునకు
గోతు లెల్లరు వినఁబల్కెఁ గోపి హనుమ. 72

అంగదునకు హనుమవాక్యము

ఉ. అంగద? తండ్రికంచె ననియందు సమర్థతరుండవా? వహిం
పంగలవాడవా ప్రభుత? వాలివిధంబగు నీకుఁగూడ, నె
బ్బంగిని చంచలాత్ములగు వానరు లుందురు నిన్నుగూడి, వా
రంగనలన్ నిజాత్మజుల నందఱ వీడి బిలంబునందునన్. 73

ఉ. అరయ మహాకపీంద్రు లగునట్టి సుహోత్రుఁడు జాంబవంతుడుం
బఱగుదురే త్వదాజ్ఞ మెయి, వారల, నన్నును, వృద్ధు, నీలు నీ

పర మొనరింపఁగాఁగలవె పట్టదు నీకటువంటిశ క్తి, నె
వ్వరు మము నేయుపాయమునఁ బార్ధివు వీడఁగఁ జేయఁజాలరే!

ఆ.వె. బలము గల్గువాఁడు బలహీనులను వీడు
దుర్బలుండు బలులతోడు గోరు
ఆత్మరక్షణమున నమితబలునితోడ
సఖ్యమూను, నీతి, శాస్త్రవిధము. 75

తే.గీ. బలహీనుఁడ వగు నీకు బిలమె రక్ష!
లక్ష్మణునిబాణ మొండు బిలంబు వెల్ల
ఆకుదొప్పను, జీల్చినయట్టిరీతి
క్షణికమాత్ర ఖండించు నిజమ్ము సుమ్ము! 76

తే.గీ. అతని వజ్రాయుధనిభంబులైన తూపు
లద్రిపంక్తుల ముక్కలౌనటుగఁ జేయఁ
గలవు బిలమెంత? కపు లెల్ల బిలమునుండి
చనఁగ సుగ్రీవుపైఁ బగఁ గనఁగనీవు. 77

ఆ.వె. వదలిపోవ నిన్ను వానరతతులెల్ల
గాలి, కెగిరె,డి యొక గడ్డిపోచ
కంఱె హీనుఁడవగు గతిఁ గడఁగెద వీవు
దాన చావు నీకు దప్పనొక్కొ. 78

తే.గీ. సీతయన్వేషణమ్ముఁ ద్యజించి యేని
యాన మీరిన నిన్ను రామానుజుండు
బ్రతుకనిచ్చునె? భీకర బాణవితతి
నీదుప్రాణంబులం గొను నిశ్చయ మిది. 79

ఉ. నీపినతండ్రి ధార్మికుఁడు నీయెడఁ గూరిమిఁ జూపువాఁడు. ని
న్నోపినవాఁడు సత్య మెపు డూను, దృఢవ్రతుఁ డైనవాఁడు నే
పాపము లేనివాఁడు సుతుప్రాణము దీయునె. నీదుతల్లికిం
బ్రాపగు నామెకుం బ్రియుఁడు ప్రాణభయంబును వీడు
మంగదా! 80

ద్వి. అవసానకాలాన నభిషిక్తుఁ జేయు
ప్లవగరాజ్యము నీకు ప్రమదంబుతోడ. 81

ద్వి. అనిపల్కు హనుమంతుఁ గని యంగదుండు
తన మదిఁ గలయట్టి తలపులఁ జెప్పు. 82

అంగదుడు హనుమకు సమాధానము జెప్పుట

ఆ.వె. అన్న భార్య తల్లి యనిగదా శాస్త్రోక్తి
అన్న బ్రతికియుండ నామెఁగూడ
వైరి బిలముదూర, వాలి వెంటాడగ
వెడ్డరాతితోడ బిలము గప్పె. 83

ఆ.వె. వాలిఁ జంపి తనకుఁ బట్టాభిషేకంబు
గూర్చినట్టి రాముగూడ మఱచె
లక్ష్మణుని భయాగ్ని రాజగా గుండెలో
జనకజ వెదుకంగ మనలఁ బంపె. 84

తే.గీ. చపలచిత్తుఁడు ధర్మనాశనము వాడు
ఒరుల యుపకృతి మఱచుచు నుండువాడు
వానియింట జనించినవాని బ్రతుకు
వమ్ము గాదని, సుగ్రీవు నమ్మగలమె? 85

కం. చెడుగైన నను బడుగైన నను
గొడుకును విడనాడి నాకుఁ గూర్మిని రాజ్యం
బిడునంచని నమ్ముట యెటు
కడు దుర్ఘట మది, యతండు గావించునొకో? 86

చం. బిలమున, చాగియుండు మది విధిఁ బడెంగద, కుట్రగాగ, మీ
రలె తలపోసియుండఁ నటు రా జిక నేమియుఁ జేయకుండ,న
న్నిల బ్రతుకంగనిచ్చునొకొ? యియ్యది మూడవతప్పిదంబుగాఁ
దలఁచి యురిన్ విధించుఁ దల, చాయఁగ నా కిక చోటు
లేదెటన్. 87

ఆ.వె. మరణశిక్ష, నూర మరణించి, హితులను
మఱపురాని దుఃఖమందు ముంచ,

నిటనె నిరశనంబు నే నూని చచ్చెద
స్వేచ్ఛ మీరు పొండు చేరు డిండ్ల. 88

తే.గీ. అనుచు బెద్దల నెంచుచు వినతి సల్పి
తల్లిదండ్రుల ప్రొక్కుచు,ఁ దనదు నతిని
వారి కెటిగింపఁగోరి యవ్వారి నంత
దర్భశయనుండు జలనిధి తటినిఁ గాగ. 89

ఉ. తక్కిన వానరోత్తములు తాల్మి నశింపఁగఁజూచి యంగదున్
మిక్కుటమైనదుఃఖమున మేనులుముంచి సముద్రమందు, నా
చక్కిని, ప్రాణముల్ విడిచి చచ్చుటమేలని యెంచి దర్భలం
బక్కగ, దక్షిణాగ్రముగఁ బర్వఁగఁ జేసి పరుండి రందఱున్. 90

సంపాతి; గృధ్రరాజు

తే.గీ. కొండదిగువను నేలఁ బరుండియుండి
కీశగణ మొనరించెడి కిలకిల రొద
గుహలలో ప్రతిధ్వనిఁ జేయ గుండె లదరి
పక్కిగములెల్ల నిటునటు పాఱఁగడఁగె. 91

తే.గీ. వింధ్య గహ్వరవాసియౌ వృద్ధుఁడైన
అల జటాయువుభ్రాత విఖ్యాతబలుఁడు
బహుపరాక్రముం డగువాడు ప్లవగగణము
సేయు, ధ్వనియు, ప్రతిధ్వని చెవికి సోఁక. 92

తే.గీ. కిలకిలారావములఁ గొండక్రింద వినుచుఁ
గాంచి వానరసంతతిఁ గడుపునిండ
నెన్ని యోనాళ్ల కాహార మిటకె వచ్చె
ననుచు సంతోషమున మున్గి యనగడంగె. 93

తే.గీ. పూర్వ,జన్మ కర్మఫలంబు పొందు నిటుగ
నరుఁడు దీనినే, విధిఁగా, ననంగ నొప్పు
అమిత కాలంబు గడిచె నాహార మబ్బి
నేఁటి కీ కోతిమూక యిచ్చోట దొరికె. 94

తే.గీ. గృధ్రరాజంబు తలపోయఁ గెరలి యిటుగ
నంగదుఁడు భయ మొంది తహతహఁ బడుచుఁ
బక్షి కాహార మొగతి పట్టె నంచు
ఆంజనేయునిఁ గనుచు భయంబుఁ దెలిపె. 95

ఉ. వానరకోటి ని స్దనుమవచ్చిన యా యమురీతి గృధ్రరా
జీ నగమందు నుండి కని యందఅనున్ దిగమ్రింగ నెంచుచుం
బూనిక నుండె, రాముపనిఁ బూర్తి యొనర్పము, ఱెనియాననుం
బూనక మీఱియంటి మిటు ముప్పు ఘటించెను నేటి కిచ్చటన్.

తే.గీ. ఆ జటాయువుజన్మమే సార్థకంబు
రాఘవహితార్థమై పోరి రావణుండు
చంప దేహంబు చాలించి స్వర్గ మేగె
జంతువయ్యును నిజజన్మ సఫలతఁ గనె. 97

తే.గీ. రామకార్యార్థమై వచ్చి ప్రాణములను
మనముగూడఁ ద్యజింతు మీవనిని కాని
అరయఁజాలము సీతమ్మ; నసురతోడ
సమర మొనరించుపట్టునఁ జావు రాదు. 98

ఉ. ఆసురతోడఁ గయ్యమున నాయువుఁ బాసి జటాయు వెంచఁగా
భాసురకీర్తి స్వర్గమున వర్ధిలు, రాఘవు ప్రీతిపాత్రమై
యేసరిఁగాకఁ జావుఁ గన నెంచితి మిప్పుడు, ఱెనిభీతిమై
వేసరి వాయుసూన? యెటు వీడును జీవుల సంచితార్థముల్.

తే.గీ. ఆ జటాయువు జీవించి యలరుచున్న
నాతఁడే రామునకుఁ దెల్పు నసురుగాథ
రాముఁ డడవికి రా దశరథుఁడు చచ్చె
లేనియెడ రాఘవుని మఱలింపడొక్కొ? 100

తే.గీ. జానకిని గూడి రాముండు కాన కిటుగ
రాకయుండిన, ఆమెను రావణుండు
బలిమిఁగొని పోకయుండినఁ బఱిమృతియు
వానరుల కిట్టి కష్టంబుఁ ప్రాప్తమగునె? 101

తే.గీ. ఇన్ని యేల ? ఆ కైకమ్మ కిచ్చినట్టి
దశరథునివరంబులఁ గీడు చాపురించె
ఇంత కిదియంత మన కెల్ల వంతఁ గూర్చె
అనెడి అంగదుమాటల వినుచుఁ బఱి. 102

తే.గీ. తన యనుజుఁడు జటాయువు చనియె దివికి
ననెడి మాటల నంగదుఁ డాడ వినుచు
నెవరయా, హతుండయె జటాయు వను, మీర
లనుచుఁ బెద్దయెలుంగున నార్తి నడిగె. 103

ఉ. కాన వహించు సోదరుఁడు కాలము సేసెన ? యెట్లహో ! జన
స్థానమునందు రావణుఁడు చారసిలెన్ సమరంబు సల్పఁ, వి
జ్ఞానమయుండు విక్రముఁడు శ్లాఘ్యుఁడు, కోసలరాజమైత్రి నె
ట్లూనె వినందలంతు, నెట నున్నదియున్ విన,ఁజాల కాలమున్.

తే.గీ. వృద్ధుఁడను, బఱుములు రవి వేడివలనఁ
గాలిపోయెను నేనెటుఁ గదలఁజాలఁ
గొండపైనుండి దిగువ మీయండఁ జేర
గోరువాఁడను దింపుడీ కొండమండి. 105

ఆ.వె. అనెడి గద్దమాట నాలించి కోతులు
మాయ పలుకుదాని మాట యనుచు
వారిఁ జేరి చంపు పన్నాగ మనుకొని
గుంపుగూడి యెంచి తెంపుఁ గనిరి. 106

తే.గీ. చావఁ దలపెట్టియే వనచరుల మిచటఁ
జేరియుంటిమిగద ! గద్ద చేరి మనల
దినఁయెడ మనకోర్కెను దీర్చుఁగాదె !
యనుచు, వారలు దృఢనిశ్చయంబుఁ గనిరి. 107

తే.గీ. అంగదుం డంత గృధ్రమ్ము నద్రినుండి
దింపి వంశక్రమంబును దెలుపు నిటుగ
ఋక్షరజుఁ డనియెడి వానరేశు సుతులు
వాలిసుగ్రీవుఁ డనువారు వరలినారు. 108

తే.గీ. లోకవిశ్రుతుఁ డగు వాలి నాకు తండ్రి
లోకనాథుండు రాముఁ డీక్ష్వాకువంశ
దాశరథి వని కరుదెంచె తండ్రియాన
సతిని సీతను ననుజు లక్ష్మణుని గూడి. 109

ఉ. కాననసీమ నొంటరిగఁ గార్ముకవీరుఁడు, సీత నా జన
స్థానమునందు వీడి చన, దైత్యుఁడు రావణుఁ డామె బల్మిమై
పూనుచు వాయుమార్గమునఁ బోవుచునుండ, జటాయు
వంతటన్
వాని నెదిర్చి పోరు సలుపన్ హతుఁడై, కనె స్వర్గధామమున్.

ఉ. ఆ వనియందు దాశరథి యాత్మసతిం గనలేమి యంత సు
గ్రీవునిమైత్రిఁ బొంది కపిఱేనిని సంహరణ మ్మొనర్చి, కీ
శావని నాథుగా, ననుజు నర్కజు నేసె, నతండు పంపఁగా
జానకి రోయవచ్చితిమి, సాధ్వి, ధరాసుతజాడఁ దెల్పుదే. 111

ఆ.వె. మాస మొండె గడువు మా ఱేఁడు మా కిచ్చె
సీత వెదకి మరలఁ జేర నతని
దాఁట వ్యవధి మరణ దండన యని చెప్పె
వెడల నెలయు, శిక్ష భీతి గలిగె. 112

ఉ. రాముఁడు లక్ష్మణుండుఁ గపిరాజును గ్రుద్దులుగారె, మాసమున్
మేము వ్యయం బొనర్చితిమి మీరినవారము ఱేనియాన, సీ
తామణినైన గాన మిక దాశరథిం గపిరాజుఁ గాంచఁగా
మే మెటు పోదు మంచు నిట నేమరఁపఁ దలంతు రీ కపుల్.

తే.గీ. వెదకి వెదకుచుఁ గొండొక బిలముఁ జేర
గడువు నెలయెల్ల నచ్చట గడచిపోయె
శిక్ష విధియింపఁబడి చచ్చు చేతకంఁటె
నిటనె ప్రాయోపవేశంబె యెంచినాము. 114

తే.గీ. అరయ మా జటాయువు సహోదరులు మీరు
దాన సన్నిహితులు మాకు, జానకియును

నామె నపహరించిన రావణాసురుండు
వేడ గలవారొ తెలిసిన జాడఁ జెపుడు. 115

మ. అనుచు నీదినమనంబుతోడ యువరా జర్థింప సంపాతియుం
దన తమ్ముం డరిగె నిదివి కన్న వార్త విని సంతాపంబునం
బల్కు, రా
వణుపైఁ దమ్ముని జంపినట్టి పగఁ దీర్పంజాల వృద్ధుండ, నే
జనఁజాలంగద ! రాఘవుం దనుమ పఱుంబుల్ నశించెం గదా ?

సంపాతి-సీతను లంకకు రావణుండు తీసికొనిపోయెనని చెప్పుట

మ. అనుజన్ముండును నేను మున్ రవిని డాయంబోవఁగా నప్పుడే
చనెనా ఱెక్కలు సూర్యరశ్మిమెయి భస్మంబయ్యెఁ గాపాడఁ ద
మ్మునిఁ బఱుంబులఁ గప్పియుండుటను, నే బోకారి వింధ్యాద్రిపై
మనుచుంటిన్ సుమ! పై కెగయ సామర్థ్యంబు నాశంబుఁగా.

ఉ. కొండొకనాడు గంటి నొక కోమలి రావణుఁ డంకసీమయం
దుండగఁ బట్టి బల్మిమెయి వ్యోమతలంబునఁ బోవుచుండ, నీ
కొండ, ప్రతిధ్వనింప రఘుకుంజర, రాఘవ, రామ, లక్ష్మణా
రండని యేడ్చుచుండిన, కులాంగన, ఆమెయె సీతయౌ సుమా?

తే.గీ. పెనఁగులాడుచు నంకంబు వీడ నెంచు
నామెఁ గట్టిఁగఁ బట్టుచు నసురు డుంచె
రామ, రామ యనుచు నేడ్చు రామతోడ
లంకవైపున కేగె నా రావణుండు. 119

తే.గీ. కాని నే నేమి సేయఁగా గలను ? బహు
హీనుఁడ ముదుసలినిఁ గూడ, నేడ్పు వినుచు
రాముకార్యంబుఁ బూనఁగా రామి, యిటనె
కనుల నప్పగించుచునుంటిఁ గదలలేక. 120

తే.గీ. మాటమాత్రము నేను రామయ్య కిపుడు
తోడ్పడఁగలాడ నామెను తోడుకొనిన
వాడు లంకాధిపుండు రావణుఁడు, రామ
రామ యని నేడ్చు నామెయే రాముభార్య. 121

తే.గీ. జలధిలో నుండె లంక, యోజనశతంబు
దూర మేగి, సముద్రంబు మేరఁ దాటి
లంకఁ జొరఁగల్గుచో, మీరు రాముసతిని
జూడఁగలవారు రావణుఁ జూతు రచట. 122

ఆ.వె. దివ్యదృష్టిచేతఁ దెలుపుచుంటిని మీకు
మీర లేగి లంకఁ జేరఁగలరు
సుఖముగాగ సీతఁ జూచుచు రాఁగల
రింకఁ బొండు సీతఁ లంకఁ గనుడు. 123

ఉ. నే నిటనుండి కాంచఁగల నిందితకర్ముని రావణాసురున్
జానకినిన్; రఘూత్తముఁడు సంహ్రము దాటి వధించి రావణుం
బూనఁగలండు ప్రేయసిని పోఁగలవారలు మీర లర్కజుం
గానఁగలారు సీతఁ గని కష్ట మొకింతయు లేదు మీ కికన్. 124

ఆ వె. తమ్ము జంపినట్టి దైత్యుండు చచ్చిన,
గతుఁ దీరు నాకు రతుకుండు
రాఘవుండు లంక రాతుసుఁ బరిమార్చి
సీతఁ, గూడ ముదము నెందువాఁడ. 125

తే.గీ. తర్పణము నిచ్చువాడ, నా తమ్ము నెంచి
చేర్చకోరెద నీరధిచెంత నన్ను
అని సంపాతిమాటల నాలకించి
వారినిధిచెంతఁ జేర్చి రా పక్షిఁ గపులు. 126

తే.గీ. తర్పణ మొనర్ప సంపాతి, తత్తణంబె
యాతని యథాప్రకార మా యద్రి నునిచి
సీతజాడల సంపాతి చెప్ప వినుట
సంతసించిరి కపులు నుత్సాహముఁ గని. 127

ఆ.వె. జాంబవంతుఁడు వనచరములు విడనాడి
దర్భశయనములను దాల్మి మీరఁ
బక్షిరాజు నడిగెఁ బద్మాక్షి సీతమ్మ
గాథ తాను వినిన కనిన దెల్ల. 128

సంపాతికి పక్షములు వచ్చుట

తే.గీ. కాంచి యుత్సాహవంతులౌ కపుల నెల్ల
దన్నుఁ జుట్టుముట్టినవారిఁ దమక మెప్పఁ
బలికె సంపాతిపుత్రునివలన వినిన
గాథయు, నిశాకబుషి కథయు నంత. 129

ఉ. ఱెక్కలు కాలిపోయి, యిటు చేయిపవల్ వసియింప పుత్రకుం
డెక్కడ నెక్కడో తిరిగి యీప్సితహారము దెచ్చిపెట్టువా
డొక్కదినంబు, వేళ కిట నుండకబోవుట హేతు మీయ, నే
నక్కట వానిపై నలుగ నాతఁడు దెల్పె, ధరాసుతాస్థితిన్. 130

తే గీ. నా సుతుండు సుపార్శ్వుండు నాకు తిండిఁ
బట్టుకొని మహేంద్రనగము ద్వారముకడ
గాచియుండఁగ నల్లనికాయము గల
రాక్షసుం డొండు సుందరి రామతోడ. 131

తే.గీ. అంబునిధి దాటఁగా వచ్చి నడ్డుగాగ
నిలిచియున్న సుపార్శ్వునిఁ దొలఁగమనుచుఁ
గోరె నంత నా పుత్రుఁ డా కోర్కె వినుచు
నడ్డు దొలఁగగ రాక్షసుం డరిగె నటుగ. 132

ఆ.వె. కొప్పు వీడుండ గొమరొప్పు, నగ లెల్ల
జారిపడుచు నుండ, జాలిఁ గొలుప
రామరామ యనుచు రామ యేడ్చుచు నుండె
నతఁడు వెంటఁగొనెడి యతివమిన్న. 133

ఆ.వె. అడ్డుతొలఁగినట్టి ఆత్మజుఁ గని మౌను
లంత సంతసించి యతని కనిరి
రావణుండు వాడు రాఘవుభార్యనె
యపహరించి లంక కరిగెనంచు. 134

ఉ. నల్లని మేనివాడు నయనంబులు భీకరరూపు దెల్పుచున్
సల్లలితస్వరూపిణిని చారుతరాక్షుల నీరుఁ గార్చుచున్

డుల్లగ,గట్టిగాఁ బెనఁగి లోకముఁ జూచుచు రామ యంచు ఘో
షిల్లెడి దానివెంటఁ గొని, చేరెను లంక స్వరాజ్యసీమకున్. 135

విశాకరమౌని నుడి

తే.గీ. మఱియు, వేరొండు గాథ నే మఱువఁజాలఁ
దెల్పఁదగు నిశాకరుఁ డను దివ్యఋషియు
నిటుగనే తెల్పె సద్ధాని నెల్ల వినుడు
వానరోత్తములార ? నే విన్నవింతు. 136

ఉ. మున్ను నిశాకరుండు ఋషిపుంగవుఁ డుండిన యాశ్రమంబెగా
యి న్నగభూమి, నే ననుజుఁ డిర్వుర మాశ్రమమందె మౌనికిన్
సన్నిధినుండి కొల్చితిమి. భావక, ఱెక్కలు సూర్యరశ్మిచే
మిన్ననఁ గాలి కూలితి, నమేయబలుండనె యయ్యు నే నిటన్.

చం. ఎనిమిదివేల వత్సరము లిచ్చటనే పడియుండి జీవితం
బునఁ గడు రోతతో మఱణముం గన నెంచుచు నద్రినుండి, పృ
థ్వినిఁ బడి చావనెంచుచు యతీంద్రునిశాకరుఁ జూడబోయితిన్
ననుఁ గని యా మునీశుఁడు వగం బలికెం దొలిరూపు మారుటన్

ద్వి. నేను జటాయువుఁ బూని పంతంబు
భానుఁ డస్తాద్రిపైఁ బడునంతపఱకు. 139

ద్వి రవితోడఁ బరుగెత్తి రాదలంచితిమి
దివిఁ జేర రవిదీప్తి భువిఁ జారిపడుచు. 140

ద్వి. అనుజుండు స్మృతిఁ దప్పి యలసిపోవుటను
గని తమ్ము నాదు ఱెక్కల గప్పియుంటి. 141

ద్వి. కాలుట నాదు ఱెక్క లపుడు వింధ్యఁ
గూలితి గర్వంబు గూడఁ గూలినది. 142

ద్వి. గిరియగ్రమున నుండి క్రిందకుఁ బడుచు
మరణింప నెంచుచు మమతను వీడి. 143

ద్వి. అర్థంబు రాజ్యంబు ననుజునిఁ బాసి
వ్యర్థజీవిగ నేను బ్రతుకంగఁజాల, 144

ద్వి. అని నేను చెప్పిన దంతయు వినుచు
ముని నిశాకరుఁ డంత బూని ధ్యానంబు. 145

ద్వి. చనువున నిట్లనె చావఁగాఁ దగదు
మను దీవు సార్థక మగు జన్మతోడ. 146

చం. కనఁగలవాడ వీవు ఘనకార్యము, చూచితి దివ్యదృష్టిచే
వినితిని మున్ను పెద్ద లన, వీగిన చిక్కులు, నేత్రదృష్టియుం
గనుచుఁ బరాక్రమంబున, జగాన మనంగలవాడ వీవుగా
మున కుపకారమున్ సలిపి పొందెద వీవు పరంపదంబునే. 147

చం. ధర, జనియించు, నా, దశరథ క్షితినాథుని పుత్రరత్నమై
పరమగుణాన్వితుండు హరి, భాసురతేజుఁడు రాఘవుండు, తా
గురుని యనుజ్ఞమై వనిని గూరిమి భార్యను దమ్ము గూడుచుం
దిరుగుచునుండు రావణుఁడు దేవవిరోధి హరింపఁగా సతిన్. 148

ఆ.వె. ఆమెజాడఁ గనఁగ నాసురు వెదకుచుఁ
గోతిమూక వచ్చి కూడు నిన్ను
వారి కపుడు సీత నీరధిలంకలోఁ
గల తెఱంగుఁ జెప్పగలవు నీవు. 149

ఉ. లోకహితంబు నెంచి మది కోతుల కీ శుభవార్తఁ దెల్పుచో
నీకు జనించు చిక్కు లిఁక నీవ యొసర్పఁగ నుండుమిచ్చటం
గా కిపు డేను నా తపసు కల్మిని బఱుము లిచ్చియున్న, నీ
వీ కడ నుండవేమొ! యటు లీయఁగ బుద్ధియుఁ బుట్ట దేలకో.

సకలలోకంబులకు మేలు సలుపఁగలవు
దేవతలు మౌనిహారంబు దివిజవిభుఁడు
సంతసింతురు నీకును జగతి కెల్ల
వెలయఁగలదు శుభంబు నీ వెంటె నుండ. 151

ఉ. రాముని లక్ష్మణుం గనఁగ రాగము పుట్టెడి నాకుఁగూడ, నా
స్వామిని గన్నులం గనెడి భాగ్యము నా కిల లేదు వృద్ధుఁడన్
భూమి నపూర్వపూరుషులు పుట్టఁగ జాలగ కాల మౌను, నీ
వా మహితాత్ములం గనఁగనౌ నిటనుండిన గృధ్రరాజమా?

ద్వి. అని చెప్పి ముని చొచ్చె యాశ్రమాంతరము
పనివడి యిటనుంటిఁ గనఁగ వానరుల. 153

ద్వి. చావఁదలచియు నిశాకరు నుడిని
జావక యీకొండ శరణుఁజొచ్చితిని. 154

ద్వి. అతఁడు నిశాకరుం డరిగెగా దివికి
శతవత్సరంబులు సమసిన విపుడు. 155

ద్వి. శ్రీరాము దూతలఁ జేరితి తుదకు
ఆ రాముఁ గననెంతు నది యెప్పుడౌనొ ! 156

ద్వి. విన్నది కన్నది వివరించినాడ
సన్నుత రాముని సతిగూర్చి మీకు 157

ద్వి. అని చెప్పుచున్నంత నా పక్షిరాజు
కనె క్రొత్తఱెక్కలు గాంతు లీనంగ. 158

ద్వి. నిజ పరాక్రమ మబ్బె నిముషంబులోన
భుజబల మొప్ప నభోవీథి కెగిఱె. 159

ద్వి. సంపాతి చెప్పిన చందంబుగాగ
నింపార ఱెక్కల నెగిరినరీతి. 160

ద్వి. కని వానరులు సీతఁ గనఁగల మంచు
మనములఁ దలపోసి మననెంచి యంత. 161

ఆ.వె. సీత యున్నచోటుఁ జెప్పుట సంపాతి
కిలకిలధ్వనులను గెరలికెరలి
యటకు నేగ వార లభిజిన్ముహూర్తంబు
నందు దక్షిణదిశ కఱుగనెంచి. 162

ద్వి. చెప్పుమీ సంపాతి సింధువు దాట
నొప్పగు సాధనం బొకటి నీవిప్డు. 163

ద్వి. అని వానరుల్ బల్కు నంత సంపాతి
వినయంబుతోడ నిట్లనియె వారలకు. 164

ఉ. ఏరఘురామునామ మెదనెంచినమాత్ర భయంకరంబు, సం
సారమహాబ్ధి చాలెదరో సర్వజనుల్, కడు దుష్టుఁడైననుం
జేరునొ విష్ణులోక, మల శ్రీరఘురాముని భక్తకోటియో
మీరు తరింపఁజాలుదు, రమేయ భయంకరమైన వార్నిధిన్. 165

ఆ.వె. చక్కఁ బెట్టలేని సంసారసాగర
తరణ మెవని మదినిఁ దలఁచినంత
సాధ్యమగుచు విష్ణుసాన్నిధ్య మబ్బునో
అతఁడె రాముఁ డొసఁగు నమితశక్తి. 166

ద్వి. అనిచెప్పి సంపాతి యాకాశవీథిఁ
జనియెఁ దొల్లిటిపథమున శక్తిఁ గల్గి. 167

ద్వి. అంతట వనచరు లబ్ధినిఁ గాంచి
చింతింపసాగిరి చేయనౌ పనిని. 168

వానరుల భీతి

సీ. భీకరధ్వానంబు పెద్దపెట్టుగ నున్న
ఉదధిని గనుచుండి రొక్కచోట
కదలక మెదలక నిదురించుగతి నున్న
ఉదధిని గనుచు వేఱొక్కచోట
సంక్షుభితోర్మ్మల జలచరంబుల భీతి
ఉదధి వీక్షించు మరొక్కచోట
ఉద్ధృత భయద వాతోద్ధూతనీరంబు
ఉదధిని వీక్షించి నింకొక్కచోట

ఆ.వె. అంతు దరియు లేని యాకాశమును బోలు
వారినిధిని గాంచి ప్లవగకోటి
కడలి కుత్తరదిశ విడిద చేయుచుఁ గడు
భీతిఁ బొందె దానిరీతివలన. 169

గీ. జలధి చాటగ నూఱుయోజనము లిచటఁ
గపులయం దేరు లేరని కడలిదరిని

గలవరం బొందుచున్న నా కపుల కంగ
దుండు యువరాజు పలికె వృద్ధుల గణించి. 170

అంగదునిమాట - వానరవీరుల ప్రతాపము

ఉ. చావుతలంపు వీడియును జానకి యుండిన తా వెఱింగియుం
బోవక లంకకుం దిరిగిపోవుట యుక్తమె రామరాజు సు
గ్రీవుడునున్ సుమిత్రు రొకొ కీ డొదవున్ మరణంబె ఖాయమౌ
యే విధినైన సీతఁ గని యే, చనుచో, మనమాట, దక్కెడిన్.

చం. ఎవ రెవ రెంతగా బలులో యీజలధిం దరియింప, దెల్పుడీ
వివర మనంగ, నంగదుఁడు వీరుఁడు, యోజనముల్ శతంబు నం
దెవరును దాటువారమని యేర్పడఁ జెప్పరు లంక కేగి, రా,
జవము కొరంతయౌ ననుచుఁ జాటిరి వానర యోధు లెల్లరున్.

సీ. పది యోజనంబులపై దాట శక్తుండ
గానని వినయాన గజుఁడు పల్కె
నిరువదియామడఁ దరియింపఁగల శ క్తి
వంతుడ ననియె గవాక్షు డంత
ముప్పది యోజనములు మాత్రమే దూకఁ
గల బలుఁడ నటంచు గవయుఁ డనియె
నలుబదియగు యోజనంబుల నొకపట్టు
తరణ మూనెదనని శరభుఁ డాడె.

గీ. ఏబది యామడ దాటఁగా నెగురువాఁడ
ననుచుఁ బలుకాడె గంధమాదనుఁడుఁ గూడ
అరుగు దరువది యామడ ననుచు మైందుఁ
డనియె డెబ్బది, ద్వివిదుండు చనెద ననియె
ఆమడ లెనుబది పుష్కణుఁ డరుగుదునని. 173

గీ. కాని శతయోజనంబుల కవలఁ జనెడి
శక్తి నెవ్వరు జెప్పరు జాంబవంతు
డంతఁ దన ముదుసలితనంబు నాత్మఁదలఁచి
ఇన్నుఁడై యంగదునిఁ గాంచి విన్నవించె. 174

చం. పడుచుదవాన బోయితిని బల్మరు నెంతగ నెంత దవ్వొ, మూ
డడుగులదాన మూనుతటి నాటి, త్రివిక్రము మూడుసార్లు, నే
వడిగఁ బ్రదక్షిణమ్ము సలుపంగల శ క్తిని నున్న వాడ, నే
డుడిగెను నిప్డు, చాటగల నొప్పుగఁ దొంబది యోజనంబులే.

ద్వి. అన విని యంగదుం డంతఁ దాఁ బలికెఁ
గని జాంబవంతుని గపులు వినంగ. 176

ఆ.వె. ఉఱుకువాడ జలధి యోజనశతమును
దాటి నేనె లంకదరికిఁ గాని
తిరిగివచ్చి మిమ్ము నరయఁగ నిచ్చట
శ క్తిచాలదనుచు జంకు గలదు. 177

ఉ. అంగద ? పండితుండవు, మహాబలశాలిని, దాటి వీరధిన్
ఛంగున లంక కేగఁగల శ క్తిగలాడవె, కాని, పోయి, రా,
భంగము గల్గనేని చెడు వట్టిన కార్యము, రాజువీవ, యె
బ్భంగిని వీడిపోవదగు వానరసైన్యము వెల్ల నిచ్చటన్. 178

ఆ. రాజు లేక సైన్యరాజిని బట్టగ
నేరితరము, మమ్ము నెల్ల, నేక
ధాటిఁ బట్టఁగలుఁగు మేటి వీవ
రాజనీతి యొక్కొ రాజె చనుట. 179

ద్వి. అని తన నుడువుల విని పల్కు వృద్ధుఁ
గని యంగదుం డను గనికర మొదవ. 180

ఉ. వానరవీరులం దొకఁడు వార్నిధి దాటెడివాడు లేడుగా
నేనును బోవరా దనుచు నీవన, నెట్లగుఁ గార్యసిద్ధి, ఆ
జానకిఁ గానకుండఁ గపిసత్తము, రాముని లక్ష్మణుం గనం
బూనుట, చెల్లునా?మరణముం గనఁబోవుటయే యగుంగదా!

ద్వి. వాలిపుత్రకు డిట్లు వాకొనునంత
జాలిపుట్టెను వృద్ధ జాంబవంతునకు. 182

ద్వి. మనపనిఁ దీర్చెడి ఘనుఁ డున్నవాఁడు
అనిలసుతుం డగు హనుమంతుఁ డతఁడు. 183

జాంబవంతుఁడు - ఆంజనేయులు

గీ. అనుచు నేకాంతమున నున్న హనుమఁ జేరి
జాంబవంతుండు ప్రశ్నించె శాస్త్రవిదుఁడ ?
వీర ? మాటాడవేల ? ఓ ధీర ? హనుమ ?
వానరేశుని సముఁడవై పలుక వేల ? 184

గీ. రామరామానుజులకుఁ బరాక్రమమున
బలమునందు సముండవు వలుక వేమి ?
వాయుపుత్రుండ వసమాన వానరుఁడవు
నిన్నె కపిరాజు కార్యార్థ మెన్ని పంపె. 185

ఉ. ఓయి మహాత్మ ? యీ పుడమి నుద్భవమైతివి కారణార్థమై
వాయు వొసంగె జన్మ, ఘనువర్యుఁడు రామున కండదండయై
ఆయన కార్యసిద్ధిఁ గన నద్భుతమైన త్వదీయజన్మ. నీ
ప్రాయపుసాహసంబుఁ దెలుపంగలవాఁడ నిదే, వినందగున్. 186

గీ. పక్షిరాజు గరుత్మంతుఁ బడసె వినత
కశ్యపప్రజాపతి భర్త గాగ, నతఁడు
వేగముగ గాలిఁ దిరుగాడు వీరుఁ డగుట
కడలి సర్పంబులను బట్టి వెడలఁగంటి. 187

గీ. ఆ గరుత్మంతు ముక్కుల నలరు బలము
నీకు బాహుయుగ్మంబునఁ నిండుకొనియె
అతని, వేగమును బరాక్రమాతిశయము
నీకు మించినయవి గావు నిజము సుమ్మి. 188

గీ. నిన్ను నీవెఱుంగవొ ! సృష్టి నిన్ను, బుద్ధి
బల పరాక్రమ ధైర్య సంపత్తులందు
మించు భూతంబు నెవ్వార లెంచలేరు
అనుపమానబలుండవు హనుమ వినుము. 189

హనుమంతుని జన్మము

గీ. పుంజికస్థల, అచ్చర పొలఁతిమిన్న
కుంజరుండను వానర కుంజరునకు
శాపవశమునఁ బుత్రియై జననమొంది
అంజని యనంగఁ బేరొంది యలరుచుండె. 190

గీ. వానరిగఁ బుట్టి కామరూపంబుఁ బూను
నంజనీదేవిఁ గేసరి యనునతండు
భార్యగాఁ గొనె, మనుజరూపము వహించి
ఆమె యొకనాఁడు విహరించె నద్రిమీద. 191

చం. లలిత తనూ విలాసమున రమ్యమనోహర రూపురేఖలన్
విలసితయైన సుందరిని వీచుచు వచ్చి సమీరుఁ డంతఁ గౌ
గిలి బిగఁబట్టఁ, గేక నిడి కెవ్వున, నీ వెవరుండ విట్లు రా
వలపున, నే పతివ్రతను పాపుఁడ ? పొమ్మనె యామె
యంతటన్. 192

గీ. దివ్య మోహన సౌందర్య దీప్తిఁ దనరు
నిన్ను మోహించి మనసుచే నీదు, మేన
వరల, నెటుగఁ బాతివ్రత్య భంగమౌను
కలికి, కారణజన్ముని గాంతువీవు. 193

ఉ. దేవి భయంబు వీడు మిక దివ్యకుమారుని గాంతు వీవ, యీ
భూవలయంబునం దతనిఁ బోలెడి వీరులు, లంఘనంబునన్
ధీ, విభవంబునన్ విమలతేజమునం బటు బాహుశక్తినిన్
జేవను, నుండ రేరు, చిరజీవి యతండగు ధ్యేయమూర్తియై.

సీ. వినుతబలుండును వీరుండు శ్రీరామ
భక్తిపరాయణ భక్తవరుండు
మూఁడుమూర్తుల యంశఁ బొందిన శ్రేష్ఠుండు
వేదాదివిద్యల విమలవిదుఁడు

సర్వశాస్త్రార్థ విశారదుండును మణి
కుండలంబుల వెల్గుచుఁడువాఁడు
పీతాంబరంబుల వెలుగొందు మహితుండు
బంగారుమాలచే వరలువాఁడు

గీ. స్వర్ణ యజ్ఞోపవీత సంస్కారయుతుఁడు
దీర్ఘలాంగూలసహితుండు దివ్యదీర్ఘ
కాయుఁడు, మహోభుజుఁడుఁ గనకాద్రినిభుఁడు
పింగవర్ణాతుఁడైన కౌపీనధారి. 195

గీ. కటిని మొలనూలు దాల్చు విఖ్యాతమూర్తి
నూపురవిభూషితుండు మహోపకారి
పెద్ద దవుడలు గలవాఁడు వినుతయశుడు
అవతరించెడి నీగర్భమందు దేవి. 196

కం. ఆతఁడు లోకసుపూజల
ఖ్యాతుండై భువి వరదుఁడుఁగా దీపించుఁ
జేతము భీతిలఁగా నీ
సూతుని జింతించువాఁడు సుఖమును గాంచున్. 197

కం. ఆతనిని బూజించిన దే
వత లెల్లరఁ బూజ సల్పువాఁడా నెవఁడేన్
నుతియింపవశంబౌనా
అతని మహితశక్తి, ఖ్యాతకైనను దేవీ. 198

ఆ. జ్యేష్ఠ శుద్ధ దశమిఁ జేతుల జోడించి
భక్తి నతని గొల్చువారలు భువి
వాంఛితార్థతులఁ బడయఁగాఁ గలవార
లెట్టి భీతినైన నెట్టఁగలిగి. 199

ద్వి. పన్నెండుమారులు భక్తిమై యతని
సన్నుతి నామంబు స్మరియించి, చేయ. 200

ద్వి. వికల మనోవృత్తి వీడుచు నరుల
సకలపాపంబులు సమయుఁగా నంత. 201

కం. నీ మారుతిమంత్రజపం
బే మాసపుఁ డొక్కమాల నేని దినంబున్
"నీమంబుగ నొనరించిన"
గామక్రోధంబు లుడిగి గాంచెడి ముక్తిన్. 202

ఆ.వె. దుష్టశిక్షణంబు శిష్టరక్షణమును
బూనువాడు నీకు పుత్రుఁడగును
దైత్యతతుల కళని, తాపసభృత్యుండు
రామభక్తుఁ డగుచు రహిఁ జెలంగు. 203

తే.గీ. అనుచు వాయుదేవుఁడు పలుకాడె, ఆమె
గాంచె వైశాఖ కృష్ణ పక్షంపు దశమి
నటవి, మధ్యాహ్న వేళను ఆంజనేయ
నిన్ను శుభయోగమునఁ బృథ్వి నెన్నికఁ గన. 204

ఆ.వె. పూలవాన గురిసెఁ బుట్టినయంతట
దేవదుందుభులును దివిని మ్రోగె
తాతగూడి దేవతానీకంబు లపుడు
సంతసించి చూచి రంత నిన్ను. 205

ఉ. ఆకుల మధ్యనుండి కని యా యటవిన్ రవిబింబ మొండు నా
డాఁకటికిం దినందగిన అంచితమౌ ఫలమంచు నెంచి, వే
ప్రాకట వాయువేగమున బాలుఁడవయ్యుఁ జరింపసాగినా
వాకసమందు, డయ్యక, రవంతయు వేఁడివెలుంగు వేఁడిమిన్.

ఆ.వె. పగటిజేనిఁ బట్టఁ బరుగెత్తు నిను గాంచి
భీతిఁ జెంది నాకవిభుఁడు, వేగ
వైచె నిన్నుఁ జంప వజ్రాయుధంబును
గూలినావు దానఁ గొండకొనను. 207

ఆ.వె. చావలేదు కాని చచ్చెడిపని యయ్యె
ఎడమ హనుమ కొండఁ బడుట విఱిగె

నాటనుండి హనుమనామంబు, ప్రాప్తించె
హనువు విఱుగ నీదు జనకుఁ డలిగి. 208

ఆ.వె. వీచ మానె లోకవితతి సంక్షోభింప
సురలు, బ్రహ్మ దానిఁ జూచి తోడ
వాయుదేవు నలుక మాయుట కనువుగ
వరము లిచ్చె నీకు వాయుసూన. 209

బ్రహ్మవరప్రసాదము.

ఆ.వె. [1]చావు లేకయుండ శస్త్రాస్త్ర చయమున
వర మొసంగియుండె బ్రహ్మ యపుడె
వర మునీంద్రుఁ డొసఁగె స్వచ్ఛందమరణంబె
పొందునటుగ నీకు పూజ్య హనుమ. 210

తే.గీ. [2]కాని నిన్ను బ్రహ్మాస్త్రము కదలకుండఁ
గట్టఁగాఁ గలదు ఋణ మొకండుమాత్ర
మనుచుఁ బలికి వెడలె బ్రహ్మ అంతెతక్క
నితర శస్త్రాస్త్రచయభయం బేమి లేదు. 211

మునిశాపము విమోచనము

గీ. [3]పర్వతము మీద విసరుచు బర్వతంబు
బాల్యమునఁ గ్రీడసల్పెడి వత్స నిన్ను
గాంచి, మౌను లప్పుడు శపియించినారు
మఱపుఁగన నీ పరాక్రమమహిమ నీవె. 212

గీ. [4]అయిన శాపవిమోచన మరిరి మునులె
రామచంద్రు ప్రసాదంబు లభ్యమైన
అపుడు మరల పరాక్రమ మందఁగల వ
టంచు, నా తరుణ మ్మిదె హనుమ నీకు. 218

(1. 2. 3. 4. పరాశరసంహితనుండి.)

విద్యాభ్యాసము

ద్వి. ఉదయాస్తగిరులపై నుంచి పాదముల
సదమలశాస్త్రముల్ చదువవే నీవు 214

ద్వి. ఒక పాద ముదయాద్రి నొకటి యస్తాద్రి
సుకరంబుఁగా నుంచి సూర్యునికడనె. 215

ద్వి. వేదవేదాంగాది విద్యలఁ జదువ
ఆదిత్యుఁడే నేర్పె వ్యాకరణంబు 216

ద్వి. ఘనపండితుండవై గ్రాలెడివాడ
వనిధి దాఁటెడి బలము నీయదియ. 217

ద్వి. వాయువేగముతోడఁ బోయి యా లంక
ధీయుతా? కనుము పృథ్వీజ, నచ్చోట. 218

ద్వి. శ్రీరామకార్యంబుఁ జేయగా రమ్ము
వీరాధివీరుండ ? ధీరుండ ? లెమ్ము. 219

ద్వి. మన రాజునకు సీతఁ గనియున్న వార్త
మనవిఁ జేయుచుఁ గను వనచరరతు. 220

ద్వి. నిన్నుఁ గొల్చెడివారి నెన్నుఁ గాంచెదవు
సన్నుతా మా కీపు సంరక్షణ మిడు. 221

ద్వి. నీ వెంట నుండిన నీవారి నిపుడు
గావుమీ సీతమ్మఁ గాంచుచు నీవు. 222

హనుమ నిజబల మెఱుంగుట

ద్వి. అని జాంబవంతుండు మనవి సేయంగ
పనిఁ బూని హుంకారమును జేసి నిలిచె. 223

ద్వి, తనచుట్టునుండిన వనచరావళులు
గనుచుండ నిజరూపుఁ గాంచె నా హనుమ.. 224

మ. అంతంతై దివి నంటుచున్ మహితుఁడై ప్రాంకారరూపుండునై
కాంతున్ సీతను, దాఁకొనన్ జలధి లంకం జొత్తు, రామార్థమై
యెంతేన్ సల్పి కృతార్థతం గనుదు, మీకేలా భయం బింక.నై
త్యాంతంబుం గనువాఁడ రాఘవపదాజ్ఞాసక్తుఁడన్ నే నహో

ద్వి. అను వాయుసూనుని నా కపుల్ గాంచి
వినతుల సల్పిరి వీడుచు భయము. 226

మా. కాంతి పెచ్చి మండు నగ్నికాంతిఁగా జ్వలింపగా
వింతగాగ రూపుఁ బెంచి పెంచు విక్రమంబుతో
అంతకంత మిన్నుముట్టు నాంజనేయుఁ గాంచుచున్
సంతసించి వాయుపుత్రు సంస్తుతించి రా కపుల్. 227

హనుమంతుని ప్రతాపము

కం. కోతుల పెద్దల మ్రొక్కుచు
వాతాత్మజుఁ డంత స్వీయబలము జ్ఞప్తికి రా
సీతారామార్థము, సం
ప్రీతినిఁ బో నిశ్చిత మదిఁ బెద్దల కనియెన్. 228

దండకము

వారాశి లంఘింతు నే వాయుసూనుండ నా వాయు వేగంబు తోడన్ సమానుల్ భువిన్ లేరుగా ! కొండలం బిండిఁ గావింతుగా, నంబరం బంటి విస్తీర్ణమౌ మేరువుం జుట్టువాడన్ సహస్రావృతం బుల్ శ్రమం బందకుండన్ మదీయోరు బాహాబలోద్రిక్తతన్ వాహినీ భూధరాయుక్త భూమండలంబెల్లముంచంగలాడన్ మహావార్నిధిన్, జంఘువేగంబునన్ వీచు పెన్‌గాలికిన్ సాగరంబంత ఘోభింప గ్రావాం బులం గాననౌ మింటిలోఁ, బక్షిరా జా గరుత్మంతు డాకాశవీథిన్ మహాసర్పవారంబులాహారమై బట్ట సంచారముం జేయుచున్నంత నా వైనతేయున్ నొకేపారి విశ్రాంతి నాశింపకే వేయిమార్లేను జుట్టం గలన్, దూర్పు సూర్యోదయంబందె ఆ సూర్యుతోడన్ ప్రయాణంబు

సాగించి విన్వీధినస్తాద్రికిన్ ముందుఁగాఁ బోయి నే వెన్కకున్ వచ్చి మధ్యాహ్నకాలంబునం దాతనిన్ మింటిమధ్యంబునం జేరఁగా నోపెదన్, దోడనే భూమికిన్ వచ్చి వెన్వెంటనే పోయి అస్తాద్రికిన్, వెన్కకున్ వచ్చి యాకాశమార్గంబునందే, రవిన్ జేరగా నోపెదన్, మింటినాతో సమానంబుగా వేగముం బూని యే భూతమైనన్ జనంజాలునే ! వాయుదేవుండు నాతండ్రియున్ వైనతేయుండునున్ దక్కవేరొండు నా వాయువేగంబు మీరంగలా రొక్కొ? కుప్పించి చండప్రచండాతివేగంబుతోడన్ మహాకాలమేఘం బనం గప్పి యాకాశమంతన్, గనన్ మీకు భీతావహంబై నరూపంబుతో వార్నిధిన్ దాటునన్నుం గనన్ జాలువారెల్లరున్ మీర లా లంక యామ్యాశఁ జేరంగ, నన్ జూడఁగాఁగల్గువా రెల్లరున్ మీ రహో. 229

ఉ. Aకొల్తెదఁ బిండిగా గిరులఁ గ్రూర నిశాచర కోటి నెల్లయున్
మల్తెద, నాప్రయాణమును మాన్పఁగ నడ్డమువచ్చెనేని, నే
గట్టిగఁ జెప్పఁగాగలను గాంచెద జానకి నంచు, లంక, నేన్
జుట్టుచు,ఁ దోక, తేఁగల వసుంధరనాథుఁడు రాముచెంతకున్.

గీ. Bరాతుసుల నెల్లఁ బరిమార్చి లంకఁ గాల్చి
బుగ్గిఁగాఁ జేసి జలనిధి ముంచివై చి
దక్షిణపుఁ బాణితలమునఁ దాల్చి, సీత
స్వామి రాఘవున కిడ నేఁ జాలువాఁడ. 231

కం. దతుఁడ నే నీ పని కని
దీతుయు, జనియించె హృదినిఁ దెల్పుచు శుభమౌ
దక్షిణభుజ మదరెడి నా
రతుకుఁడై రాఘవుండె రాజిలుఁ గ్రియలన్. 232

ఆ.వె. చింత వీడి మీరు సంతసించుచు నిట
నుండునంత లంకనుండి వత్తు
చూచి వచ్చి సీత శుభవార్తఁ దెల్పెదఁ
గనుడు శాంతి ననుచు హనుమ వలికె. 233

(A, B; అధ్యాత్మరామాయణమునుండి)

పెద్దల ఆశీస్సులు

గీ. అనుచు గర్జించు హనుమంతుఁ గనుచుఁ గపులు
సంతసించుచు దీవించి రంత నతని
వానరులవృద్ధుఁడౌ జాంబవంతుఁ డెలమి
దీవనల నిచ్చె విజయుఁడై తిరిగిరాగ. 284

గీ. మంగళప్రదముగ నీవు మరలిరాగ
వానరులు దైవమును వేడువార లిచట
ఋషుల యాశీస్సులు కపివృద్ధహితము
పెద్దల యనుగ్రహము నుండె వెడలిరమ్ము. 285

ఆ.వె. నీవు వచ్చుదనుక నేకపాదంబున
నిలిచియుందు మిచట నీవళంబె
చేసి ప్లవగతతుల జీవంబులన్నియు
జయముతోడ రమ్ము జయము నీకు. 286

హనుమంతుని ప్రయాణము

ఉ. వానరవృద్ధుఁ డాడిన సుభాషణముల్ విని యుబ్బి సంతసం
బూని మహేంద్రపర్వతము పుష్పిత వృక్ష నికుంజధామమున్
సానుచయాకులంబు, ఖగ జంతు సమూహయుతంబు శాద్వల
స్థాన సమన్వితంబు హరిసత్తముఁ డెక్కె మహోస్వరూపుఁడై.

మ. హనుమంతుండు ప్రయాణమూని గిరిపై నారోహణంబూన,నా
తనిపాదంబుల ఘట్టనన్ నలిగి గోత్రంబెల్ల సంత్రాసముం
గన, మౌనుల్ జనినారు, పక్షిమృగలోకంబెల్లయుం బారెఁగా
వనమం దొంటిగ నున్న పాంథుగతి గానం,బర్వెఁగా నద్రియున్.

ఉ. ఆకులు పూలునున్ ఫలములన్నియు, రాలెను బండలన్నియున్
నాకమునుండి డుల్లిన వనన్ భువి గూలెను, బిండియౌచు, నా
శీకభవాదిదేవతలు లీలగఁ జూచిరి వాయుసూను, ను
ద్రేకముతోడ నద్ధినిఁ దరింపగ దీప్తిని నిల్వ నద్రిపై. 289

తే.గీ. కడలి దాటఁగ నుప్పొంగి కదలనున్న
వైరి వీరవాహినికుఁ డగు వీరవానుమ
అబ్ధి దాటఁగఁ దలపోసినంతమాత్ర
మనసుచే లంకలోఁ జొచ్చె మహితుఁడగుచు. 240

సమాప్తము

గీ. మంగళము రాఘవునకు, రామానుజునకు
మంగళము; సూర్యసూతికి; మంగళంబు
మంగళము వాయుసుతునకు మంగళంబు
రామకార్యార్థమై మను ప్లవగతతికి. 241

ఫలశ్రుతి

కం. సమతం గిష్కింధాకాం
డమును బఠించిన నరులకు లభ్యంబగు, నా
కమలాప్తుని తనయుఁడు రా
జ్యముఁ బొందినగతి సర్వసౌఖ్యము లిలలోన్. 242

ఆశ్వాసాంతపద్యములు

మ. శనిగా డష్టమరాశినుండి చనఁ గష్టంబుల్ వినాశంబుఁ జెం
దు నటం చెంచ గురుండు జన్మగతుఁడై దోషుండు గాగన్ రుజం
గనియున్ ప్రాయఁగ వీడలేదుసుమ యీకావ్యంబు నీసత్కృపన్
సునుచుఁటన్ ముగియింపఁగల్గితిని రామా భక్తకల్పద్రుమా?

ఉ. ఆయువు నీ వొసంగుట సుమా రచియించితి నైదుకాండముల్
కాయపటుత్వ మిట్లయిన, గాసిలకుండఁగఁ జూతువేని, నే
ప్రాయఁదలంతుఁ దక్కుఁ గలవాటిని సంతతభక్తితోడ రా
మాయ నమో యటం చెద రమాధవ నిన్ స్మరియించుచున్
సదా. 244

ఉ. సుందర యుద్ధకాండముల సొంపుగ వ్రాయఁగ జేయు మింక నా
నందకరమ్ముగా బుధగణంబులు మెచ్చఁగ నీకృపాకణం
బంది లయింప జన్మ లికభాసుర దివ్య గుణప్రదీప్తమౌ
విందొనగూడి భక్తతతి పెంపెసలారఁగ నీదు సంస్మృతిన్. 245

ఇది శ్రీ వసిష్ఠ - శక్తి - పరాశర - వ్యాస్రేయ - పరాశర - గోత్ర
పవిత్ర సుభద్రావేంకట కృష్ణమాచార్య పుత్రుండును, మహాత్మ
గాంధిచరిత్ర, భారతదేశ - ఆర్థిక చరిత్ర - భారతీయ రాజ్యాంగ
చరిత్ర - పాహి మాం శతక - ఇత్యాదిగ్రంథకర్త ఆత్మ
కూరి గోవిందాచార్య విరచిత శ్రీ గోవిందరామాయణ
మహాకావ్యంబున - ధార్మికరాముఁడను పంచమ
కావ్యము కిష్కింధాకాండము

సంపూర్ణము,

శ్రీ సీతారామార్పణమస్తు

మంగళమ్ - మహత్ - శ్రీశ్రీశ్రీ